Sugar Free
Fitearly
రెండుపూటలా సేవించండి.
శక్తివంతంగా జీవించండి.
వివరములకు
8247526179
డీలర్లు కావలెను.

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
Postal License No. VSP / 96/ 2021 - 23
visit: www.visakhasamacharam.com

విశాఖ సమాచారమ్

Sugar Free
Fitearly
రెండుపూటలా సేవించండి.
శక్తివంతంగా జీవించండి.
వివరములకు
8247526179
డీలర్లు కావలెను.

RNI No.52722/90 సంపుటి : 32 సంచిక : 200 విశాఖపట్నం, 21 మే 2023 ఆదివారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

కర్నాటక 24వ సీఎంగా సిద్ధరామయ్య

ఉప ముఖ్యమంత్రిగా డీకే శివకుమార్

కర్నాటక అసెంబ్లీ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. ఇవాళ కర్నాటక సీఎంగా సీఎల్పీ నేత సిద్ధరామయ్య ప్రమాణం చేశారు. ఆయనకు డిప్యూటీగా పీసీసీ అధ్యక్షుడు డీకే శివకుమార్ ప్రమాణం చేశారు. వీరితో పాటు పలువురు మంత్రులు ఇవాళ ప్రమాణం చేసిన వారిలో ఉన్నారు. రాష్ట్ర గవర్నర్ థావర్ చంద్ గెహ్లట్ వీరితో ప్రమాణం చేయించారు. బెంగళూరులోని కంఠీరవ స్టేడియం ఇందుకు వేదికైంది.

కర్నాటక సీఎం, డిప్యూటీ సీఎంలుగా సిద్ధరామయ్య, డీకే శివకుమార్ ప్రమాణం చేసిన తర్వాత మంత్రులుగా జి. పరమేశ్వర, ఎంబీ పాటిల్, ప్రియాంక్ ఖర్గే ప్రమాణ స్వీకారం చేశారు. ఇవాళ మొత్తం సీఎంతో పాటు 8 మంది మంత్రులు ప్రమాణం చేస్తున్నారు. ఈ కార్యక్రమానికి భారీగా కాంగ్రెస్

(మిగతా 3లో)

అనకాపల్లి విద్యుత్ అధికారి ఇంటిపై ఎ.సి.బి. దాడి

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): ఏసిబి 14400 కాల్ సెంటర్, ఏసిబి యాప్ ద్వారా అవినీతి అధికారులపై వచ్చిన ఫిర్యాదులతో అదాయానికి మించి ఆస్తులు కలిగిన అధికారి పైన ACB అధికారులు సోదాలు నిర్వహించారు.

అనకాపల్లి జిల్లా తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ నందు డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గా పని చేస్తున్న శ్రీ కొట్ల సన్ని రాంబాబు అక్రమార్జన పై ACB అధికారులు సోదాలు.

(మిగతా 3లో)

ఉత్తరాంధ్ర మీద ఎందుకు పగబట్టావు?

చంద్రబాబుపై అమర్నాథ్ విసుర్లు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): రాష్ట్ర బ్రాండ్ ఇమేజ్ ను దెబ్బతీయటమే కాకుండా రాష్ట్రం మీద, ప్రజల మీద, ముఖ్యంగా విశాఖపట్నం మీద మీకెందుకు అంత కోపం? అని ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబు నాయుడుని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ ప్రశ్నించారు. శనివారం స్థానిక సర్క్యూట్ హౌస్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రం అన్ని విధాలా బాగుపడుతుంటే చూడలేని చంద్రబాబు నాయుడు పిచ్చిప్రేలాపనలతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నాడని, ఇంత నీచమైన నాయకుడిని ఎక్కడైనా చూసామా? అని ప్రశ్నించారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు జగన్మోహన్ రెడ్డి ప్రతిపక్ష నాయకుడిగా రాష్ట్రంలో అనేక పోరాటాలు చేశారు. కానీ ఆయన ఎప్పుడూ రాష్ట్రాన్ని పణంగా పెట్టి రాజకీయాలు చేయలేదని అమర్నాథ్ చెప్పారు. చంద్రబాబు నాయుడు అనకాపల్లిలో జరిగిన

(మిగతా 3లో)

కాకినాడలో ఏడుగురు నేరస్థుల అరెస్ట్

- 15 లక్షల విలువైన 12 మోటార్ సైకిళ్లు,
- రెండున్నర లక్షలు విలువైన 30 లాలీ బ్యాటరీలు స్వాధీనం
- ఏడుగురు నిందితుల అరెస్ట్
- జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ వెల్లడి

కాకినాడ, (విశాఖ సమాచారమ్): జిల్లాలో దొంగతనాల నియంత్రణకు పోలీసులు సరికొత్త వ్యూహం రచించారు. ఎవరైనా దొంగ సరుకు కొనుగోలు చేసినట్లయితే దొంగతనం చేసిన నేరస్థులతో పాటు కొనుగోలు చేసిన వ్యక్తి కూడా సమాన శిక్షకు అర్హుడు అవుతాడని జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ ఎస్ సతీష్ వెల్లడించారు. శనివారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ చోరీకి సంబంధించి వివరాలను తెలిపారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాకినాడ జిల్లా వ్యాప్తంగా జరుగుతున్న దొంగతనాల నియంత్రణకు పోలీస్ శాఖ విశేష కృషి చేస్తుందని అందుకు అవసరమైన ప్రయత్నాలు వ్యూహరచనలు చేస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా దొంగతనం చేసి తెచ్చిన బైకులు, బంగారం, వగైరా వస్తువులు ఎవరూ కూడా కొనుగోలు

(మిగతా 3లో)

ఇంధన రంగంలో పుష్కలంగా అవకాశాలు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): యువత తన ఆలోచనలను వికసింపనివ్వాలని ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్(ఐఓసిఎల్) రీసెర్చ్ డెవలప్‌మెంట్ విభాగం డైరెక్టర్ డాక్టర్ ఎస్.ఎస్.వి.రామ్ కుమార్ అన్నారు. శనివారం ఉదయం ఏయూ సెనేట్ మందిరంలో నిర్వహించిన స్టార్టప్ ఫండ్ ప్రి-పిచ్చింగ్ సెషన్‌లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంధన రంగంలో యువ ఆవిష్కరణలకు ఎన్నో అవకాశాలు ఉన్నాయన్నారు. యువత ఆలోచనలతో వస్తే వారికి అవసరమైన సాంకేతికత, ఆర్థిక సహకారాన్ని తాము అందిస్తామన్నారు. సమిష్టిగా కలసి పనిచేసే దిశగా యువతను ఆహ్వానిస్తున్నామన్నారు.శిలాజ ఇంధనాల నుంచి గ్రీన్ ఎనర్జీ దిశగా రూపాంతరం చెందుతున్నామన్నారు. పర్యావరణాన్ని దృష్టిలో ఉంచుకుని పనిచేయాలని సూచించారు.

ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి మాట్లాడుతూ పరిశ్రమల అవసరాలకు పరిష్కారాలను చూపాలని సూచించారు.నేటి సవాళ్లను స్వీకరించిన వారికి రేపటి ప్రపంచం పాదాక్రాంతమవుతుందన్నారు. అభివృద్ధి చెందిన భారతావని త్వరలో సాకారం కానుందన్నారు. స్టార్టప్, ఇంక్యుబేషన్, ఎంటర్‌ప్యూనర్‌షిప్ లక్ష్యంగా యువతను తీర్చిదిద్దే దిశగా పనిచేస్తున్న విధానం వివరించారు. దేశానికి గర్వకారణంగా నిలచే ఐఓసిఎల్ సంస్థ ఏయూతో కలసి పనిచేయడం ఎయూకి ఎంతో

(మిగతా 3లో)

నేడు జ్ఞానాపురంలోఎర్నిమాంబ జాతర

కలెక్టరేట్, (విశాఖ సమాచారమ్): ఎర్రిమాంబ అమ్మవారి వార్షిక జాతర మహోత్సవములు శనివారం నుండి 21-5-2023 ఆదివారం వరకు జ్ఞానాపురంలో జరుగుతున్నాయని కార్యనిర్వహణాధికారి వెంకట సత్య సురేష్ బాబా తెలిపారు.

ప్రత్యేక అకర్షణ: శ్రీ అమ్మవారి వాహనమైన అశ్వము *(గుర్రం)* తో కూడిన రథంపై శ్రీ అమ్మవారి ఊరేగింపు అంగరంగ వైభవంగా జరుపబడును.

ఈ సందర్భంగా శ్రీ అమ్మవారి ప్రతిమలు, ఉత్సవ మూర్తుల ఊరేగింపు నాదస్వర వాయిద్య మేళాలు, టకోర వాయిద్యములు, కోలాటములు, వివిధ రకముల వేషములతో పూర్ణా మార్కెట్ వద్ద వున్న శ్రీ దుర్గాలమ్మ అమ్మవారి దేవాలయం నుండి ఊరేగింపుగా బయలుదేరి కొబ్బరి తోట, అచ్చిమ్మ పేట, జ్ఞానాపురం మీదుగా దేవాలయం వద్దకు చేరును.

ఆదివారం జాతర మహోత్సవము: ఈ సందర్భంగా అమ్మవారి దేవాలయాన్ని రంగురంగుల విద్యుత్ దీపాలతోనూ, వివిధ పుష్పజాతులతోనూ అలంకరించారు. అమ్మవారికి ప్రత్యేక అలంకరణలు చేయబడును. ఉదయం నుండి శ్రీ అమ్మవారికి అభిషేకములు, పూజారి శ్రీకాంత్ శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు జరుపబడును. అనంతరం ఉచిత ప్రసాద వితరణ జరుగును.

తేది 27-05-2023 శనివారం శ్రీ అమ్మవారి దేవాలయం ప్రాంగణంలో "అన్న సమారాధన" జరుగును.

భక్తులు శ్రీ అమ్మవారికి సమర్పించు దక్షిణలు, కానుకలు, ముడుపులు, మ్రొక్కుబడులు దేవస్థానం హుండీలోనే వేయవలసిందిగా అధికారులు కోరారు.

"నిరామయ ఆరోగ్య బీమా" ప్రారంభం

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఆటిజం, సెరిబ్రల్-పాల్సీ, మెంటల్ రిటార్డేషన్ మరియు మల్టిపుల్ డిజేబిలిటీస్ మొదలగు దివ్యాంగులకు ఉచిత ఆరోగ్య సేవలు అందించేందుకు "నిరామయ ఆరోగ్య బీమా" పథకాన్ని జిల్లా కలెక్టర్ డా ఎ మల్లికార్జున ప్రారంభించారు. శనివారం ఉదయం అక్కయ్యపాలెం , విశాఖ అర్బన్ భవిత కేంద్రం లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా. ఎ. మల్లికార్జున మాట్లాడుతూ జిల్లాలో " ఆటిజం, సెరిబ్రల్-పాల్సీ, మెంటల్ రిటార్డేషన్ మరియు మల్టిపుల్ డిజేబిలిటీస్ " లో ఉన్న దివ్యాంగులకు కేంద్ర ప్రభుత్వ సామాజిక న్యాయం మరియు సాధికారత మంత్రిత్వ శాఖ విభాగం కింద పచ్చే నేషనల్ ట్రస్ట్ ద్వారా "నిరామయ ఆరోగ్య బీమా" పథకం నిర్వహిస్తుందని అన్నారు. జిల్లాలో ద ఎబిలిటీ పీపుల్ సంస్థ సహకారంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. దివ్యాంగులకు తక్కువ ధరలో ఆరోగ్య బీమాను అందించే " నిరామయ ఆరోగ్య బీమా " పథకం జిల్లాలో ఉన్న పై నాలుగు కేటగిరీల లో దివ్యాంగులకు లబ్ధి చేకూర్చేందుకు అవసరమైన ప్రీమియం మొత్తాన్ని చెల్లిస్తున్నట్లు తెలిపారు. ఈ ఆరోగ్య బీమాకు అవసరమైన ప్రీమియం మొత్తం రూ . 1,34,750/- సంజీవిని నిధి నుండి ఇస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ ఆరోగ్య బీమా ద్వారా ఈ తరహా దివ్యాంగులకు ఏదైనా ఆరోగ్య సమస్య వస్తే వైద్య ఖర్చుల నిమిత్తం ఒక లక్ష వరకు ఒక సంవత్సరకాలంలో రియంబర్స్మెంట్ వస్తుందని తెలిపారు. జిల్లాలో మొత్తం 512 మంది దివ్యాంగులకు (అటిజం-12, సెరిబ్రల్-పాల్సీ 109. మెంటల్

(మిగతా 3లో)

ॐ
రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్
విశాఖ మహానగర్
పథ సంచలనం
విజ్ఞాన విహార విద్యాలయం, గుడిలోవలో మే 5 నుండి 25వ, తేది వరకు
20 రోజులు ఆర్.ఎస్.ఎస్. శిక్షణా తరగతులు జరుగుతున్నాయి. ఈ సందర్భంగా
పథ సంచలనం (Route March) యోజన చేయడమైనది. హిందూ
బంధువులు అందరూ కుటుంబ సమేతంగా సందర్శించవలసినదిగా కోరుచున్నాము.

స్థలం : బీచ్ రోడ్డులో పార్క్ హోటల్ దగ్గర నుండి గోకుల్ పార్క్ వరకు
తేది : 21-05-2023, ఆదివారము
సమయం : సా॥ 6 గం॥లకు (15 ని॥లు ముందుగా రాగలరు)
వర్గాధికారులు
జి. నాగేశ్వర రావు
జి. రామకృష్ణా రెడ్డి
భవదీయ
దూసి రామకృష్ణా రావు
క్షేత్ర సహ సంఘచాలక్

విశాఖ సమాచారమ్

ఆదివారం 21-05-2023

వ్యక్తి కాదు మహోన్నత శక్తి

ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి కాషాయ వేషధారణలో కేవలం "సన్యాసి" మాత్రమేనని చాలా మంది అనుకుంటారు.

అజయ్ మోహన్ బిష్ట్ మరుపేరు (పదవీ విరమణ తర్వాత) యోగి ఆదిత్యనాథ్ జన్మస్థలం ఉత్తరాఖండ్ దేవభూమి

హెచ్ఎన్బి గర్వాల్ యూనివర్సిటీ చరిత్రలో అత్యధిక మార్కులు (100%)

యోగి జీ గణిత విద్యార్థి. అతను బి.ఎస్.సి గణితం బంగారు పతకంతో ఉత్తీర్ణత సాధించాడు.

1972లో ఉత్తరాఖండ్‌లోని దేవభూమిలోని వెనుకబడిన పంచూర్ గ్రామంలో చాలా పేద కుటుంబంలో జన్మించారు. అతనికి ఇప్పుడు 50 ఏళ్లు.

భారత సైన్యంలోని పురాతన గూర్ఖా రెజిమెంట్ యొక్క ఆధ్యాత్మిక గురువు.

నేపాల్‌లో యోగి మద్దతుదారుల పెద్ద సమూహం, యోగిని గురు భగవాన్‌గా ఆరాధిస్తారు.

మార్షల్ ఆర్ట్స్‌లో అద్భుతమైన నైపుణ్యం. ఏకకాలంలో నలుగురిని ఓడించిన రికార్డు.

సుప్రసిద్ధ ఈతగాడు. ఎన్నో పెద్ద నదులను దాటారు.

కంప్యూటర్‌ను కూడా ఓడించే అకౌంటింగ్ నిపుణుడు. ప్రముఖ గణిత శాస్త్రవేత్త శకుంతలా దేవి కూడా యోగిని మెచ్చుకున్నారు!

రాత్రిపూట కేవలం నాలుగు గంటల నిద్ర. అతను ప్రతిరోజూ ఉదయం 3:30 గంటలకు లేస్తాడు.

యోగా, ధ్యానం, గోశాల, ఆరతి, పూజ రోజువారీ దినచర్య.

రోజుకు రెండు సార్లు మాత్రమే తింటారు..

పూర్తిగా శాఖాహారం. ఆహారంలో దుంపలు, పెర్లు, పండ్లు మరియు దేశీయ ఆవు పాలు ఉంటాయి.

అతను ఇప్పటి వరకు ఏ కారణం చేత ఆసుపత్రిలో చేరలేదు..

యోగి ఆదిత్యనాథ్ అసియాలోని అత్యుత్తమ వన్యప్రాణి శిక్షకులలో ఒకరు, అతనికి వన్యప్రాణులంటే చాలా ఇష్టం.

యోగి కుటుంబం ఎంపీ లేదా ముఖ్యమంత్రి కాకముందు ఎలాంటి స్థితిలో ఉండో ఇప్పటికీ అలాగే జీవిస్తాంది.

సంన్యాసుల క్రతం పదవీ విరమణ తీసుకున్న తర్వాత యోగి ఒక్కసారి మాత్రమే ఇంటికి వెళ్లారు.

యోగికి ఒకే బ్యాంకు ఖాతా ఉంది మరియు అతని పేరు మీద భూమి ఆస్తి లేదు లేదా అతనికి ఎటువంటి ఖర్చులు లేవు.

వారు తమ సొంత జీతం నుండి వారి ఆహారం మరియు బట్టలు ఖర్చు చేస్తారు మరియు మిగిలిన డబ్బును సహాయ నిధిలో జమ చేస్తారు.

ఇది యోగి ఆదిత్యనాథ్ ప్రొఫైల్.

భారతదేశంలో నిజమైన నాయకుడి ప్రొఫైల్ ఇలా ఉండాలి. అటువంటి సాధువులే భారతదేశాన్ని మళ్లీ ప్రపంచ గురువుగా మార్చగలరు.

అటువంటి వ్యక్తులను దేవుడు తన మాధ్యమంగా భూమిపైకి పంపే అవతారాలు అంటారు.

మహానాడును విజయవంతం చేయండి

కాకినాడ, (విశాఖ సమాచారమ్): కాకినాడ తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు ఇదేం కర్మ మన రాష్ట్రానికి మరియు కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఆరోగ్యవిభాగ కార్యనిర్వాహక కార్యదర్శి డా. చప్పిడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం ఇంత విజయవంతం కావడానికి కృషి చేసిన నాయకులకు కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యంగా కాకినాడ రూరల్ నియోజకవర్గం లో ప్రతి కార్యకర్త మన రాష్ట్రానికి పట్టిన కర్మను ప్రజలకు ఇంటింటికి తిరిగి వివరించడం జరిగిందని ప్రజలలో తెలుగుదేశం పట్ల విశ్వాసాన్ని పెంచడంలో తెలుగుదేశం కార్యకర్తలు చాలా బాగా కృషి చేశారని అలాగే రానున్న ఎన్నికల్లో ప్రతి ఒక్కరు ఒక సైనికుడిలా పనిచేసే తెలుగుదేశం విజయానికి నాంది పలకా లని పిలుపునిచ్చారు. అనంతరం ఈనెల 22న కాకినాడ తెలుగుదేశం కార్యాల యంలో నిర్వహించే మినీ మహానాడును, అలాగే ఈనెల 27, 28వ తేదీల్లో జరిగే మహా నాడు కార్యక్రమాల్లో ప్రతి కార్యకర్త పాల్గొని మహానాడును విజయవంతం చేయవలసిందిగా కోరారు. కార్యక్రమంలో వాసి రెడ్డి ఏసుదాసు, సెంకే శ్రీనివాస్ బాబా, కరప మండలం తెదేపా అధ్యక్షులు దేవు వెంకన్న, కాకినాడ రూరల్ తెదేపా అధ్య క్షులు రాందేవ్ సీతయ్య దొర, కొల్లా బత్తుల ఆప్పారావు అధిక సంఖ్యలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

చంద్రబాబును బెల్లం దిమ్మల గజమాలతో సత్కరించిన అభిమానులు

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): ఇదేమికర్మ మనరాష్ట్రానికి కార్యక్రమషలో పాల్గొని శనివారం ఉదయం విమానాశ్రయం కి బయలు దేరిన మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ను తెలుగుదేశం పార్టీ నాయకులు, అభిమానులు అనకాపల్లి బెల్లం దిమ్మలతో ప్రత్యేకంగా తయారుచేసిన గజమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ నాయకులు కొట్టు బాలాజి, రాష్ట్ర గవర్నర్ పీస్ సాధికారిక సమితి కన్వీనర్ మళ్ల సురేంద్ర, పాలమరశెట్టి చందు తదితరులు పాల్గొన్నారు..

అనకాపల్లి బెల్లం మార్కెట్ కు పూర్వ వైభవం తీసుకొస్తా

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): అనకాపల్లి బెల్లం మార్కెట్ కు పూర్వవైభం తీసుకు వస్తానని తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. ఇదేమి కర్మ రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా అనకాపల్లిలో జరిగిన బహిరంగ సభలో చంద్రబాబు మాట్లాడారు. స్థానిక సుంకరమెట్ట జంక్షన్ వద్ద నుండి నెహ్రూ జంక్షన్ వరకు జరిగిన ఆశీ జనవాహిని మధ్య చంద్రబాబు రోడ్ షో జరిగింది. చంద్రబాబుకు మహిళలు దారి పొడవునా మంగళహారతులు పట్టారు. రోడ్ షో అనంతరం స్థానిక నెహ్రూ చౌక్ వద్ద ఏర్పాటైన బహిరంగ సభలో జన సందోహాన్ని చూసి ఉత్సాహంగా ప్రసంగించారు. అనకాపల్లి బెల్లం మార్కెట్ దేశంలోనే నెంబర్వన్ మార్కెట్ గా ప్రసిద్ధి చెందిందని వైసిపి పాలనలో మార్కెట్ పూర్తిగా నిర్వీర్యం అయిపోయిందని అన్నారు. వేల ఎకరాల్లో చెరకు సాగు చేసి బెల్లం ఉత్పత్తులను చేసేవారిని ప్రభుత్వం రైతులపై పిజిలెన్స్ కేసులో పెట్టి వేధిం చడంతో పంట సాగును తగ్గించారన్నారు తన్ను చెరకు 32 00 రూపాయలు ఇస్తానన్న జగన్ మోహన్ రెడ్డి ఎందుకు ఇవ్వలేదు అని ఆయన ప్రశ్నించారు. బెల్లం మార్కెట్ ను తెలుగుదేశం ప్రభుత్వ అధికారులకు వస్తే పూర్వ వైభవం సంతరించుకుంటుందని అన్నారు. ఉత్తరాంధ్ర ప్రజల తాగునీటి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని పోలవరాన్ని ఉత్తరాంధ్ర సుజల ప్రవంతిని పూర్తిచేసి ఈ ప్రాంతానికి సాగుతాగునీరు అందిస్తానని ఆయన హామీ ఇచ్చారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉంటే ఈ ప్రాజెక్టులో ఇప్పటికే పూర్తి అయ్యేవని ఆయన అన్నారు. వైసిపి ప్రభుత్వం ఇస్తానని ఇప్పటివరకు ఒక్కటి కూడా విడుదల చేయలేదని జాబు కావాలంటే బాబు రావాలని యువత కోరుకుంటున్నారని అన్నారు. తెలుగుదేశం ప్రభుత్వంలోకి వస్తే నిరుద్యోగ భృతి మళ్లీ అందిస్తాం అన్నారు. జగన్ సంక్షేమ పథకాల్లో అమ్మ ఒడి పథకం అవాస్తవమని నాన్న బుడ్డి మాత్రం వాస్తవమని విమర్శించారు. తెలుగులో చదువుకున్న వారు అమెరికా పెట్టి దేశాలు వెళ్లి అక్కడ ఉన్న వారి కంటే ఎక్కువ సంపాదిస్తున్నారని అన్నారు. ప్రస్తుత ప్రభుత్వం విదేశాలకు పీజి చదవేందుకు వెళ్లే విద్యార్థులకు స్కాలర్షిప్స్ ఇవ్వడం లేదని అన్నారు. పంచాయతీ వ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేసిందని విమర్శించారు. ఒక అనకాపల్లి నియోజకవర్గానికి 2500 టిడ్కో ఇల్లు నిర్మించి ఇచ్చామని కనీసం ఈ ప్రభుత్వం ఆ ఇళ్లను లబ్ధిదారులకు పంపిణీ చేయలేకపోయిందని ఆయన విమర్శించారు. తన అధికారం ఉన్నప్పుడు మూడు సెంట్లు భూమిని పేదలకు పంపిణీ చేశామని ఈ ప్రభుత్వం ఎందుకు పోయిందని ఆయన ప్రశ్నించారు కొట్టుకోవడానికి తప్ప ఎందుకు పనికిరాదని అన్నారు. జగన్మోహన్ రెడ్డి పేదలు వ్యతిరేకి అని పేదల సంక్షేమం కోసం పాటుపడే ప్రభుత్వం వైసీపీ ప్రభుత్వం కాదని ఆయన అన్నారు. రాష్ట్రాన్ని అన్ని విధాలుగా అదోగతి పాలు చేసిన నెంబర్ వన్ ప్రభుత్వం వైసిపి ప్రభుత్వం అని ఆయన అన్నారు. ఆయనతోపాటు కార్యక్రమంలో మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు, అనకాపల్లి జిల్లా పార్టీ అధ్యక్షుడు బుద్ధ నాగ జగదీశ్వరరావు, అనకాపల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ వీలా గోవింద సత్యనారాయణ జిల్లాలోని నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. సుందర మెట్ట చేరుకున్న చంద్రబాబుకు క్రేన్ సహాయంతో పెద్ద గజమాలను తెలుగుదేశం శ్రేణులు పెద్ద పెట్టుకున్న హర్షధ్వనాలు చేస్తూ వేశారు.

ఘనంగా యంగ్ టైగర్ ఎన్టీఆర్ జన్మదిన వేడుకలు

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): ప్రముఖ చలనచిత్ర కథానాయకుడు యంగ్ టైగర్ ఎన్టీఆర్ జన్మదిన వేడుకలు సందర్భంగా అనకాపల్లి జిల్లా ఎన్టీఆర్ ఏరియా ఆసుపత్రిలో బాలకృష్ణ జూనియర్ ఎన్టీఆర్ ఫ్యాన్స్ ఆధ్వర్యంలో రోగులకు పళ్ళు రొట్టెలు ఫ్రాన్స్ గౌరవ అధ్యక్షులు పాలిమేర నాయుడు ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. పాలిమేర నాయుడు మాట్లాడుతూ రాజకీయాలతో సంబంధం లేకుండా చలనచిత్ర నటుల అభిమానంతో నందమూరి కుటుంబం పై ఉన్న మక్కువతో జన్మదిన సందర్భంగా ఎన్టీఆర్ బాలకృష్ణ జూనియర్ ఎన్టీఆర్ ఫ్యాన్స్ తో కలిసి సేవా కార్యక్రమాలు చేయడం అనేక సంవత్సరాలుగా నిర్వహిస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు పెతకంశెట్టి శ్రీనివాసరావు దూలం ప్రసాద్ మల్ల గణేష్ మద్దాల భీమేష్ బొడ్డేడ గిరిష్ అయ్యప్పు శరగడం శంకర్రావు బొడ్డేడ అశోక్ అనకాపల్లి చందు కాలేపు సాయి ఆదారి సాయి అయినవిల్లి శ్రీవల్లి కాంద్రేగుల శివ మొల్లేటి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

స్మార్ట్ సిటీలోసురక్షితమైన మంచినీటి అందించాలి

కాకినాడ, (విశాఖ సమాచారమ్): కాకినాడ స్మార్ట్ సిటీ లో నగరవాసులకు సురక్షితమైన మంచినీటిని అందించాలని మాజీ కార్పొరేటర్ బమ్మి బాలాజి, తెలుగుదేశం నాయకులు తుమ్మల రమేష్ పేర్కొన్నారు. శుక్రవారం కాకినాడ కార్పొరేషన్ కార్యాలయంలో కాకినాడ కార్పొరేషన్ కమిషనర్ డాక్టర్ మహేష్ కుమార్ కు దుమ్ములపేట తదితర ప్రాంతాల్లో మంచినీటి అందించాలని వినతి పత్రాని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజు గృహకల్ప ప్రాంతంలో గత పది రోజులుగా నాసుపట్టిన నీరు రావడం జరుగుతుందన్నారు. పలు ప్రాంతాల్లో పరిశుభ్రమైన నీరు అందక ప్రజలు వాంతులు విరోచనాలతో వ్యాధుల బారిన పడుతున్నారు. చివరకు ప్రాంతాల్లో అధికారుల నిర్లక్ష్యం వల్ల మంచినీరు అందక ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు అని పేర్కొన్నారు.నగర పరిధిలో శశికాంత్ నగర్ రిజర్వాయర్ సంబంధించి డ్రైన్ ఫారం ఏఎంజి, దుమ్ములపేట వాటర్ ట్యాంక్ గ్రూపులకు గత 20 రోజులుగా నాచుతో కూడిన మురికి వాటర్ రావడంతో ప్రజల తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. మంచినీటి తాగడం వలన ప్రజలు తీవ్ర అనారోగ్యానికి గురవుతున్నారని పేర్కొన్నారు. నగరంలోని అమృత పథకం ద్వారా అనేక ప్రాంతాల్లో కొత్త పైపులైన్లు వేయడం జరిగిందన్నారు. కానీ గతంలో ఏర్పాటు చేసిన పైప్ లైన్ ద్వారానే ఇంటింటికి మంచినీటిని సరఫరా చేయడం జరుగుతుందన్నారు. కొత్తగా వేసిన అమృత పైపులైన్లు కలెక్షన్లు ఇవ్వకపోవడం వలన పాత పైపులైన్ తో మంచినీటిని సరిపడా చేయడం వలన మురికి నీరు తాగి అనారోగ్యానికి గురవుతున్నారని పేర్కొన్నారు. కమిషనర్ మాట్లాడుతూ ప్రజలకు పరిశుభ్రమైన మంచినీరు అందించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు.

ఘనంగా శ్రీ గౌరీ పరమేశ్వరుల ఊంజల సేవ



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): స్థానిక గవరపాలెంశ్రీ గౌరీ పంచాయతన దేవస్థానం లో శ్రీ గౌరీ పరమేశ్వరుల 180వ ఉంజల్ సేవ శుక్రవారం రాత్రి ఘనంగా జరిగింది. అర్చకులు.అంపోలు గోపాల కృష్ణ శర్మ , పొందూరు సూర్య నారాయణ శాస్త్రి,శేషు, సాయి , వేదవిదులైన పండితులచే ఈ కార్యక్రమం నిర్వహించబడినది. ఈ ఉంజల్ సేవ ను కాంద్రేగుల గణేష్ సంతోషి కుమారులు ఉపేంద్ర, లక్ష్మీనారాయణ. కుటుంబ సభ్యులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అతిథులు శ్రీ గౌరీ గీత మహిళా మండలి శ్రీ సత్రెమ్మ తల్లి దేవస్థానం మహిళా మండలి శ్రీ అయ్యప్ప భక్త బృందం పాల్గొన్నాయి. ఆలయ అధ్యక్షులు బొడ్డేడ సన్యాసినాయుడు ,కార్యదర్శి బుద్ధ రమణాజి, కోశాధికారి కర్రి శివ సూర్యనారాయణ, పాలకవర్గ సభ్యులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

పిల్లల పై వీధి కుక్కల దాడి

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): 91 వ వార్డు బాజి జంక్షన్ రైల్వే రోడ్డులో వీధి కుక్కలు మనుషులు పై దాడి చేస్తున్నాయి. స్కూల్ కి వెళ్ళే పిల్లలు, పెద్దలు, అని తేడా లేకుండా తీవ్రంగా గాయపరుస్తున్నాయి.ఇంటి బయట ఆడుకుంటున్న పిల్లలపై,ఇక అదే రహదారిలో పోవు వాహనదారులపై ఐతే మరి తీవ్రంగా గాయపరుస్తున్నాయి.వీధి కుక్కల వలన ఇంటి నుండి బయటకు వెళ్లాలంటే ప్రాణాలు అరిచేతిలో పెట్టుకొని వెళ్లవలసిన పరిస్థితి స్థానికులు వాపోతున్నారు.స్థానికంగా ఉంటున్న జీవీఎంసీ అధికారులకి కంప్లైంట్ చేసిన పట్టించుకోవట్లేదు.మా సమస్య మీకు తప్పా మేము ఎవరికి తెలపాలి అని జీవీఎంసీ అధికారులతో మాట్లాడితే. కుక్కలు పట్టుకొని వెళ్లి ఆపరేషన్ చేసి మళ్ళీ తిరిగి ఎక్కడ వదిలి పెట్టేస్తున్నారు ఎందుకండి కంప్లైంట్ చేయడం అని అధికారుల నుంచి స్థానికులకు సమాధానం. వీధి కుక్కల నుండి కాపాడాలని అధికారుకు మొర.

ఉపమాక వెంకన్నను దర్శించుకున్న జబర్దస్త్ నటి యోధ కుటుంబం

నక్కపల్లి, (విశాఖ సమాచారమ్): ప్రసిద్ధి పుణ్యక్షేత్రం నక్కపల్లి మండలం ఉపమాక గ్రామంలో గరుడాద్రి పర్వతంపై స్వయం వ్యక్తంగా వేంచేసియున్న శ్రీ కల్కి వేంకటేశ్వర స్వామి వారిని ఈటీవీ జబర్దస్త్ నటి యోధ కుటుంబం తో శనివారం ఉదయం సందర్శించారు.

వీరు ముందుగా కొండపై ఉన్న కల్కి వేంకటేశ్వర స్వామి వారి మూల విరాట్ ను దర్శించారు.

అనంతరం కొండ దిగువున గల ఆలయ క్షేత్రపాలకుడు వేణుగోపాల స్వామి వారి ఆలయంలో ఆలయ అర్చకులు గొట్టుముక్కల వరప్రసాద్ ఆచార్యులు, పీసపాటి వెంకట శేషాచార్యులు, భాగవతం గోపాలాచార్యులు ఆధ్వర్యంలో వీరికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం గోదాదేవి అమ్మవారి సన్నిధి లో అర్చకులు వీరికి ఆశీర్వాదం, శేష వస్త్రాలు, స్వామి వారి చిత్రపటం, ప్రసాదాలు అందజేశారు.ఈ సందర్భంగా నటి యోధ తండ్రి నటుడు కె. చంద్రశేఖర్ మాట్లాడుతూ గతంలో ఒకసారి ఉపమాక వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకోవడం జరిగిందని అనంతరం నూతన గృహ నిర్మాణం స్వామి వారి దయతో పూర్తి చేయడం జరిగి ఇటీవలే నూతన గృహ ప్రవేశం చేసుకోవడం జరగడం కేవలం ఉప మాక వేంకటేశ్వర స్వామి వారి ఆశీస్సులతో మాత్రమే జరిగిందని అందువల్ల ఈ రోజు మరలా స్వామి వారిని కుటుంబ సభ్యులతో కలసి సందర్శించడం జరిగిందని చెప్పారు. ఉపమాక వేంకటేశ్వర స్వామి చాలా మహిమ గల వారని ఆయన ఆశీస్సులు అందరిపై ఉండాలని ప్రార్థించడం జరిగిందన్నారు.

రావికమతం మండల కేంద్రం లో ఆక్రమణ గుర్తింపు

రావికమతం, (విశాఖ సమాచారమ్): అనకాపల్లి జిల్లా చోడవరం మండల కేంద్రంలోని ఆర్ అండ్ బి అధికారులు, సర్వే అధికారులు,రెవెన్యూ సిబ్బంది కలిసి రోడ్డు మార్జిన్ కి సంబంధించి ఆర్ & బి నియమ నిబంధన ప్రకారంగా అసలు ఆర్ & బి స్థలం ఎంతవరకు ఉందో వాటి కొలతలు ఊరూరు నుంచి ప్రారంభించారు. మార్కింగ్ చేసి ప్రభుత్వ భూమి ఎంత వరకు ఉందొ అంత వరకు కొలతలు వేసి మార్కింగ్ చేశారు. చాలా వరకు అక్రమణ ఉన్నట్లుగా గుర్తించారు. ఈ అక్రమణ ఉన్న ప్రదేశాల్లో షాప్ యజమానికి గృహ యజమానికి అక్రమణలు తొలగించాలని నోటీస్ ఇవ్వటం జరుగుతుంది. ఇప్పటికే పంచాయతీ అధికారులు రోడ్డుపై పుట్ పాత్ పై, కాలువలు పై ఉన్నటువంటి షాపులను వెంటనే తొలగించాలని శనివారం వరకు గడువు ఇచ్చారు. గడువు పూర్తయ్యాక తరువాత ఆర్ & బి కొలతలు ప్రకారంగా రోడ్డు విస్తరణ పనులు కూడా ప్రారంభిస్తారని ఊహాగానాలను కనపడుతున్నాయి. ఈ కార్యక్రమం సజావుగా పూర్తవ్వాలని ఇరువైపులా కూడా సమానంగా ఆక్రమణలు తొలగించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

ఏయూకి గ్లోబల్ బ్రాండ్ ఇమేజ్‌ని తీసుకురావాలి

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఆంధ్రవిశ్వవిద్యాలయానికి గ్లోబల్ బ్రాండ్ ఇమేజ్‌ని నిర్మించే దిశగా విద్యార్థులు కృషిచేయాలని ఏయూ పీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అన్నారు. శనివారం ఉదయం ఏయూ అమెరికన్ కార్నర్‌లో మేకింగ్ ఆఫ్ సోషల్ మీడియా అంశంపై నిర్వహించిన వర్క్‌షాప్‌లో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా వీసీ ప్రసాద రెడ్డి మాట్లాడుతూ ఏయూకు నిజమైన బ్రాండ్ అబాసిడర్లుగా విద్యార్థులే నిలుస్తారన్నారు. సామాజిక మాధ్యమాలను సాధనంగా మార్చుకుని ఏయూ ఖ్యాతిని మరింత పెంచాలన్నారు. నిర్దిష్ట లక్ష్యాలను ఏర్పరచుకుని వాటిని సాధించే దిశగా పనిచేయాలని సూచించారు.

అనంతరం సామాజిక మాధ్యమాలు వినియోగం, అవకాశాలు తదితర అంశాలపై ఇన్ఫినిటమ్ సిఈఓ రాహుల్ రాఘవేంద్ర అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అంబేద్కర్ చైర్ ప్రొఫెసర్ ఆచార్య ఎం.జేమ్స్ స్టీఫెన్,రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్, కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి ఆచార్య కె.వెంకట రావు, ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి ఆచార్య పి.మల్లికార్జున రావు తదితరులు ప్రసంగించారు.

మంత్రి అమర్నాథ్ పై అనుచిత వ్యాఖ్యలు చేయడం తగదు

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): చంద్రబాబు నాయుడు మంత్రి అమర్నాథ్ పై అనుచిత వ్యాఖ్యలు చేయడం తగదని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి దంతులూరి దిలీప్ కుమార్ అన్నారు. శనివారం స్థానిక రింగ్ రోడ్ లో ఉన్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వాస్తవాలు తెలుసుకోకుండా బయ్యవరం భూములో సెంటు స్థలం తనకున్న ట్టు నిరూపిస్తే రాజకీయాలనుండి వైదొలగు అవుతానని నిరూపించకపోతే చంద్రబాబు కుమారుడు వైదొలుగుతారా అని ఇప్పటికే అమర్నాథ్ సవాల్ విసిరారు అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రిని సైకో అని చంద్రబాబు అనడం విడ్డూరంగా ఉందని ఏళ్లనిచ్చిన మామని వెన్నుపోటు పొడిచి, ఆయన మరణానికి పరోక్ష కారకుడైన చంద్రబాబు కంటే పెద్ద సైకో ఈ రాష్ట్రంలో ఎవరూ లేరని దిలీప్ అన్నారు. జగన్మోహన్ రెడ్డిని సైకో అనడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. ఎన్టీఆర్, ఆయన కుటుంబాన్ని అవమానికి వాడుకుని విడిచిపెట్టే స్వార్థ మనస్తత్వం చంద్రబాబుది అన్నారు. అనకాపల్లిలో చంద్రబాబు చేసిన స్వార్థపూరిత, అహంకార వ్యాఖ్యలను ఆయన ఖండించారు. ఎన్నికల్లో పోటీ చేసే పార్టీ అధినేతగా మీ పార్టీ, మీరు ప్రజలకు ఏం చేస్తారో చెప్పుకోవాల్సింది పోయి ఆయన పర్యటన అంతా విమర్శలకే పరిమితం చేశారన్నారు. ఆయన పర్యటించిన అన్ని ప్రాంతాల్లో చెప్పిందే చెప్పి చెప్పిందే చెప్పి ప్రజలిని విసిగించారన్నారు. ఆయన పార్టీ జెండా, అజెండా, మేనిఫెస్టో చెప్పుకోలేకపోయారన్నారు. పాదయాత్రలో అనకాపల్లి ని జిల్లా కేంద్రంగా చేస్తానని చెప్పిన జగన్మోహన్ రెడ్డి వెంటనే అచరించి చూపించారన్నారు. జిల్లా కేంద్రంగా అనకాపల్లి అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతోందన్నారు. అనకాపల్లి ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్న స్థానిక శాసనసభ్యులు, మంత్రి అమర్నాథ్ పై విమర్శలు చేయడం ఆయన దిగజారుడు తనానికి నిదర్శనం అన్నారు. వందో, రెండు వందలో ఇచ్చి సమీకరించుకున్న జనాలతో అనకాపల్లిలో అమరావతి రాజధానిగా నినాదాలు చేయించారన్నారు. నవరత్నాల అజెండాగా ఎన్నికల బరిలో దిగిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నవరత్నాలను విజయవంతంగా అమలు చేస్తున్నారన్నారు. సహకార రంగంలోని తుమ్మపాల చక్కెర కర్మాగారన్ని చంద్రబాబు అమ్మకం పెడితే, తామంతా న్యాయస్థానంను ఆశ్రయించి అడ్డుకున్నామన్నారు. నేడు తుమ్మపాలపై ఆయన మొసలి కన్నీరు కారుస్తున్నారన్నారు. తుమ్మపాల చక్కెర కర్మాగారానికి అవసరమైన ముడి సరుకు చెరకు ఈ ప్రాంతంలో అందుబాటులో లేకపోవడంతో అక్కడ ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ ను పెట్టడానికి మంత్రి కృషి చేస్తున్నారన్నారు. గుడివాడ పై లేని పేని ఆరోపణలు చేస్తే చూసి ఉరుకోమని హెచ్చరించారు. అమర్నాథ్ గారి నాయకత్వం లో అనకాపల్లి నియోజక వర్గం ప్రశాంతం గా ఉందని వివరించారు. విస్సన్నపేట భూములపై మంత్రి వివిరిన చాలెంజ్ కి చంద్రబాబునాయుడు కట్టుబడి ఉండాలన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉండగా అప్పటి ఎమ్మెల్యే గోవింద పై భూ కబ్జాదారుడి గా కేసు నమోదు అయిందని గుర్తు చేశారు. అటువంటి భూకబ్జా దారులను పక్కన పెట్టుకుని మంత్రిపై ఆరోపణ చేయడం హాస్యాస్పదం అన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పట్టణ శాఖ అధ్యక్షులు మందపాటి జానకిరామారావు ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో జిల్లా పరిషత్ ఉపాధ్యక్షురాలు భీశెట్టి వరహా సత్యవతి, యువజన విభాగం అధ్యక్షులు జాజులు రమేష్, ఉగ్గిన పాలెం సర్పంచ్ కలగా గున్నయ్య నాయుడు, పట్టణ అధికారి ప్రతినిధి ఆళ్ళ నాగేశ్వరరావు, పట్టణ కార్యదర్శి గైహొ రాజు తదితరులు పాల్గొన్నారు

ప్రజల భాగస్వామ్యంతోనే అభివృద్ధి

విజయనగరం: ప్రజల భాగస్వామ్యం తోనే అభివృద్ధి సాధ్యపడుతుందని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి అన్నారు. మండలంలోని నందిగాం ఆదర్శగ్రామంలో, జిల్లా నీటియాజమాన్య సంస్థ ఆధ్వర్యంలో అమృత్ సరోవర్ పథకం క్రింద అభివృద్ధి చేసిన చెరువును, కలెక్టర్ నాగలక్ష్మి శనివారం ప్రారంభించారు. జిల్లాలోని ఇతర చెరువులను తలదన్నేలా అత్యంత సుందరంగా ఈ చెరువును తీర్చిదిద్దినందుకు, గ్రామ సర్పంచ్‌ను, ఉపాధి వేతనదారులను, సిబ్బందిని అభినందించారు. ఈ చెరువును ఉపాధిహామీ నిధులు రూ.4.75 లక్షలతో, ప్రజల సహకారంతో అభివృద్ధి చేశారు. చెరువులోకి నీటి రాకపోకలు, చెరువు ఆయుకట్టుపై ఆరా తీశారు. జిల్లాలో ఇలాంటి చెరువులను మరిన్ని అభివృద్ధి చేయాలని కలెక్టర్ కోరారు.

ఈ కార్యక్రమంలో డ్వామా ప్రాజెక్టు డైరెక్టర్ జి.ఉమాపరమేశ్వర, గ్రామ సర్పంచ్ జి.మురళీమోహన్, ఎంపిడిఓ బంగారయ్య, తాశిల్దార్ ఎస్.శ్రీనివాసరావు, ఈఓఆర్డీ సురేష్, ఏపిఓ ఆదిబాబు, ఏపిఎం రమణ, హౌసింగ్ డిఈ మురళి తదితరులు పాల్గొన్నారు.

సత్యనారాయణపురం లే-అవుట్ టిడ్కో ఇండ్లను పరిశీలించిన కమిషనర్

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): సత్యనారాయణపురంలో నిర్మిస్తున్న టిడ్కో ఇండ్ల నిర్మాణపు పనులు పూర్తి కావస్తున్నాయని జివిఎంసి కమిషనర్ సి ఎం సాయికాంత్ వర్మ పేర్కొన్నారు. శనివారం ఆయన అనకాపల్లి సత్యనారాయణపురంలో నిర్మించిన టిడ్కో ఇండ్లను పరిశీలించారు.

ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ సత్యనారాయణపురంలో మొత్తం 2744 టిడ్కో ఇళ్ళు నిర్మించడం జరిగిందని, మౌలిక వసతులైన డ్రైనేజ్, కాలువలు, విద్యుత్తు తదితర పనులు పూర్తయ్యాయని, ఇంకా రోడ్లు నిర్మించవలసి ఉందని, అలాగే 116 మంది లబ్ధిదారులకు బ్యాంకు రుణాలు మంజూరు చేయవలసి ఉందని, 123 మంది లబ్ధిదారులకు రిజిస్ట్రేషన్ ప్రక్రియ చేయవలసి ఉందని, వాటిని అన్నిటిని త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

ఈ పర్యవేక్షణలో ప్రాజెక్ట్ డైరెక్టర్ (యుసిడి) పావునాయుడు, పర్యవేక్షక ఇంజనీరు రామ్మోహన్ రావు, జోనల్ కమిషనర్ ఎస్ వి రమణ, ఏసిపి అరుణ వల్లి, కార్యనిర్వాహక ఇంజనీర్ చిరంజీవి, హౌసింగ్ కార్య నిర్వాహక ఇంజనీరు సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

టెండర్ నెం. 10/2023-24

టెండర్ నెం. 10/2023-24, టెండర్ పిలవడమైనది.

www.scrailindianrailways.gov.in నందు మరిన్ని వివరములు.

బహిరంగ ఈ-టెండరు కోటేషన్ నెం. డిఆర్ఎం/సనులు/జజికిఎల్/13/2023 తేది. 19.05.2023

భారత రాష్ట్రపతి తరపున దిగువ పనులకు దేనికి వారు దిగువ తెలిపిన పనుల కొరకు ఆయా పనులకు ఎదురుగా చూపిన తేదీలలో గం. 15.00 వరకు ఈ-టెండర్లు ఆహ్వానిస్తున్నాము.

1. టెండరు నెం.: ఇ-16-ఫ్యాక్షిస్-జజికిఎల్-2023 పని పేరు : ఎస్ఎస్ఇ(జనరల్)/ఆర్కెఐ సెక్షన్‌లో పంజెట్ నెం. 236 లకు లంచ్ హౌస్ (3x12.19), 245 హౌస్ (3x12.19), 614 లకు లంచ్ హౌస్ (3x12.9), 628 లకు (6x12.9) మరియు ఎస్ఎస్ఇ(జనరల్)/ఆర్కెఐ,కైస్ సెక్షన్‌లో 205 లకు లంచ్ హౌస్ (2x9.15మం) లకు కి గ్యాలింగ్ ద్వారా రంగులద్దడానికి చేయుట. పూర్తి చేయుట కాలము : 14 (పద్నాలుగు) నెలలు టెండరు విలువ: (రూ) 9,95,45,732/- ధరావతుకు: (రూ) 6,47,700/- మూసివేయు తేదీ: 01.06.2023

2. టెండరు నెం.: ఇ-29-ఈఆర్-జజికిఎల్-2023 పని పేరు : జజికిఎల్ డివిజన్- ఆల్కలీ బాలాజీ స్టేషన్ పథకం క్రింద బజనంగ్(ఆర్వీ)/జజికిఎల్ పరిధిలో ఆర్‌ఓబి మరియు బజనంగ్ (2 స్టేషన్లు) వద్ద సైకిల్‌స్టాండ్ పాతిపోయిన మరియు వెలలున్న చోటుకి ఆర్‌ఓబి (2xఎన్) వద్ద చేయుట కొరకు : 9 (తొమ్మిది) నెలలు టెండరు విలువ: (రూ) 11,68,97,791/- ధరావతుకు: (రూ) 7,34,500/- మూసివేయు తేదీ: 05.06.2023

3. టెండరు నెం.: ఇ-30-ఈఆర్-జజికిఎల్-2023 పని పేరు : జజుపురం డివిజన్- ఎడిఎన్/జజుపురం నందే డివిజన్ యందు మెయింటెనెన్స్ బ్లాక్స్ క్లియరెన్సులో చేయుట. పూర్తి చేయుట కాలము : 3 (మూడు) నెలలు టెండరు విలువ: (రూ) 25,59,673/- ధరావతుకు: (రూ) 51,200/- మూసివేయు తేదీ: 08.06.2023

4. టెండరు నెం.: ఇ-31-ఈఆర్-జజికిఎల్-2023 పని పేరు : జజుపురం డివిజన్- జజుపురం-కాకినాడ-కేయనగం- నందిపేలు సెక్షన్‌లో ఎంబాన్క్మెంట్‌లకు మరమ్మత్తులు. పూర్తి చేయుట కాలము : 18 (పద్దెనిమిది) నెలలు టెండరు విలువ: (రూ) 94,51,813/- ధరావతుకు: (రూ) 1,89,000/- మూసివేయు తేదీ: 08.06.2023

5. టెండరు నెం.: ఇ-32-ఈఆర్-జజికిఎల్-2023 పని పేరు : జజుపురం డివిజన్- డిఎన్/ఆర్వీ/ జజికిఎల్ పరిధిలో ఎన్ఎస్ఇ/ఇ-వీ/కొత్తపేట్ జజికిఎల్ యందు సమీపము యందు పనులకొరకు ఎదురు చూడు పనులేనుట. పూర్తి చేయుట కాలము : 24 (ఇరవై నాలుగు) నెలలు టెండరు విలువ: (రూ) 34,30,215/- ధరావతుకు: (రూ) 68,600/- మూసివేయు తేదీ: 08.06.2023

6. టెండరు నెం.: ఇ-10-వాక్స్-జజికిఎల్-2023 పని పేరు : ఎస్ఎఫ్ఎ/ జజికిఎల్-మెయిన్‌కెపి సెక్షన్ పరిధిలో ఎడిఆర్/ఆర్కెఐ నందే డివిజన్ క్రింద ఎన్ఎస్ఇ/(మరియు) ఎస్ఇపి సెక్షన్‌లో ఫ్లాట్ బ్యాలాస్ట్ బ్యాలెస్టు, అర్థాంక్ గోడలు, వెంట్ పిన్, మరియు స్క్రాపింగ్ అప్ కాంక్రీట్ స్లీపర్‌కొనుటలో అత్యవసరమైన పనులు మరమ్మత్తులు. ఎన్ఎస్ఇ:ii జజికిఎల్ డివిజన్-మెయిన్‌కెపి సెక్షన్ - ఎన్ఎస్ఇ నందే డివిజన్ - ఎడిఆర్/ ఆర్కెఐ నందే డివిజన్ క్రింద ఎన్ఎస్ఇ/(మరియు) ఎస్ఇపి సెక్షన్‌లో ఫ్లాట్ బ్యాలాస్ట్ బ్యాలెస్టు, అర్థాంక్ గోడలు, వెంట్ పిన్, మరియు స్క్రాపింగ్ అప్ కాంక్రీట్ స్లీపర్‌కొనుటలో అత్యవసరమైన పనులు మరమ్మత్తులు. ఎన్ఎస్ఇ:iii జజికిఎల్ డివిజన్-మెయిన్‌కెపి సెక్షన్ - ఎన్ఎస్ఇ నందే డివిజన్ - ఎడిఆర్/ ఎన్ఎస్ఇ నందే డివిజన్ క్రింద ఎన్ఎస్ఇ/(మరియు)ఎస్ఇపి సెక్షన్‌లో ఫ్లాట్ బ్యాలాస్ట్ బ్యాలెస్టు, అర్థాంక్ గోడలు, వెంట్ పిన్, మరియు స్క్రాపింగ్ అప్ కాంక్రీట్ స్లీపర్‌కొనుటలో అత్యవసరమైన పనులు మరమ్మత్తులు. ఎన్ఎస్ఇ:iv జజికిఎల్ డివిజన్-మెయిన్‌కెపి సెక్షన్ - ఎన్ఎస్ఇ/ఎన్ఎ నందే డివిజన్ క్రింద ఎన్ఎస్ఇ/(మరియు)ఎస్ఇపి సెక్షన్‌లో ఫ్లాట్ బ్యాలాస్ట్ బ్యాలెస్టు, అర్థాంక్ గోడలు, ట్రాక్పిన్, పగుళ్లతో స్క్రాపింగ్ స్లీపర్‌లో మరియు మరమ్మత్తులు. పూర్తి చేయుట కాలము : 9 (తొమ్మిది) నెలలు టెండరు విలువ: (రూ) 2,62,64,039/- ధరావతుకు: (రూ) 2,91,300/- మూసివేయు తేదీ: 116.06.2023

1) కేటాగిరీ తేదీ ఇంజినీరీ గజిట్టెడ్ క్లర్క్ మధ్య రైల్వే విజయవాడ వారి భారత రాష్ట్రపతి తరపున దిగువ తెలిపిన పనుల కొరకు ఓపెన్ టెండర్/సింగిల్ టెండర్ పద్ధతిలో ఈ టెండరింగ్ ద్వారా ఈ-టెండర్లు ఆహ్వానిస్తున్నారు.

1. టెండరు నెం.: డివిఎస్ఇ-జజికిఎల్-15-2023 తేదీ: 18.05.2023 పని వివరణ: పని పేరు : ఎస్ఎఫ్ఎ:- 1: జజికిఎల్ డివిజన్: బళ్ళంగుంపు / కొనిపి ఫైర్ స్టేషనులో కొత్త లక్షిపురంలో బ్యాలస్టెడ్ ఎస్ఎఫ్ఎ:- 2 : జజికిఎల్ డివిజన్: బళ్ళంగుంపు-మెయిన్‌కెపి సెక్షన్ మరియు లూప్ లైన్లు 720.00మం పాడుపడ్డ ప్రదేశాలలో పాతిరీంచు. టెండరు విలువ: (రూ) 5,49,75,852.41 ధరావతుకు: (రూ) 424900.00 టెండరు ఫారం వెల: (రూ) లేదు మూసివేయు తేదీ: మరియు సమయం : 09.06.2023 గం. 15.00 లకు.

1. బిడ్ డాక్యుమెంట్లు మరియు ఇతర వివరములను మా వెబ్‌సైట్ https://ireps.gov.in నందు లాగిన్ అయ్యండి.
2. దాదాపు ప్రస్తుతం జరుపు చెల్లింపుల బిడ్డింగ్ ద్వారా జజికిఎల్‌డివిజన్ బిందు ఇంధనమేయడానికి ఫిరాయింపే నిలా బ్యాంకింగ్, డిజిటల్ బిడ్డ్, ప్రైవేట్ బిడ్డ్ బ్యాలా మాత్రమే జరుపబడును. మేమిరాక్ బిడ్డ్, బ్యాంకర్స్ చెక్, డిమాండ్ డ్రాఫ్టులు, ఎక్సిలేక్ బిడ్డ్ మాన్యుఅల్‌గా చెల్లింపులు జరుపబడవలసి వుంది.
3. టెండరుదారులు తమ ఆఫర్లను టెండరు మూగింపు తేదీకి 15 రోజుల ముందు నుండి ఆర్ఇపి ద్వారా సమర్పించగలరు.
4. ఈ టెండరుకు సంబంధించి సమైన సవరణలు(అర్థిక్షన్ ద్వారా మాత్రమే చేయబడును కావున టెండర్ కంటెంట్ తెలుసుకొనుటకు కొరకు టెండరు దాఖలు చేయు/బిడ్డింగ్ కాలమునకు ముందు రోజు వరకు టెండరుదారులు వెబ్‌సైట్ గమనించవలెను.

దీపుగూటీ, చీఫ్ ఇంజనీర్, గాజు తక్కి, వాల్తేరు

A0751

టెండరు పరిచయము/సవరణలు/ సమాచారములు, మరియు టెండరు కాకపుమొత్తము కొనోటేషన్ కొరకు వెబ్‌సైట్ http://www.ireps.gov.in లేదా www.scr.indianrailways.gov.in

సు సంప్రదించండి.

(మొదటి పేజీ తరువాయిలు)

కర్నాటక 24వ సీఎంగా సిద్ధరామయ్య

కార్యకర్తలు, అభిమానులు, నేతలు తరలివచ్చారు. దీంతో కంఠీరవ స్టేడియం జనసంద్రంగా మారింది.

మరోవైపు కర్నాటక సీఎం, మంత్రుల ప్రమాణ స్వీకార కార్యక్రమం విపక్షాల ఐక్యతకు చిహ్నంగా నిలిచింది. కాంగ్రెస్ నేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీతో పాటు తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్, నితీశ్ కుమార్, పలువురు విపక్ష పార్టీల నేతలు తరలివచ్చారు. అయితే తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు జగన్, కేసీఆర్, ఒడిశా సీఎం నవీన్ పట్నాయక్ వంటి వారికి మాత్రం ఆహ్వానం అందలేదు.

ప్రమాణ స్వీకారానికి హాజరైనవారిలో రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, బిహార్ సీఎం నితీశ్, తమిళనాడు సీఎం స్టాలిన్, రాజస్థాన్ సీఎం అశోక్ గెహ్లాట్, ఝార్ఖండ్ సీఎం హేమంత్ సోరెన్, హిమాచల్ సీఎం సుఖ్విందర్ సింగ్, ఎన్సీపీ చీఫ్ శరద్ పవార్, నేషనల్ కాన్ఫరెన్స్ చీఫ్ ఫరూక్ అబ్దుల్లా, కమల్ నాథ్ , సీతారం ఏచూరి, డి.రాజా, తేజస్వీ యాదవ్, మెహబూబా, ముఫ్తీ, శివరాజ్ కుమార్, కమలహాసన్ ఉన్నారు.

అనకాపల్లి విద్యుత్ అధికాల ఇంటిపై అనిశా దాడి

అనకాపల్లి జిల్లా తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ నందు డివ్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గా పని చేస్తున్న శ్రీ కొట్ల సన్ని రాంబాబు అక్రమార్జన మరియు ఆదాయానికి మించి ఆస్తులు సంపాదించారని అందిన సమాచారము మేరకు ఏసిబి అధికారులు అతని ఇల్లు, కార్యాలయము మరియు బందువుల ఇండ్లలో సోదాలు నిర్వహించి భారీగా అక్రమ ఆస్తులను గుర్తించారు.

సోదాల లో గుర్తించిన ఆస్తుల వివరములు:

గాజువాక లో 11 ఫ్లాట్ లతో కూడిన అపార్ట్మెంట్, గాజువాక లో G+3 బిల్డింగ్, శివాజి పాలెంలో ఫ్లాట్ , మల్కాపురం లో G+3 బిల్డింగ్, మల్కాపురం లో G+2 బిల్డింగ్, భోగాపురం లో 11 సెంట్ల భూమి, స్కొడా కార్ , సుమారు 927.08 గ్రాముల బంగారు ఆభరణాలు , దాదాపు 2156 గ్రాముల బరువున్న వెండి వస్తువులు.

డివ్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీ కొట్ల సన్ని రాంబాబు ఇంటి లో నగదు - రూ. 2,51,130/-

వెస్పా స్కూటి పల్సర్ బైక్

వివిధ బ్యాంక్ పాస్ బుక్ లను గుర్తించడం జరిగినది. వాటిని ఇంకా పరిశీలించాల్సి ఉంది.

డివ్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీ కొట్ల సన్ని రాంబాబు ఇంటి లో పాటు అతని బంధువుల ఇళ్లలో ఇప్పటివరకు జరిపిన సోదాలలో మొత్తం 2,51,130 రూపాయల నగదు తో పాటు బంగారం, వెండి, విలువైన పత్రాలు స్వాధీనం చేసుకున్న అవినీతి నిరోధక శాఖ అధికారులు ఇంకా సోదాలు కొనసాగిస్తున్నారు.

అవినీతి అధికారులపై ప్రజల ఫిర్యాదు కోసం 14400

అవినీతి నిరోధక శాఖ ప్రజల కోసం ప్రత్యేకం గా అందుబాటులో ఉంచిన 14400 నెంబర్ ను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఎవరయినా అధికారులు వేధింపులకు పాల్పడితే ప్రజలు ఈ నెంబర్ ద్వారా అవినీతి నిరోధక శాఖ అధికారుల ను సంప్రదించవచ్చని DGP శ్రీ రాజేంద్రనాథ్ రెడ్డి గారు పేర్కొన్నారు.

ఉత్తరాంధ్ర మీద ఎందుకు పగబట్టావు?

బహిరంగ సభలో మాట్లాడుతూ అమరావతి రాజధానిగా ఉండాలని జనంతో చెప్పించే ప్రయత్నం చేశారు. దీన్ని బట్టి చూస్తే చంద్రబాబు నాయుడుకి విశాఖపట్నంపై ఎంత ద్వేషం ఉందో అర్థమవుతుందని ఆయన అన్నారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అమరావతిపై ఎప్పుడూ పక్కన పెట్టలేదని, దానిని కూడా అభివృద్ధి చేస్తామని చెబుతున్నారని స్పష్టం చేశారు. చంద్రబాబుకు అమరావతి ప్రజల మీద ప్రేమ లేదు. చంద్రబాబు నాయుడు అమరావతి ప్రాంత ప్రజల మీద అభిమానంతో మాట్లాడటం లేదు. ఆయన ఏర్పాటు చేసుకున్న రియల్ ఎస్టేట్ సామ్రాజ్యం ఎక్కడ కూలిపోతోందో అన్న భయంతో జనాన్ని రెచ్చగొడుతున్నారని అమర్నాథ్ వ్యాఖ్యానించారు. ప్రజలు త్యాగాలు చేస్తే.. యోగాలు, భోగాలు అనుభవించే చంద్రబాబు నాయుడు రాష్ట్ర సర్వతో ముఖాభివృద్ధిని ఎప్పుడూ కోరుకోలేదని ఆయన అన్నారు.

రాష్ట్రంలో అమలు జరుగుతున్న సంక్షేమ కార్యక్రమాల మీద చంద్రబాబు విమర్శలు చేయడం విడ్డూరంగా ఉందని అమర్నాథ్ చెబుతూ రాష్ట్రంలోని పేదలకు 2 లక్షల పదివేల కోట్ల రూపాయల సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని, ఎస్సీ ఎస్టీ మైనార్టీ వర్గాలను అన్ని విధాలుగా ఆదుకుంటున్నామని ఇవన్నీ కనిపించడం లేదా అని చంద్రబాబు నాయుడుని ప్రశ్నించారు. రాష్ట్రమంతా తిరుగుతూ మీటింగులు పెడుతున్న చంద్రబాబు నాయుడు 2024లో ఏం చేస్తాడో చెప్పకుండా పోతున్నాడని, ఆయనకు మేనిఫెస్టో మీద నమ్మకం లేదని మరోసారి నిరూపించుకున్నాడని మంత్రి అమర్నాథ్ వ్యాఖ్యానించారు. 14 సంవత్సరాలు పాటు ముఖ్యమంత్రిగా పని చేసిన చంద్రబాబు నాయుడు తన హయాంలో ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల గురించి చెప్పుకోలేక, ఎన్టీఆర్ అమలు చేసిన సంక్షేమ కార్యక్రమాల గురించి చెప్పుకోవడం సిగ్గుగా లేదా? అని

మంత్రి అమర్నాథ్ ప్రశ్నించారు. చంద్రబాబు తనకు ముందు చూపు ఉందని నిన్న సభలో చెప్పుంటే విన్నాను. కానీ అది తప్పు. ఆయనకున్నది వెనక చూపు మాత్రమే. ఆ చూపుతోనే ఎన్టీఆర్ కు వెన్నుపోటు పొడిచాడు అని మంత్రి అమర్నాథ్ అన్నారు. తమ ప్రభుత్వంలో పేదలకు ఇస్తున్న భూములు గురించి చంద్రబాబు నాయుడు చేస్తున్న వ్యాఖ్యాలు విడ్డూరంగా ఉన్నాయని అన్నారు. 2014-19 మధ్య రాష్ట్రంలో ఏ ఒక్క పేదవాడికైనా ఒక సెంటు భూమైన పంచి పెట్టావా? అని అమర్నాథ్ ప్రశ్నించారు. రాష్ట్రంలో రెండు లక్షల మందికి భూమి పంపిణీ చేయడమే కాకుండా అక్కడ ఇంటి నిర్మాణానికి అవసరమైన ఖర్చు కూడా ప్రభుత్వమే భరిస్తుందని, సొంత స్థలాలలో ఇళ్లు నిర్మించుకోవాలనుకున్న వారికి కూడా ప్రభుత్వమే ఆర్థిక సహాయం చేస్తుందని, చెవులు ఉండి వినలేని కళ్ళుండీ చూడలేని ఈ చంద్రబాబుకు ఇన్ని మంచి పనులు ఎలా కనిపిస్తాయని, లబ్ధిదారుల తో సంతృప్తికరమైన మాటలు ఆయనకు ఎలా వినిపిస్తాయని అమర్నాథ్ ప్రశ్నించారు. ఇళ్ల స్థలాలను సమాధులుగా వర్ణిస్తున్న చంద్రబాబు నాయుడుకి చచ్చి ఎన్నికల్లో లబ్ధిదారులే తగిన సమాధానం చెప్పారని అమర్నాథ్ అన్నారు. జీవీఎంసీ పరిధిలో 1,50,000 మందికి ఇళ్ల స్థలాలు ఇవ్వడానికి తమ ప్రభుత్వం రంగం సిద్ధం చేస్తే, చంద్రబాబు నాయుడు కోర్టుకు వెళ్లి ఆ కార్యక్రమానికి అడ్డు తగిలాడని.. ఇది పేదలపై ఆయనకున్న అభిమానానికి నిదర్శనమని అమర్నాథ్ అన్నారు.

ఇదిలా ఉండగా "విస్సన్నపేట గ్రామంలో 609 ఎకరాల భూమిని కబ్జా చేశానని చంద్రబాబు నాయుడు నాపై విమర్శ చేశారు. అంతేకాకుండా ఆ కబ్జాని నిరూపిస్తారని కూడా సవాలు విసిరారు. ఆ సవాలు స్వీకరించడానికి నేను సిద్ధంగా ఉన్నాను.అందులో అర సెంట్ భూమి నైనా నేను కాని.. నా కుటుంబ సభ్యులు కానీ ఆక్రమించినట్లు నిరూపిస్తే నేను రాజకీయాల నుంచి వైదొలుగుతాను. నిరూపించకపోతే లోకేష్ను రాజకీయాల నుంచి తప్పిస్తావా?" అని మంత్రి అమర్నాథ్ చంద్రబాబుకు ప్రతి సవాలు విసిరారు. తప్పు చేయాల్సి వస్తే.. తన పీక తీసి పక్కన పెట్టుకుంటానే తప్ప, సీలాంటి అవినీతిపరుడుతో మాటలు అనిపించుకోనని చంద్రబాబుకు అమర్నాథ్ స్పష్టం చేశారు. మైకు పట్టుకోడానికి ఓపిక లేని చంద్రబాబుకు ఇంకా రాజకీయాలు ఎందుకు? అని ఆయన ప్రశ్నించారు. చంద్రబాబు తనకు రాజకీయ ఓనమాలు నేర్పానని చెప్పుకోవడం తనను వెన్నుపూసికి గురి చేసిందని అమర్నాథ్ అన్నారు. తన తాత, తండ్రి విలువైన రాజకీయాలు చేశారని, వారి వంశం నుంచి వచ్చిన మూడోతరం నాయుకుడిని తానని, నీ కొడుకు లాగా దొడ్డి దారిన వచ్చిన మంత్రిని కానని అమర్నాథ్ స్పష్టం చేశారు.

నోట్ల రద్దు గురించి చంద్రబాబు నాయుడు నోటికొచ్చిన మాటలు చెబుతూ సభలో కామెడీ చేశారని, సభ ముగిసిన తర్వాత బాబు చేసిన కామెడీ గురించి జనం కథలు కథలుగా చెప్పుకుంటున్నారని అమర్నాథ్ అన్నారు.

మగర్ ఫ్యాక్టరీలో మూసివేత గురించి మాట్లాడడానికి చంద్రబాబు నాయుడుకి అర్హత లేదని, ఆయన హయాంలోనే మగర్ ఫ్యాక్టరీలకు తాళాలు వేశాడని అమర్నాథ్ తెలియజేశారు. తుమ్మపాల మగర్ ఫ్యాక్టరీ లో క్రషింగ్ కి అవసరమైన చెరుకు లభ్యత లేదని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గుర్తించి దాని స్థానే పల్మ్ ప్రాసెసింగ్ సెంటర్ లో ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు అయన చెప్పారు. అలాగే విద్యుత్ చార్జీల పెంపు గురించి చంద్రబాబు నాయుడు మాట్లాడటం దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉన్నాయని, అతని హయాంలో భారీగా విద్యుత్ చార్జీలు పెంచి, ప్రశ్నించిన వారిని తుపాకీలతో కాల్చి చంపిన ఘటనను ఆయన మర్చిపోయినా, ఉమ్మడి తెలుగు రాష్ట్రాల ప్రజలు మర్చిపోలేదని అమర్నాథ్ అన్నారు.

రాష్ట్రంలో తన ప్రభ తగ్గుతోందని గమనించిన చంద్రబాబు నాయుడు ఎన్టీఆర్ ను మళ్ళీ తెరమీదకు తీసుకు వస్తున్నారని అన్నారు. ఎన్టీఆర్ ను వెన్నుపోటు పొడిచిన దెయ్యాలన్నీ అతనికి శతజయంతి ఉత్సవాలు నిర్వహించటం బాధాకరంగా ఉందని అన్నారు. ఎన్టీఆర్ కన్నినర్ గా కేంద్రంలో చక్రం తిప్పానని చెప్పుకుంటున్న చంద్రబాబు ఆ సమయంలో ఎన్టీఆర్ కి ఎందుకు భారతరత్న ఇప్పించలేకపోయారని ఆయన ప్రశ్నించారు. ఆయన ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కనీసం ఒక్క జిల్లాలైనా ఎన్టీఆర్ పేరు పెట్టారా అని ప్రశ్నించారు.

కాకినాడలో ఏడుగురు నేరస్థుల అరెస్ట్

చేయవద్దని ఆయన సూచించారు. దొంగ వస్తువులు కొనగోలు చేసినా, కలిగి ఉన్నా నేరస్తుడిగానే పరిగణించి జైలుకు పంపిస్తామని హెచ్చరించారు. కాకినాడ నగరంలో మోటార్ సైకిల్ దొంగతనాలకు పాల్పడుతున్న ముగ్గురు నేరస్తులను అరెస్టులోకి తీసుకొని వారు వద్ద నుండి 15 లక్షల విలువైన 12 మోటార్ సైకిళ్లను స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. దీనిలో ముద్దాయిలు కాకినాడ సంజయ్ నగర్కు చెందిన దమ్ము శివ ప్రసాద్ (శివ), ముంపర్తి కిషోర్ (బాబీ), గుండారపు శివరాం (సాయి)లను అరెస్టు చేసి రిమాండ్రుకు తరలించామని తెలిపారు. అలాగే రోడ్డు ప్రక్కన నిలుపుదల చేసిన లారీల నుండి బ్యాటరీలను చోరీ చేస్తున్న మరో ముగ్గురు కూడా పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు చెప్పారు. వారి వద్ద నుండి రెండు లక్షల 50 వేలు విలువైన 30 బ్యాటరీలను స్వాధీనం చేసుకుని వాటిని దొంగిలించిన స్థానిక దుమ్ముల పేటకు చెందిన కోమటి నూకరాజు, వంక ప్రేమ్ కుమార్లను అరెస్టు చేసినట్లు ఎస్సీ సతీష్ తెలిపారు. ఉన్నత చదువులు చదివి సులభంగా డబ్బు సంపాదన కోసం దొంగతనాలకు పాల్పడుతున్న వారి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. మరి కొంతమంది చెడు వ్యసనాలు బానిసలై అప్పులు పాలై వాటి అధిగమించేందుకు దొంగతనాలనే వృత్తిగా ఎంచుకుని దొంగతనాలకు పాల్పడుతున్న వ్యక్తుల సమాచారాన్ని పోలీసులకు అందించాలని తెలిపారు. తమ మోటారు సైకిళ్లకు ప్రతి ఒక్కరూ వీల్ లాక్కుని వేసుకోవాలని అలాగే జిపిఎస్సు కూడా ఏర్పాటు చేసుకోవాలని ఎస్సీ సూచించారు.

ఈ ద

భోజనానికి ముందు నీరు తాగడం మంచిదేనా..

అయితే, భోజనం చేసే సమయంలో, భోజనం తర్వాత, ముందు నీరు తాగడం వల్ల సమస్యలు వస్తాయనడం మీకు తెలుసా.. ఎందుకంటే ట్యాక్సిన్స్ పేరుకుపోవడానికి ఈ అలవాటు కారణమవుతుంది. ఇది ఎన్నో రకాల ఆరోగ్య సమస్యలకు దారి తీస్తుందని కొంతమంది చెబుతున్నారు.

తినేటప్పుడు నీరు.. అయితే ఇక్కడ ఏం చెప్పుకోవాలంటే భోజనంతో పాటు నీరు తాగడం వల్ల మీ జీర్ణ క్రియ నెమ్మదయ్యేలా పొట్టలోని ఆమ్లాలు కరిగిపోతాయనడానికి ఎలాంటి అధ్యయనం లేదు. అయినప్పటికీ, మీ కడుపులోని ఆమ్లాలు నీటిలో కలుస్తాయని చెప్పలేం. అవి హైడ్రోక్లోరిక్ యాసిడ్ యొక్క ప్రధాన విధిని జీర్ణించుకోవడం కష్టతరమైన ప్రోటీన్, విటమిన్లు, ఖనిజాలను శోషించడం అనేది కచ్చితంగా పలుచన చేస్తుంది. దాని ప్రభావాన్ని కూడా తగ్గిస్తుంది.

పుడిని బట్టి.. అలాగే మీరు తీసుకునే భోజనం బట్టి కూడా నీరు తాగాలా వద్దా అనేది ఉంటుంది. ఉదహరణకి ఫైబర్ అనేది సహజంగానే నీరు తాగేలా చేస్తుంది. సలాడ్ తీసుకున్న తర్వాత అందుకే ఎక్కువ దాహం వేస్తుంది. ప్రోటీన్లు అధికంగా ఉండే ఫుడ్ తీసుకున్నప్పుడు నీటిని తాగడం తగ్గించండి. ఈ విషయాన్ని ప్రతిఒక్కరూ గుర్తుపెట్టుకోవాల్సిందే.

ఏ నీరు తాగాలంటే.. దీంతోపాటు, భోజనానికి ముందు, భోజనం సమయంలో తాగే నీటి రకం ముఖ్యమైందే. ఆల్కలీన్ వాటర్ తాగితే ఆ వాటర్ మీ పొట్టలోని ఆమ్లాలను బలంగా మారేలా చేస్తుంది. అదే విధంగా యాపిల్ సైడర్ వెనిగర్ లాంటి ఆమ్ల నీటిని తాగడం వల్ల జీర్ణ క్రియ మెరుగవుతుంది. మరో విషయం ఏంటంటే మీరు నీరు తాగడం, తాగకపోవడం వంటివి కూడా మీ శరీర తత్వంపై ఆధారపడి ఉంటుంది. మీరు గమనించి మీకు సరిపోయేది చేయండి. దాహం అనిపిస్తే తాగండి. సిప్ చేసి తినండి. అవసరం లేకపోతే దూరంగా ఉండడమే మంచిది.

1.లేవగానే నీరు తాగడం.. మీ శరీరంలోని అవయవాలని క్లీన్ చేయడానికి నిద్ర లేవగానే ఓ గ్లాసు నీరు తాగండి. ఫస్ట్ మీల్ తీసుకోవడానికి ముందు నీరు కూడా మంచిది.

2. భోజనానికి ముందు.. జీర్ణక్రియ సరిగ్గా ఉండేందుకు భోజనానికి 30 నిమిషాల ముందు ఓ గ్లాసు నీరు తాగాలి. భోజనానికి ముందు, తర్వాత తొందరగా నీరు తాగొద్దు. ఎందుకంటే నీరు జీర్ణ రసాలను పలుచన చేస్తుంది. ఆహారం తీసుకున్న ఓ గంట తర్వాత నీరు త్రాగితే శరీరం పోషకాలను గ్రహించేలా చేస్తుంది.

3.స్నానానికి ముందు: స్నానం చేసే ముందు నీరు మీ రక్తపోటును తగ్గించడంలో సాయపడుతుంది. కాబట్టి ఓ గ్లాసు నీరు తాగండి.

కాకరకాయ యూరిక్ యాసిడ్ సమస్యకు.. చెక్ పెడుతుందా..?

శరీరంలో కొలెస్ట్రాల్, బ్లడ్ షుగర్లా.. యూరిక్ యాసిడ్ స్థాయి పెరిగినా ఆరోగ్యానికి ప్రమాదకరం. యూరిక్ యాసిడ్ రక్తంలో కనిపించే వ్యర్థ పదార్థం. మనం తీసుకునే ఆహార పదార్థాల్లోని 'ప్యూరిన్' అనే రసాయనం విచ్ఛిన్నం చెందినప్పుడు యూరిక్ యాసిడ్ ఏర్పడుతుంది. ఇది ఎప్పటికప్పుడు మూత్రం ద్వారా బయటకు వెళ్తుంది. కిడ్నీలు యూరిక్ యాసిడ్‌ను సమర్థవంతంగా తొలగించలేన పుడు మన శరీరంలో యూరిక్ యాసిడ్ స్థాయిలు చాలా వరకు పెరుగుతాయి. వినర్జన సరిగా జరగక పోయినప్పుడు యూరిక్ యాసిడ్ రక్తంలోనే నిలిచి పోతుంది. క్రమంగా ఇవి స్ఫటికాలుగా మారి కీళ్లు, కీళ్ల చుట్టూ ఉండే కణజాలాల్లో పేరుకు పోతాయి. దీనినే "హైపర్ యూరిసిమియా" అంటారు.

యూరిక్ యాసిడ్ ఎందుకు పెరుగుతుంది..?

శరీరంలో యూరిక్ యాసిడ్ స్థాయిలు పెరగడానికి చాలా కారణాలు ఉన్నాయి. ప్యూరిన్ అధికంగా ఉండే ఆహారం ఎక్కువగా తీసుకోవడం, అధిక బరువు, డయాబెటిస్, ఆల్కహాల్ ఎక్కువగా తీసుకోవడం వల్ల ఈ సమస్య వచ్చే అవకాశం ఉంది. యూరిక్ యాసిడ్ స్థాయి పెరిగితే కీళ్ల నొప్పి, నడకలో ఇబ్బంది, వాపు , కీళ్ల పగుళ్లు వంటి లక్షణాలు కనిపిస్తాయి. శరీరంలో యూరిక్ యాసిడ్ స్థాయి పెరిగితే అనేక వ్యాధులు వచ్చే ప్రమాదం పెరుగుతుంది. గౌట్, గుండె సమస్యలు, కిడ్నీ సమస్యలు, కడుపులో మంట, కిడ్నీలో రాళ్లు, మోకాళ్ల నొప్పులు, కీళ్ల నొప్పులు, డయాబెటిస్, హైపోథైరాయిడిజం, కొన్ని రకాల క్యాన్సర్, సోరియాసిస్ వంటి ప్రమాదకర వ్యాధులు వచ్చే అవకాశం ఉంది. సాధారణంగా పురుషులలో పురు షులలో 3.4-7.0 mg వరకు యూరిక్ యాసిడ్, మహిళల్లో 2.4- 6.0 mg వరకు యూరిక్ యాసిడ్ ఉంటే ఎటువంటి ప్రమాదం ఉండదు.

యూరిక్ యాసిడ్ సమస్యను తగ్గించడానికి అనేక మందులు, చికిత్సలు ఉన్నాయి. కానీ, ఆయుర్వేదంలో కొన్ని నివారణల ద్వారా కూడా ఈ సమస్యను దూరం చేయవచ్చు. నోయిడాకు చెందిన ఆయుర్వేద వైద్యుడు కపిల్ త్యాగి యూరిక్ యాసిడ్‌ను తగ్గించడానికి ఓ సమర్థవంతమైన మార్గాన్ని సూచించారు.

డాక్టర్ ఏమి చెప్పారు.. పోషకాహారం తీసుకుంటూ, జీవనశైలిలో మార్పులు చేసుకుంటే యూరిక్ యాసిడ్ సమస్యను తగ్గించుకోవచ్చని ఆయుర్వేద డాక్టర్ కపిల్ త్యాగి అన్నారు. వాత దోషం కారణంగా శరీరంలో యూరిక్ యాసిడ్ పెరుగుతుందని చెప్పారు. ప్యూరిన్ ఎక్కువగా ఉండే.. కాఫీజీ, స్క్వాష్, బెల్ పెప్పర్స్, వంకాయ, బీన్స్, దుంపలను తినకూడదని ఆయుర్వేదం సిఫార్సు చేసింది. కాకరకాయ యూరిక్ యాసిడ్ స్థాయిని తగ్గించడానికి సహాయపడుతుందని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు.

కాకరకాయలో పోషకాలు పుష్కలంగా ఉంటాయని డాక్టర్ కపిల్ త్యాగి అన్నారు. కాకరకాయలో ఐరన్, మెగ్నీషియం, పొటాషియంతోపాటు విటమిన్ సీ ఉంటాయి. దీనిలో కాల్షియం, బీటా కెరోటిన్, పొటాషియం మెండుగా ఉంటుంది.

అధ్యయనంలో తేలింది.. కొన్ని రోజులపాటు ఎలుకల గుంపుకు కాకర జ్యూస్ ఇచ్చారు. ఇది ఎలుకలలో యూరిక్ యాసిడ్ స్థాయిని తగ్గించిందని పరిశోధకులు కనుగొన్నారు. కాకర కాయకు యూరిక్ యాసిడ్ తగ్గించే సామర్థ్యం ఉందని ఈ అధ్యయనంలో స్పష్టమైంది.

ఈ పోషకాలు ఉన్నాయి.. ఒక కప్పు (94 గ్రా) కాకరకాయలో కేలరీలు: 20, పిండి పదార్థాలు: 4 గ్రా, ఫైబర్: 2 గ్రా, విటమిన్ సి: 93%, విటమిన్ ఎ 44%, ఫోలేట్ 17%, పొటాషియం 8%, జింక్ 5% , వరస్ 4% ఉంటుంది.

ఎన్నో ప్రయోజనాలు.. కాకరకాయను తరచుగా తీసుకుంటే.. ఎన్నో ఆరోగ్య సమస్యలు దూరమవుతాయని నిపుణులు చెబుతున్నారు. కాకరకాయ తింటే.. రక్తంలో చక్కెర స్థాయిలు కంట్రోల్‌లో ఉంటాయి, క్యాన్సర్ వచ్చే ప్రమాదం తగ్గుతుంది, చెడు కొలెస్ట్రాల్ కరుగుతుంది, బరువు తగ్గుతారు, కాలేయ పనితీరు మెరుగుపడుతుంది, చర్మ సమస్యలు దూరమవుతాయి, కడుపు సమస్యలు రావు.

ఎలా తీసుకోవాలి.. కాకరకాయ వల్ల ఎక్కువ ప్రయోజనాలు పొందాలంటే రోజూ ఉదయాన్నే ఒక కప్పు కకర జ్యూస్ తాగాలని డాక్టర్ చెప్పారు. దీన్ని రకరకాలుగా వండుకుని, సూప్‌గా చేసుకుని మీ డైట్‌లో తీసుకోండి.

ఆహారంలో మసాలా దినుసులు చేర్చడం వల్ల బరువు తగ్గుతారు

బరువు తగ్గడం మీ మనసులో ఉందా? అప్పుడు మీ పానీయాలు మరియు ఆహారంలో మసాలా దినుసులు జోడించడం వల్ల మీరు బరువు తగ్గుతారు. ఇది పొరపాటుగా అనిపించవచ్చు, కానీ మీ రోజువారీ ఆహారంలో ఈ మసాలా దినుసులను జోడించడం వల్ల ఎక్కువ శ్రమ లేకుండా బరువు తగ్గవచ్చు.

భారతదేశం శక్తివంతమైన ఔషధ ప్రయోజనాలతో నిండిన సుగంధ ద్రవ్యాలకు ప్రసిద్ధి చెందింది. మీ ఆహారంలో కొన్ని మసాలా దినుసులు జోడించడం వలన మీ జీవక్రియ రేటును వేగవంతం చేయవచ్చు మరియు మీరు కొవ్వును తగ్గించడంలో సహాయపడుతుంది. వాస్తవానికి, మసాలా దినుసులను సరైన మార్గంలో జోడించడం వల్ల మీ మొత్తం ఆరోగ్యాన్ని మెరుగుపరచవచ్చు మరియు మీ ఊబకాయం ప్రమాదాన్ని తగ్గిస్తుంది.

ఏలకులు అత్యంత రుచికరమైన భారతీయ మసాలా ఏలకులు, ఇది మెలటోనిన్ అనే పదార్థంతో నిండి ఉంటుంది, ఇది జీవక్రియ రేటును పెంచడంలో సహాయపడుతుంది. అధిక జీవక్రియ రేటు కొవ్వును కాల్చడానికి సహాయపడుతుంది మరియు బరువు తగ్గించే ప్రక్రియను వేగవంతం చేస్తుంది. మీరు తేలికగా బరువు తగ్గడానికి ఓట్ మీల్‌లో ఒక సాధారణ టీ, డిటాక్స్ వాటర్ లేదా యాలకుల పొడిని జోడించవచ్చు.

మెంతి మెంతులు ఒక సాధారణ వంటగది మసాలా, ఇది మధుమేహాన్ని నిర్వహించడంలో సహాయపడుతుంది, ఇది సహజంగా ఆకలిని నియంత్రిస్తుంది మరియు ఇన్సులిన్ స్థాయిలను నిర్వహించగలదు. మెంతులు కలిపిన నీరు, టీ లేదా ఈ సాధారణ మసాలాను మీ సూప్‌లు మరియు బ్రోలకు జోడించడం వల్ల బొడ్డు కొవ్వును తగ్గించడంలో సహాయపడుతుంది. ఈ మసాలాలో ఫైబర్ అధికంగా ఉంటుంది మరియు సంతృప్తిని అందించడం ద్వారా కేలరీల తీసుకోవడం తగ్గించడంలో సహాయపడుతుంది.

మిరియాలు మీ ఆహారంలో లేదా టీలు, సూప్‌లు మరియు సలాడ్‌లలో నల్ల మిరియాలను జోడించడం వల్ల మీ జీవక్రియను పెంచుతుంది మరియు శరీరంలో మంటను తగ్గించడంలో సహాయపడుతుంది. నల్ల మిరియాలులోని ఫైటోన్యూట్రియెంట్లు అదనపు కొవ్వును బయటకు పంపి సహజంగా జీర్ణక్రియను మెరుగుపరుస్తాయి. అంతే కాకుండా, మీ టీలో ఎండుమిర్చి చేర్చడం వల్ల జలుబు మరియు దగ్గు వంటి సీజనల్ వ్యాధులను నివారించవచ్చు.

సోంపు ఈ సాంప్రదాయ వంటగది మసాలా దినుసులు సాధారణంగా దాని అద్భుతమైన జీర్ణ లక్షణాల కారణంగా భోజనం తర్వాత వినియోగిస్తారు. మీ రెగ్యులర్ టీలో ఒక టీస్పూన్ సోంపును జోడించడం వల్ల టాక్సిన్స్ బయటకు వెళ్లి మీ మెటబాలిక్ రేటును వేగవంతం చేస్తుంది, ఇది జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది మరియు బరువు తగ్గడానికి సహాయపడుతుంది. అంతేకాకుండా, దాని రిచ్ యాంటీఆక్సిడెంట్ లక్షణాలు దెబ్బతిన్న కణాలను రిపేర్ చేయడం ద్వారా ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గించడం ద్వారా మొత్తం ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడతాయి.

దాల్చిన చెక్క వేడి దాల్చిన చెక్క టీ తయారు చేయడం నుండి సూప్‌లు లేదా సలాడ్‌లకు దాల్చినచెక్కను జోడించండి. ఈ సాధారణ వంటగది మసాలా దాని తీపి రుచి మరియు అన్యదేశ రుచికి ప్రసిద్ధి చెందింది. యాంటీఆక్సిడెంట్లు మరియు వైద్యం చేసే లక్షణాలతో నిండిన ఈ మసాలా శరీరంలో మంటను తగ్గిస్తుంది మరియు జీవక్రియ రేటును వేగవంతం చేస్తుంది, ఇది బరువు తగ్గడంలో మరింత సహాయపడుతుంది. అదనంగా, ఈ మసాలాను మీ టీలు, కూరలు మరియు భోజనాలకు జోడించడం వల్ల ఇన్సులిన్ సెన్సిటివిటీని నిర్వహించడంలో మరియు ట్రైగ్లిజరైడ్‌లను తగ్గించడంలో సహాయపడుతుంది, ఇది దీర్ఘకాలంలో మధుమేహాన్ని తగ్గించడంలో మరియు గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడుతుంది.

ఈ పండు తింటే కొలెస్ట్రాల్ సమస్య ఉండదు



హై కొలెస్ట్రాల్ చాలా ప్రమాదకరం. గుండె వ్యాధులకు దారి తీస్తుంది. ప్రకృతిలో లభించే కొన్ని పండ్లు తింటే కొలెస్ట్రాల్ తగ్గించడమే కాకుండా..గుండెను ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు..

మనిషి శరీరంలో లో డెన్సిటీ ప్రొటీన్ అధిక మోతాదులో ఉంటే గుండె పోటు ముప్పు పెరుగుతుంది. దీన్ని నియంత్రించాలంటే ఆహారపు అలవాట్లు మారాలి. డైట్ సరిగ్గా ఉండాలి. కొలెస్ట్రాల్ నియంత్రణలో ఉంచడం పెద్ద కష్టమేమీ కాదంటున్నారు ఆరోగ్య నిపుణులు. కొన్ని రకాల పండ్లు తినడం ద్వారా కొలెస్ట్రాల్ సమస్య నుంచి ఉపశమనం పొందవచ్చు.

కొలెస్ట్రాల్ పెరగడానికి కారణం అనారోగ్యకరమైన ఆహారం, ప్రాసెస్డ్ ఫుడ్, ఆయిలీ, ఫ్రైడ్ పదార్థాలు, షుగర్ ఫుడ్, ఫైబర్ ఫుడ్ తక్కువగా తీసుకోవడం ప్రధాన కారణాలు. దాంతోపాటు స్మోకింగ్, మద్యం సేవనం, ఎక్సర్‌సైజ్ లేకపోవడం, అధిక రక్తపాటు, డయాబెటిస్ కూడా ఇతర కారణాలుగా ఉన్నాయి. ఈ పరిస్థితుల్లో కొలెస్ట్రాల్ తగ్గించేందుకు కొన్ని రకాల పండ్లను డైట్‌లో భాగంగా చేసుకోవాలి. ముఖ్యంగా విటమిన్స్, మినరల్స్, యాంటీ ఆక్సిడెంట్స్ పుష్కలంగా ఉండే పదార్థాలు తీసుకోవాలి.

వాస్తవానికి పుల్లటి పండ్లలో విటమిన్ సి, ఫైబర్ పుష్కలంగా ఉంటాయి. ఇందులో యాంటీ ఆక్సిడెంట్లు కూడా ఉంటాయి. ఇవి హానికారకమైన ఎల్ డీఎల్‌ను తగ్గించడానికి దోహదపడతాయి. అదే సమయంలో హెల్తీ కొలెస్ట్రాల్ పెంచుతాయి. విటమిన్ సి అనేది హార్ట్ డిసీజ్, బ్లడ్ ప్రెషర్ ముప్పును తగ్గిస్తాయి.

అవకాడోలో మోనో శాచ్యురేటెడ్ , పాలీ అన్‌శాచ్యురేటెడ్ ఫ్యాట్ ఉంటుంది. ఈ రెండూ గుండెకు చాలా ప్రయోజనకరం. అవకాడో అనేది హై డెన్సిటీ ప్రొటీన్, లోడెన్సిటీ లిపోప్రొటీన్ కొలెస్ట్రాల్ లెవెల్స్‌ను బ్యాలన్స్ చేస్తుంది.

నేరేడు పండులో ఫైటోన్యూట్రియంట్స్ ఉంటాయి. ఇవి గుండె ఆరోగ్యానికి చాలా మంచివి. కొలెస్ట్రాల్ నియంత్రణలో ఉపయోగపడతాయి. నేరేడుపండ్లను ఏదో రూపంలో డైట్‌లో భాగంగా చేసుకుంటే.. శరీరంలో హెల్తీ కొలెస్ట్రాల్ పెంచుకోవచ్చు.

అరటిపండులో ఫైబర్, విటమిన్స్, మినరల్స్‌తో పాటు సుక్రోజ్, ఫ్రక్టోజ్, గ్లూకోజ్ పుష్కలంగా ఉంటుంది. అరటిపండు పొటాషియం, ఫైబర్‌లకు మంచి సోర్స్ ఫుడ్. ఫలితంగా కొలెస్ట్రాల్ , అధిక రక్తపోటు నియంత్రణలో ఉంటాయి.

కరిగే తత్వమున్న ఫైబర్ ఫుడ్స్ కొలెస్ట్రాల్ లెవెల్స్‌ను తగ్గిస్తాయి. పండ్లలో ఇటువంటి ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. ఫైబర్ ఎక్కువగా ఉండే పండ్లలో యాపిల్ కీలకమైంది.

మైదా పిండి బదులు వీటిని వాడితే చాలా మంచిది

మీరు బేకింగ్ ఐటెమ్స్ తినడానికి భయపడుతున్నారా.. వాటిని తింటే ఆరోగ్యానికి ఇబ్బందని టెన్షన్ పడుతున్నారా. ఎందుకంటే ఇందులో ఉపయోగించే మైదా వల్ల ఆరోగ్య సమస్యలు వస్తాయనుకుంటున్నారా..

అవునండి.. బాదం ఆరోగ్యానికి చాలా మంచిది రోజూ వాటిని తినమని చెబుతున్నారు నిపుణులు. వీటిని తినడం వల్ల వాటిలోని పోషకాలు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. ఇందులో లో కార్బ్స్ ఉంటాయి. ఇది బేకింగ్‌కి మంచి ఆప్షన్ అని చెప్పొచ్చు. కీటో డిస్ట్రల్‌లో వీటిని మనం ఉపయోగించొచ్చు. చాలా మంది సెలబ్రిటీలు ఇలానే చేస్తున్నారు కూడా.

కొబ్బరి.. కొబ్బరిలో ఎన్ని పోషకాలు ఉన్నాయో అందరికీ తెలుసు. కొబ్బరి పాలు చాలా మంది తీస్తుంటారు. ఆ తర్వాత మిగిలిన పదార్థాన్ని మనం మైదా బదులు వాడుకోవచ్చు. ఇది గొప్ప ఆప్షన్ అని చెప్పుకోవచ్చు.

బక్‌వీట్.. బక్వీట్.. సూపర్ మార్కెట్‌లో దొరుకుతుంది. వీటినే కుట్టు అని కూడా చాలా చోట్ల అంటారు. వీటిని పిండిలా వాడుకోవచ్చు. దీనిని రోజూ తీసుకున్నా చాలా మంచిది.

సోయా.. సోయాలో చాలా గొప్ప మూలకాలు ఉంటాయి. వీటిని రెగ్యులర్‌గా తీసుకోవడం చాలా మంచిది. ఇందులోని హెల్తీ ప్రొటీన్ మన శరీరానికి మేలు చేస్తాయి. పోషకాలతో నిండి ఉన్న ఈ పిండిని మనం కేక్స్ తయారీల్లో వాడొచ్చు.

రాగి పిండి.. రాగుల గురించి మనకు తెలియనిది కాదు. ఇందులోని గొప్ప మూలకాలన్నీ మన ఎముకల బలానికి చాలా ఉపయోగపడతాయి. ఈ పిండిని మనం కేక్స్, బిస్కెట్స్ తయారీలో వాడొచ్చు. దీని టేస్ట్ కూడా చాలా బాగుంటుంది.

క్వినోవా.. క్వినోవాని మనం రెగ్యులర్‌గా తీసుకోవాలని చెబుతారు నిపుణులు. ఎందులోని గొప్ప మూలకాలు మనం పొందాలంటే మన వంటల్లో వీటిని యాడ్స్ చేసుకోవాల్సిందే. ఈ పిండి గ్లూటెన్ ఫ్రీ అవ్వడమే కాకుండా మంచి ఆరోగ్యాన్ని కూడా ఇస్తుంది.

మైదా ఎందుకొద్దు.. పైన చెప్పిన వాటన్నింటితో పోలిస్తే, మైదా తక్కువ ధరలో అందరికీ ఈజీగా అందుతుంది. కానీ, ఈ పిండిలో ఎలాంటి హెల్త్ బెనిఫిట్స్ ఉండవు. గొప్ప పోషకాలు, ఫైబర్ అన్ని కూడా ప్రాసెసింగ్‌లోనే వెళ్ళిపోతాయి. సో.. ఈ పిండి బదులు పైన చెప్పిన హెల్తీ ఆప్షన్స్‌ని చూస్ చేసుకోవచ్చు.

ఇవి ఖాళీ కడుపుతో తీసుకుంటే.. ప్రీ డయాబెటిస్ రివర్స్

'డయాబెటిస్' ఇది తీవ్రమైన సమస్య. డయాబెటిస్ ఒక్కసారి వస్తే.. దీన్ని కంట్రోల్ ఉంచుకోవడం తప్ప పూర్తిగా నయం కాదు. డయాబెటిస్ కారణంగా తీవ్రమైన ఆరోగ్య సమస్యలు వచ్చే ప్రమాదం ఉంది. గుండె సమస్యలు, కిడ్నీ జబ్బులు, కంటి సమస్యలు, నరాల బలహీనత వంటి సమస్యలు వచ్చే అవకాశం ఉంది. అందుకే, డయాబెటిస్ వచ్చిన తర్వాత తిప్పలు పడటం కంటే.. ఇది రాకుండా జాగ్రత్తపడటం మంచిది. షుగర్ పేషెంట్స్ ముందుగా 'ప్రీ డయాబెటిక్' దశను దాటే డయాబెటిక్‌గా మారుతారు. రక్తంలో చక్కెర స్థాయిలు నిర్దేశించిన విలువల కన్నా ఎక్కువగా ఉంటే డయాబెటిస్ అంటారు. అయితే మరీ ఎక్కువగా ఉండకుండా కొంచెం బార్డర్ లైన్‌లో ఉన్నా, లేదా కొద్దిగా ఎక్కువగా ఉన్నా దాన్ని ప్రీ డయాబెటిస్ అంటారు. పరగడుపున షుగర్ టెస్టు చేయించుకుంటే ఆ లెవల్ 80 నుంచి 110 మధ్య రావాలి. కానీ 111 నుంచి 120 వరకు వస్తే దాన్ని డయాబెటిస్ అని అనరు. షుగర్ లెవల్ బార్డర్‌లో ప్రీ డయాబెటిస్ అంటారు. అదే చాలా ఎక్కువగా వస్తే దాన్ని డయాబెటిస్ అంటారు. ఈ స్టేజిలో చాలా జాగ్రత్తగా ఉండాలి. నిర్లక్ష్యం చేస్తే అది డయాబెటిస్‌కు దారి తీసే అవకాశం ఉంటుంది. చైనా ఆరోగ్య సంస్థ FHS నివేదిక ప్రకారం, ఆకలిగా ఉన్నప్పుడు.. రక్తంలో గ్లూకోజ్ 5.6-6.9 mmol/L ఉంటే, తిన్న రెండు గంటల తర్వాత రక్తంలో గ్లూకోజ్ 7.8-11.0 mmol/L ఉంటే ప్రీ డయాబెటిస్ స్టేజ్‌లో ఉన్నారని అర్థం. ఈ స్టేజ్‌లో మంచి ఆహార అలవాట్లు లేకపోయినా, వ్యాయామం చేయకపోయినా.. రాబోయే పదేళ్లలో టైప్ 2 డయాబెటిస్ వచ్చే ప్రమాదం ఉందని FHS స్పష్టం హెచ్చరించింది.

ఆయుర్వేదంలోని ఔషధాలు ప్రీ-డయాబెటిస్‌ను రివర్స్ చేయడానికి సహాయపడతాయని ఆయుర్వేద వైద్యురాలు దీక్షా భావ్‌సార్ అన్నారు. ఇవి రక్తంలో చక్కెర స్థాయిని కంట్రోల్‌లో ఉంచి, ప్రీ-డయాబెటిస్‌ను రివర్స్ చేస్తాయని తెలిపారు.

మెంతులు ఆరోగ్యానికి చాలా మేలు చేస్తాయి. మెంతుల్లో ఫోలిక్ యాసిడ్, రైబోఫ్లావిన్, రాగి, పొటాషియం, క్యాల్షియం, ఐరన్, మాంగనీసుతో పాటు ఎ, బి6, సి, కె విటమిన్లన్నీ వంటి పోషకాలెన్నో ఉంటాయి. గ్లూకోజు మోతాదులు తగ్గటానికి మెంతులు ఉపయోగపడతాయని భారతీయ వైద్య పరిశోధన మండలి నివేదిక పేర్కొంటోంది. మెంతులలో నీటిలో కరిగే ఫైబర్ మెండుగా ఉంటుంది. మెంతుల్లో 4-హైడ్రాక్సీసల్ఫూరిన్ అనే అమైనో ఆల్కనాయిక్ యాసిడ్ ఇన్సులిన్ ఉత్పత్తిని పెంచటంతో పాటు కణాలు ఇన్సులిన్‌ను స్వీకరించే చేలా చూస్తుంది. మెంతులు రోజూ తీసుకుంటే కొలెస్ట్రాల్ ట్రైగ్లిజరైడ్‌లు కూడా తగ్గుతాయి. ప్రీ-డయాబెటిస్ ఉంటే రాత్రిపూట మెంతులను నానబెట్టి తెల్లారి వాటిని వడగట్టి, నీళ్లు తాగొచ్చు. లేకపోతే వేడి నీటిలో 10 నిమిషాల సేపు మెంతులను వేసి మూతపెట్టి, తర్వాత వడగట్టి తాగొచ్చు. కావాలంటే మెంతులతో టీ కూడా కాచుకొని తీసుకోవచ్చు.

మిరియాలు.. ప్రపంచవ్యాప్తంగా వాడే ముఖ్యమైన మసాలా దినుసుల్లో మిరియాలది కీలక పాత్ర. ఇది వంటకాలకు ఘాటైన రుచిని ఇస్తుంది. మిరియాలు ఇన్సులిన్ అసహనం, రక్తంలో చక్కెర స్థాయిని తగ్గించడంలో సహాయపడతాయి. మిరియాల్లో యాంటీబ్యాక్టీరియల్ గుణాలు అధికంగా ఉంటాయి. మిరియాలలో ఉండే 'పైపెరిన్' రక్తంలో చక్కర స్థాయిలను కంట్రోల్ ఉంచుతాయి.శరీరంలోని ఫ్రీ ర్యాడికల్స్‌ను పైపెరైన్ నిర్వీర్యం చేస్తుంది. ఫ్రీ ర్యాడికల్స్ కారణంగానూ డయాబెటిస్ వచ్చే అవకాశం ఉంది. ప్రీ-డయాబెటిస్ ఉంటే ఒక నల్ల మిరియం పొడి చేసి, చిటికెడు పసుపులో కలిపి ఉదయం ఖాళీ కడుపుతో తీసుకుంటే మంచిది. ఈ పొడిని పాలల్లో వేసి తీసుకున్నా మేలు జరుగుతుంది.

దాల్చిన చెక్క.. దాల్చిన చెక్కను మాంసాహార వంటల్లో రుచికి, సువాసనకు కచ్చితంగా వాడుతూ ఉంటారు. ఇది ఇన్సులిన్ అసహనాన్ని తగ్గిస్తుంది, భోజనం తర్వాత రక్తంలో చక్కెర స్పైకెలను తగ్గించడంలో సహాయపడుతుంది. దీంట్లో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇందులోని హైడ్రాక్సీసినమాల్డిహైడ్ అనే కాంపౌండ్ రక్తంలోని హానికారక కొవ్వులు తగ్గిస్తుంది. దాల్చిన చెక్క శరీరంలోని చెడు కొవ్వులు క్రమంగా తగ్గించి, మంచి కొవ్వుల స్థాయిని పెంచుతుంది. అదనపు కొవ్వు మరియు కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో కూడా ఇది చాలా ఉపయోగకరంగా ఉంటుంది. ఒక పాత్రలో కప్పు నీరు తీసుకుని దాన్ని మరిగించాలి. మరుగుతున్న నీటిలో రెండు చిన్న దాల్చిన చెక్క ముక్కల్ని వేసి మళ్లీ మరిగించాలి. కాసేపటి తర్వాత స్టవ్ ఆఫ్ చేసి ఈ మిశ్రమాన్ని వడకట్టాలి. ఇలా తయారుచేసిన మిశ్రమాన్ని రోజూ పరగడుపున తీసుకుంటే మంచిది.

పసుపు, ఉసిరి.. పసుపు, ఉసిరి కాంబినేషన్ ప్రీ-డయాబెటిస్ త్వరగా రివర్స్ చేయడానికి సమర్థవంతంగా పని చేస్తుంది. ఆయుర్వేద వైద్యులు ఎక్కువగా ఈ కాంబినేషన్ సూచిస్తారు. ఇది చక్కెర స్థాయిని సమతుల్యం. ఈ కాంబినేషన్ శరీరంలోని అదనపు కఫాన్ని తగ్గిస్తుంది, రోగనిరోధక శక్తి పెరుగుతుంది. ప్రీ-డయాబెటిస్ స్టేజ్‌లో ఉంటే.. ఉసిరి పొడిలో సమాన పరిమాణంలో పసుపు కలపి, ఖాళీ కడుపుతో 1 టీస్పూన్ తీసుకోండి. ఈ పొడి రక్తంలో చక్కెర స్థాయిని తగ్గిస్తుంది.

నాన్న సంతోషం..

వర్ణించలేని ప్రేమది..
వివరించలేని సంతోషమది
చిన్ని అడుగులు
పడకుండానే.. చిలక పలుకులు
రాకుండానే..
మురిసిపోతూ
లోలోపలే సంబరపడిపోతూ
తెలిపోతూ
తననే మర్చిపోతూ
వాహ్ ఆ తండ్రి సంతోషం
వేసవిలో వసంతంలా..
కోటి దీపాల వెలుగులా...

గగన వీధిల్లో తారేదో
ఒడిలో పడినట్లు
చిటారు కొమ్మనున్న
కోకిల వచ్చి పాడినట్లు
అచ్చు దేవ కన్యే.. అచ్చం
బాపు బొమ్మే.. ఎత్తైనుకుంటూ
నిండు చంద్రుడిలా మెరిసిపోతూ
వాహ్ ఆ తండ్రి సంతోషం
అంతలా లేనేలేదు
ఇదివరకెప్పుడూ
వాహ్ ఇంతలా చూడలేదు
ఎవరు ఎప్పుడు...

పెద్దింటి శ్రావ్య
శృంగవరపుకోట
9553331500

పదమై నర్తిస్తూ..

పల్లవి రాస్తున్నాను
పదమై నర్తిస్తూ
అలసినఘడియలపై
అనుభూతులు గుప్పిస్తూ
అనంతమైన అస్వీక్రా విహంగాలు
హృదయగవాక్షం తెరుచుకుని
రివ్వున ఎగిరిపోతూనే వున్నాయి
వారించగలేని ప్రేక్షకపాత్ర
చేతలుడిగి చూస్తుంది
నిన్నని మోస్తున్నానని
కనికరించదుగా కాలం
కదిలిపోతూనే వుంటుంది
భారమైన కనురెప్పలు విప్పారేలావు
వేకువ చిక్కిలిపై చిక్కిన గురుతుల్లా
వెన్నెలచేసిన సంతకాలు
అవధులిస్తని పరవశానికి ప్రతీకలై
నిన్న తళుకులిలిన స్వప్నాలు
ఆఘ్రాణించకనే
అంతర్గనమవుతుంటే
అవలోకనం చేసుకొనే
ప్రయత్నంలో
అలా అంతరంగంలో పాదిగిన
అనుభూతులను ఆర్తిగా
గుమ్మరించాను
అక్షరనక్షత్రాలై కాగితాన్ని
కవనంతో అలంకరించాయి
కాలం కరిగిపోయింది
అక్షరాలా అక్షణం మాత్రం
చెక్కుచెదరక నిలిచిపోయింది
అందుకే అక్షరాలంటే
అంతటి ఆసురక్తి
నేను రాసుకొనే అక్షరాలు
ఎన్నో అంతర్మథనాలకు
అనులేపనాలు
ఆశలకు ఆలంబనగా నిలిచే
నా అక్షరాలలో నేను
ఆకాశమంత
నిజానికి ఇదంతా
నా చుట్టూరా ప్రపంచం
నేను మాత్రం తలపులతో
తక్షణమే ప్రపంచాన్ని చుట్టేస్తూ
నిరంతర విహారిని.

సాలిపల్లి మంగామణి (శ్రీమణి)

ఎందుకంటావు ఈ అలవోకలు
అర్థంగాని ఆ క్రీగంట చూపులు
దాచుకునే ముసిముసి నవ్వులు
ఎదుటపడి మాటలాడలేనప్పుడు!
క్షణకాలపు నీ జ్ఞాపకాన్ని మరవడం
ఒక యుగం పైగా పడుతుంది నాకు
అల్లుకున్న భావాల పరంపరలో
పడి
మనసు అలా కొట్టుకుపోతూ ఉంటే!

లెక్కల్లో రాసుకోండి

అతడికి అస్తమయం లేదు
అక్షరాల శబ్దంలో
నిశ్శబ్దంగా పలకరిస్తూ..
నిత్యం కవిత్వంగా ఉదయిస్తూ...
-డా. కె.జి. వేణు, విశాఖపట్నం

శబ్ద శక్తి

భూమికి శబ్దం ఉంది.
భూకంపంతో బీటలు
వారిస్తుంది.
గాలికి శబ్దం ఉంది.
తుఫానుతో పెళ్లగిస్తుంది.
అగ్నికి శబ్దం ఉంది.
కార్చిచ్చు తో దహిస్తుంది.
నీటికి శబ్దం ఉంది.
సునామీతో విరుచుకు పడుతుంది.
గగనానికి శబ్దం ఉంది.
పిడుగులతో చీల్చేస్తుంది.
సమతౌల్యం కోసం
సర్దుబాటు కోసం
పంచభూతాలు
నిరంతరం చలిస్తూనే ఉంటాయి
శబ్దం చేస్తూనే వుంటాయి
ప్రశాంతతా , ,ప్రకోపం
రెండింటినీ ప్రదర్శిస్తూనే
ఉంటాయి
పంచభూతాల సమ్మిలితమే నీవు!
నీలోనూ శబ్దం ఉంది ,
నిశ్శబ్దం ఉంది
అణచి వేసావో
గుండె బద్దలై ఉనికినే
కోల్పోతావు !
వ్యర్థమైపోతావ్
సమతౌల్యం కోసం
సర్దుబాటు కోసం
శబ్దిస్తూనే వుండు
నిశ్శబ్దిస్తూనే వుండు !

పి. లక్ష్మణ్ రావ్
అసిస్టెంట్ రిజిస్ట్రార్ (సహకార శాఖ)
విజయనగరం
9441215989

రాశీ రంగులో మునిగితేలి రాలిపోయిన నోటువి

రారమ్మని ఒక్కరైనా దరి
తీయని రాజసాల తడసిపోయిన
నోటువి.

పుట్టినప్పుడే పొరులందరు
ఇనడించిన నోటువి

వేయి నోటు ను మింగి
రెడింతల విలువ కొలువబోయిన
నోటువి.

సైజు చిన్నది రంగు రంజని
బూటకాల రాణివి
జేబులో నిను నిలువనీయని
చలాకీ చేష్టల తేలిపోయిన
నోటువి.

పెద్దవిలువని గౌరవించక
రంగు వెలవెల హంగు విలవిల
రద్దయిన గుంపుల చేర
బోయిన నోటువి

'స్వాతి' వెయ్యి నోటును
రద్దుచేయగ అవతరించిన కొత్త నోటది.
చేదు నిజమది
మోదు చిగుర్చగ
మాసిపోయిన నోటువి.

నీ తలపుల సందోహమే

మందానిలమును స్పృశించిన
అరవిరిసిన మందారంలా
నీ మందస్మితమున మైమరచి
మనోజ్ఞమాయెనుజ
నామానసతీరం
ఆ తూరుపు రాగం మీటిన
సిందూరంలా
నీ పిట్టూరుపు రాగం మాటున
మంత్రముగ్ధనైతి
నా ఊహల తావులన్నీ
నీ నులివెచ్చని ఊసిరులై
మూసిపున్న నా కనురెప్పలపై
మధురమాయె కదా
నీ అధరసంతకం
విరుల పరిమళాలు సైతం
వెదజల్లగ వెరచెనేమో..
ఎదరుల్లను నీ తలపుల
సుమగంధాలకు తాళలేక,
వివశనైతి ప్రభూ నీ ఎదవాకిట
విరహగీతి పాడుతూ
మదనమైతి ప్రియసఖుడా
మాటరాక మధువనిలో
నీ మధురోహల పరమౌతూ
సందేహం లేదు ప్రియా
ఇది నీతలపుల సందోహం
ఈ సఖి మోహం సాంతం
సమ్మోహన మురళీ...
సదా నీ పాదాక్రాంతం.

నువ్వెళ్లిపోయాకే అనుకుంటాను

నింగిలో నీలిమబ్బు మాయమైంది
ఆహ్లాదం అంధకారబంధురమైంది
ఆనందం అవిరిగా మారిపోయింది!
నువ్వలా చెప్పకనే వెళ్ళిపోయాకే
తారకల తళుకుబెళుకులు తగ్గాయి
వెలుగు మసకబారుతున్నట్టు ఉంది
కిలకిలారావాలు మూగనోము పట్టాయి!

ఈ మరుమల్లెల ముచ్చటలు

మౌనంగా ఉన్న నీకెరుకో
ఎడబాటు ఎదమాటులా మారి
ఎవరికి అందని లోతైన భావం
నీకు అందితే ఎంత
ఆనందమో!
అనుకున్నప్పుడల్లా రాలేనని
నిన్ను అనలు కలవలేనని
తెలిసి కూడా మౌనమేంటో
నిశ్శబ్దపు కారాగారమెందుకో!

సాలిపల్లి మంగామణి (శ్రీమణి)

తొలిరాత్రి పత్రాలు
మీదపడ్డ అక్షింతలు
బియ్యపు గింజలు కాదు
బంధానికి అడికార పత్రాలు
పెదాలమీద చిరునవ్వు
తొలిరాత్రికి తలుపులు తెరుస్తూ..
శబ్దం ఉదయిస్తూ..

ఆ.వె

విలువ మనిషిదెపుడు వీడగానె
తెలియు
గడిచినపుడె తెలియు కాల
మహిమ
వెలుకట్టలేనివిలువవాటిదిగాన
చిత్త మందు నిలువు చెరిమి తోడ

మీ శ్రేయోభిలాషి
కొప్పర్తికోట వెంకట
సత్యనారాయణ మూర్తి

ఇలా...?

ఏం చేస్తున్నావంటే
ఏమని చెప్పను?
రూపుకట్టిన
కొంచెం భావాల గింజలను
అక్షర నాట్లుగా మలిచి
దమ్ము పట్టిన కాగితంపై
నాటుతున్నాను !

ఎక్కడికెళుతున్నావంటే
ఏమని చెప్పను ?

విశాఖ సముద్ర తీరంలో
తరంగాల సోయగాలను
కలం గుండెల్లో నింపి
కవితా శిల్పం కోసం
వెతుకుతున్నాను !

ఎక్కడున్నావంటే
ఏమని చెప్పను ?

జ్ఞానచక్షువుల గుమ్మం దగ్గర
కవి సమయం ఎగిరిపోకుండా
కలం రెక్కలు అడ్డుపెట్టి
తిష్టవేసి కూర్చున్నాను !

ఎలా వున్నావంటే
ఏమని చెప్పను ?

హృదయం గుప్పిట్లో
మూసివున్న ఆత్మకథ పేజీలను
ఆత్రంగా తెరుస్తూ
రోజుకొక్కటి చొప్పున
చదువుకున్నాను !

సరేనా...?!

పి.లక్ష్మణ్ రావ్
అసిస్టెంట్ రిజిస్ట్రార్
సహకార శాఖ
విజయనగరం

కవిత్వ స్పర్శ

శేఖరమంత్రి ప్రభాకర్, విశాఖ
మాటే ఊడలేని
లోతుల్లోకి
కవిత్వ స్పర్శ
అందుకోవాలి

మనిషి మనిషికీ
చెప్పుకోలేని
వేదనలు
అంతరంగతరంగాల్లో
సుడులు తిరుగుతున్నాయి

కలలు కనే
కవి కన్నులు
అనంతానందస్వప్నాలు
మనిషికోసం
నిజం చేస్తాయి

ఈ క్షణాన
ఎద స్పృతుల్లో
వెయిరాగాల
నిశ్శబ్ద సంగీతం
పల్లవి అందుకుంటుంది
జాలిలేని
అనుభవాల చేతుల్లో
చితికిన బడుగు
బ్రతుకుల ఉన్నతికై
గళమెత్తుదాం,
కలం పడదాం.

'సిరి' లేని 'వెన్నెల'..!

మానాపురం రాజా చంద్రశేఖర్

అరే...
పాటకి మారణమా!
పల్లవి చరణాలతో
కరచాలనం చేస్తుంటే
ఆ కవి గొంతు
ఎలా మూగబోతుంది?
దేహం భౌతికంగా దూరమైనా
పాట చిరంజీవి కదా!
వెన్నెలతో మొదలుపెట్టిన
'సిరివెన్నెల' పదాల పరవళ్ళు..
'బిరా అమ్మకు చెల్ల'నేసినివా
'విధాత తలవున ప్రభవించె'నా
'సిగ్గులేని సమాజాన్ని నిగ్గదీసే'నా
'అందెల రవమిది పదములదా' అన్నా
'చక్రధర్తికి పీఠి బిచ్చగత్తెకి'
సామ్యం తెలిపినా
'ఎప్పుడూ ఒప్పుకోవద్దురా
ఓటమి' అని నినదించినా
'అనగనగా ఆకాశం వుంద'ని
వర్ణించినా 'నమ్మకు నమ్మకు ఈ
రేయి'నంటూ ఆపనమ్మకాన్ని
కూడగట్టినా 'ఆకాశంలో ఆశల
హరివిల్లు'ని ఆశాజనకమై మెరిసినా
'ఏ శ్వాసలో చేరితే గాలి
గాంధర్వమౌతున్నదో' అని పదమర్థి
చెప్పినా 'జగమంత కుటుంబం
నాది'ని విశ్వమానవ ఏకత్వాన్ని
ప్రతిబింబించినా ఆ కలం మూపు
ఎప్పటికీ కాలం కంఠంపైనే!
ఆ గళం నిట్టూర్పు
కోటి స్వరాల జీవన తాత్త్విక
రాగ ప్రవాహంపైనే!
ఇలా ఎన్నున్నా...
'సిరి'లేని ఈ 'వెన్నెల'
'సీతా రామశాస్త్రి' లోకంలో
పాట గొంతుకు పదాలు కరువై
అచ్చ తెలుగు
గ్రాంథిక భాష శ్వాసలేక
శ్రోతల ప్రపంచం మూగబోయింది!
(సీతారామశాస్త్రి జయంతి సందర్భంగా..!)

నిదుర లేవరా,.....!

కార్మికుడనేవాడు ఉదయించే
సూర్యుని కన్నా, కళ్ళకు
కనిపించే నాయకుడుని చూస్తే
చాలు ఉషోదయమనుకున్న రోజులు
కాలి నడకన పోతే పలకరింపులూ
కాలొమ్కే కార్మికులు
చేతికిచ్చే కాగితపు చిట్టాలో
సమస్యలను సున్నితంగా స్వీకరించి
సమాధాన పరచిన రోజులు
ఒకప్పటి నాయకుల
గుణాలు మంచి లక్షణాలతో
చూసిన విలువలు
ఈ రోజుల్లో నాయకులంటే
చూస్తే చాలు
దూరం..... దూరం గా
జరుగుతున్న కార్మికులు
కడం తొక్కి కదలి రమ్మంటే
కారు హుషారు లేనిదే
కదలకుండా కాలు మోపని
కార్మిక నాయకులు సభా
మర్యాదలో పూల తొట్టె
చేతికందించక పోతే పది మందిలో
పంచుకోలేకపోతున్న వేదికలు
మధ్యలో ఆగిపోయే వేడుకలు
శాలువాలు కప్పి సన్మానం
చెయ్యకుండా ఒదిలేస్తే కన్నెర్ర చేసే
కార్మిక నాయకులు సభానంతరం
సాయం సమయంలో విదేశ
మందు విందు
భోజనాలతో చుక్కా చిందులుం
టేనే గాని గాని కరుణించని
నాయకులు నాయకుడొక్కడే
నలుగురు చేరితేనె నాయకత్వం.
ఆ నలుగురికి దిశా దశ చూపే
నాయకులు రావాలంటే
లక్ష్యం లక్ష్యాలు మారాలి
ఎర్ర జెండా వాడు ముందుకు
పోతున్నాడంటే
రంగు రంగుల వాడు ఎజెండాలో
రాజకీయంతో రాళ్లు విసిరేతేనె
నాయకుడనె విష సంస్కృతిలో
మునుగుతున్న అధినాయకులు
అందాలన్నీ ముందు పరుసలో
ఉంటేనే ఉద్దేశించి ఉపన్యాసం
అందులో అంగడత్తె అందించే
చెయ్య తాకితే తనవు తీర్చుకునే
కార్మిక నాయకులు కూడ
ముందుకు పరుగులు
చదువుకున్న వాడు చందా
ఇవ్వడానికి ఇష్ట పడడు
చదువులేని వాడిని
చిత్రహింసలతో హుండీలలో
నింపుకుంటున్న చిల్లర కానులు
కార్మికులలో కూడ ఎగిసి పడే
కుల విభజనలు... విజేతలు
కులాల మద్యత్తులో గెలిచే నాయకత్వం
ఒకే కులం ఒకే లక్ష్యం.....
కార్మికుల సంకేమమనే
సంకల్పంతో ముందుకు రావాలి
కార్మికుల ఐక్యత పర్విల్లాలి.....
నిదుర లేవరా ఓ కార్మికుడా
కార్మికుల నాయకుడా.....???
ఒక భావనకు మరో ఆలోచన

కొలిచిన రామ జగన్నాథ్
విశాఖపట్నం
8978082143

ప్రభుత్వ ఆఫీసు సెల్లార్‌లో 2.31కోట్ల నగదు.. కేజీ బంగారం

జైపుర్: దేశంలో చలామణిలో ఉన్న రూ.2000 నోటును ఉపసంహరిస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వం కీలక ప్రకటన చేసిన వేళ.. రాజస్థాన్‌లోని ఓ ప్రభుత్వ కార్యాలయంలో పెద్ద ఎత్తున నోట్ల కట్టలు బయటపడటం కలకలం రేపుతోంది. రాష్ట్ర రాజధాని జైపుర్‌లోని యోజనా భవన్ బేస్‌మెంట్‌లో లెక్కల్లోకి రాని రూ.2.31 కోట్ల నగదు, కిలో బంగారాన్ని అధికారులు గుర్తించారు. సెల్లార్‌లోని తాళం వేసిన ఓ అల్మారాలో ఈ సొమ్ము బయటపడింది.

ఈ యోజనా భవన్‌లో ఐటీ విభాగం, జన్ ఆధార్ వంటి ఆఫీసులున్నాయి. ఈ భవనం బేస్‌మెంట్‌లో కొన్ని అల్మారాలు ఉండగా.. వాటిని చాలా నెలలుగా ఉపయోగించడం లేదు. దీంతో తాళాలు వేసి ఉంచారు. శుక్రవారం ఏదో అవసరం నిమిత్తం ఈ అల్మారాలను తెరవగా అందులో ఒక ట్రాలీ సూట్‌కేస్ కన్పించింది. ఆ సూట్‌కేసును తెరిచి చూడగా పెద్ద మొత్తంలో డబ్బులు, బంగారం ఉన్నాయి. దీంతో ఐటీ డిపార్ట్‌మెంట్ (%×ం ణవజ్ఞ%) అదనపు డైరెక్టర్ మహేశ్ గుప్తా వెంటనే పోలీసులకు సమాచారమిచ్చారు. వెంటనే అక్కడకు చేరుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఆ సూట్‌కేసులో మొత్తం రూ. 2.31 కోట్ల విలువైన రూ.2వేలు, రూ.500 నోట్లను గుర్తించారు. దీంతో పాటు కిలో బంగారు బిస్కెట్లు ఉన్నట్లు తెలిపారు.

ఈ ఘటన గురించి తెలి యగానే రాష్ట్ర ముఖ్య మంత్రి అశోక్ గెహ్లాట్‌కు అధికారులు సమాచార మిచ్చారు. మరోవైపు రాష్ట్ర చీఫ్ సెక్రటరీ, డీజీపీ, జైపుర్ కమిషనర్ హుటాహుటిన నిన్న అర్ధరాత్రి మీడియా సమావేశం నిర్వహించారు. "డబ్బు, బంగారంతో పాటు కొన్ని ఫైళ్లు కూడా అందులో ఉన్నాయి. వాటిని డిజిటలైజ్ చేశాం. తాళాలు వేసిన మరో రెండు కప్‌బోర్డులను కూడా తెరిచాం. ఈ బేస్‌మెంట్‌ను ఎక్కువగా ఆధార్ విభాగం సిబ్బంది వినియోగిస్తుంటారు. దీంతో ఏడుగురు సిబ్బందిని అదుపులోకి తీసుకుని ప్రశ్నిస్తున్నాం. సీసీటీవీ ఫుజేటను కూడా పరిశీలిస్తున్నాం. డబ్బు ఎవరిది? ఎక్కడి నుంచి వచ్చింది? అన్నది త్వరలోనే బయటపెడతాం" అని జైపుర్ పోలీసు కమిషనర్ ఆనంద్ శ్రీవాస్తవ తెలిపారు.

కాగా.. ఈ ఘటన నేపథ్యంలో అశోక్ గెహ్లాట్ సర్కారుపై ప్రతిపక్ష భాజపా తీవ్ర విమర్శలు గుప్పిస్తోంది. "ప్రభుత్వ కార్యాలయం బేస్‌మెంట్‌లో పెద్ద ఎత్తున డబ్బు, బంగారం బయటపడింది. అవినీతిపరులను ప్రభుత్వం రక్షిస్తోందని చెప్పడానికి ఇంతకంటే నిదర్శనం ఏముంటుంది?" అని శాసనసభలో ప్రతిపక్ష నేత రాజేంద్ర రాథోడ్ ట్వీట్‌లో దుయ్యబట్టారు. దీనికి సీఎం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

వైఎస్ అవినాష్ సీబీఐ విచారణలో కీలక మలుపు..!

కడప ఎంపీ వైఎస్ అవినాష్ విచారణ వ్యవహారం కొత్త మలుపు తీసుకుంది. వివేకా హత్య కేసులో ఇప్పటికే సీబీఐ ఆరు సార్లు అవినాష్ ను విచారించింది. ఈ నెల 16న విచారణకు రావాలని నోటీసులు ఇచ్చింది. కానీ, తనకు ముందుకు నిర్ణయించిన కార్యక్రమాలతో హాజరు కాలేనని ఎంపీ చెప్పారు. దీంతో 19న విచారణకు రావాలంటూ మరోసారి సూచించింది. తన తల్లి అనారోగ్యంతో అవినాష్ మరోసారి మినహాయింపు కోరారు. దీంతో, ఇప్పుడు సీబీఐ కీలక నిర్ణయం తీసుకుంది.

ట్విస్టుల మీద ట్విస్టులు : వైఎస్ వివేకా కేసు విచారణలో ట్విస్టుల మీద ట్విస్టులు చోట చేసుకుంటున్నాయి. వారం రోజుల వ్యవధిలో రెండు సార్లు విచారణకు నోటీ సులు అందుకున్న అవినాష్ రెడ్డి, రెండు సార్లు హాజరు కాలేదు. దీంతో, ఇప్పుడు సీబీఐ మరోసారి నోటీసులు జారీ చేసింది. ఈ నెల 22న హైదరాబాద్ లోని తమ కార్యాల యంలో విచారణకు రావాలంటూ తాజాగా మరోసారి నోటీసులు జారీ చేసింది. సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు జూన్ నెలాఖరులోగా సీబీఐ వివేకా హత్య కేసు విచారణ పూర్తి చేయాల్సి ఉంది. ఇదే సమయంలో అవినాష్ దాదాపు గత నెల రోజులుగా ముందస్తు బెయిల్ కోసం న్యాయస్థానంలో పోరాటం చేస్తున్నారు. కర్నులు వేసిన పిటిషన్ పై ఆటు న్యాయపరంగా అవినాష్ తీసుకొనే నిర్ణయాలు..ఇటు విచారణకు సంబంధించి ఏం చేస్తారు.. విచారణకు వస్తే జరిగే పరిణామాలు ఏంటనే ఉత్కంఠ కొనసాగుతోంది.

శాశ్వత భవన నిర్మాణ పనులు వేగవంతం చేయండి



కాకినాడ, (విశాఖ సమాచారమ్): ప్రభుత్వ శాశ్వత భవన నిర్మాణ పనులు వేగవంతం చేసి నిర్దేశించిన గడువు లోపు పూర్తి చేయాలని జిల్లా కలెక్టరు డా.కృతికాశుక్లా అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ లో గ్రామ/వార్డు సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, వైఎస్సార్ హెల్త్ క్లినిక్ భవనాల నిర్మాణ పనులు పురోగతిపై జిల్లా కలెక్టరు కృతికా శుక్లా,జిల్లా పరిషత్, డ్వామా, పంచాయతీ, వైద్య ఆరోగ్యం, మైన్స్, పంచాయతీరాజ్ తదితర శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కృతికా శుక్లా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ప్రభుత్వ ప్రాధాన్యత భవన నిర్మాణ పనులలో పురోగతి కనబరచాలన్నారు. వివిధ శాఖల అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి క్షేత్రస్థాయి సిబ్బందితో సమన్వయం చేసుకుని పని చేయాలని కలెక్టరు సూచించారు. మంజూరు చేసిన ప్రతి భవన నిర్మాణం వెంటనే మొదలుపెట్టాలని, నిర్మాణ పనులకు వాతావరణం అనుకూలంగా ఉన్న నేపథ్యంలో నిర్దేశించిన లక్ష్యానికి అనుగుణంగా గ్రామ/వార్డు సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాల, వైఎస్సార్ హెల్త్ క్లినిక్ భవనాల పనులను వేగవంతం చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సమావేశంలో జిల్లా పరిషత్ సీఈఓ ఎన్.వీ.వీ. సత్యనారాయణ, డ్వామా పీడీ ఎం.వెంకటలక్ష్మి, డీపీవో ఆర్ ఎళ్ళర్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా ఆర్.రమేష్, మైన్స్ డీడీ మైన్స్ ఈ.నరసింహా రెడ్డి, పంచాయతీరాజ్ సూపరింటెండెంట్ ఇంజనీర్ ఎం. శ్రీనివాసు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

తెలుగులో ఉన్న తిరకాసు

కరెంటు పోయి విసుగ్గా బాల్కనీలో కూర్చుని ఉన్న భార్యను చూసి అప్పుడే ఇంటికి వచ్చిన భర్త అక్కడేం చేస్తున్నావు అని అడిగాడు..

..... దానికి ఆమె .....

" ఆలి పోయిన వాని ఆలిని వెతక బోయిన వాని తల్లి మగని కోసం కుచున్నా అంది."

అర్థం కాక అయోమయంలో ఉన్న భర్తతో భార్య ఈవిధంగా చెప్పింది ఏమిటంటే.. " ఆలి పోయిన వాడలి "శ్రీరామ చంద్రుడు",

" వెతక బోయిన వాడు "హనుమంతుడు"

" అతని తల్లి అంజనాదేవి,

" ఆమె మొగుడు ?? వాయుదేవుడు..

అంటే "గాలి" కోసం, బాల్కనీలో కూచున్నా అని "విసనకర్ర"తో వీసురుతూ చెప్పింది "భార్యామణి"...

తెలుగులో ఉన్న తిరకాసు మరే భాషలోనూ లేదంటే నమ్మండి మరి, ఏమంటారు?!

ఆదర్శంగా అమలౌతున్న వాలంటీర్ వ్యవస్థ

కాకినాడ, (విశాఖ సమాచారమ్): ప్రజల చేత ప్రజల కొరకు పాలన అనే ప్రజాస్వామ్య భావనకు రాష్ట్రంలో ఆదర్శంగా అమలౌతున్న వాలంటీర్ వ్యవస్థే నిజమైన ప్రతీకని కాకినాడ పార్లమెంట్ సభ్యులు వంగా గీత తెలియజేశారు.

స్థానిక రంగరాయ వైద్య కళాశాల ఆడిటోరియంలో జిల్లా స్థాయి వలంటీర్లకు వందనం-2023 కార్యక్రమాన్ని జిల్లా పరిషత్, మున్సిపల్ పరిపాలన శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాకినాడ ఎంపీ వంగా గీత, జిల్లా కలెక్టర్ డా.కృతికా శుక్లా, కాకినాడ సిటీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి, కాకినాడ రూరల్ ఎమ్మెల్యే కురసాల కన్నబాబు అతిథులుగా హాజరై జిల్లాలో విశిష్ట సేవలు అందించి సేవా వజ్ర, సేవా రత్న, సేవా మిత్ర అవార్డు అందుకున్న 11,273 మంది వార్డు, గ్రామ వలంటీర్లకు 11 కోట్ల 50 లక్షల 30 వేల రూపాయల అవార్డు చెక్కును అందజేసి అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో అతిథులు తొలుత జ్యోతి ప్రజ్వలన చేసి, విజయవాడలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి వలంటీర్ల వందనం కార్యక్రమంలో ముఖ్యమంత్రి వలంటీర్లను ఉద్దేశించి చేసిన ప్రసంగాన్ని సభికులతో కలిసి ప్రత్యక్ష ప్రసారం ద్వారా వీక్షించారు.

ఈ సందర్భంగా ముఖ్య అతిథి కాకినాడ ఎంపీ వంగా గీత మాట్లాడుతూ దేశంలో వినూత్నంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన వలంటీర్ వ్యవస్థ పేద ప్రజలకు ప్రభుత్వం పైన, అధికార యంత్రాంగం పైన నిండు విశ్వాసం, భరోసా కల్పించిందన్నారు. తమ సేవ, అంకిత భావాలతో ఈ వ్యవస్థను విజయవంతమైన ఆదర్శ వ్యవస్థగా నిలిపిన వలంటీర్లందరికీ ఎంపీ ధన్యవాదాలు తెలియజేశారు. తమ పరిధిలోని ప్రతి కుటుంబంతో ఆత్మీయత, ఆప్యాయతలను పంచుకుంటూ ప్రతి వలంటీర్లు వారి కుటుంబ సభ్యుల్లో ఒకరిగా మమేకమైక పోయారని కొనియాడారు. కరోనా, ప్రకృతి విపత్తులు ఎదురైనప్పుడు వలంటీర్లు నిస్వార్థంగా, ధైర్యసాహసాలతో ప్రజలకు సేవలు అందించి అండగా నిలిచారని, తమ గురించి అవహేళనగా మాట్లాడి వారందరికీ సరైన సమాధానం చెప్పారన్నారు. ప్రజా సంక్షేమం ధ్యేయంగా ఏర్పాటైన వలంటీర్ వ్యవస్థను సుస్థిరంగా నిలువలసిన భాధ్యతను కూడా వలంటీర్లే చేపట్టాలని కోరారు. వలంటీర్లుగా సేవలు అందిస్తున్న యువతకు సామాజిక పరిస్థితులపై మంచి అవగాహన పెంపొంది, వారి బంగారు భవితకు బాటలు వేస్తుందన్నారు.

జిల్లా కలెక్టర్ డా.కృతికా శుక్లా మాట్లాడుతూ గడచిన 3 సంవత్సరాలుగా ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా వలంటీర్లు అందిస్తున్న సేవలు అపురూపమైనవన్నారు. ప్రజలకు చేరువలో పాలన ఫలాలు అందించాలనే లక్ష్యాన్ని వలంటీర్ వ్యవస్థ సాకారం చేస్తోందని, కుల,మత,రాజకీయ విపత్తులకు తావు లేకుండా, అవినీతి రహితంగా, పారదర్శకమైన రీతిలో సంక్షేమ కార్యక్రమాలు అర్హులైన వారందరికి ఇంటి వద్దే అందించేందుకు దోహదమౌతోందని తెలిపారు. వికేంద్రీకరణ ద్వారా గ్రామ సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, హెల్త్ క్లినిక్ లు వంటి సేవలను ప్రభుత్వం గ్రామ స్థాయిలో ప్రజల ముంగిటకే తెచ్చిందని, వలంటీర్ వ్యవస్థ సమర్థవంతంగా పనిచేస్తే తమ సమస్యల పరిష్కారం కోసం ప్రజలు కార్యాలయాలకు రావలసిన అవసరమే ఉండదన్నారు. ప్రతి నెల 1వ తేదీన సూర్యోదయానికి మందే తలుపు తట్టి శుభోదయం పలికి పింఛన్లు అందిస్తున్న వలంటీర్లు నిరుపేద అవ్వా, తాతలు అందరి ఆశీర్వాదాలు అందుకుంటున్నారన్నారు. తమ కుటుంబంలో ఒక సభ్యుడిగా ప్రజలు వలంటీరును ప్రజలు ఆదరిస్తున్నారని, చేసే పనిలో ఆనందం, సంతృప్తి అందించే గొప్ప వృత్తులో ఒకటిగా వలంటీర్ సేవలు నిలుస్తున్నాయన్నారు. రానున్న 10 రోజుల పాటు మండలాల వారిగా జరిగే వలంటీర్ల వందనం కార్యక్రమం ద్వారా ఉత్తమ సేవలు అందించిన వలంటీర్లకు సత్కారాలు, అవార్డులు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. అవార్డులు అందుకున్న వలంటీర్ల స్ఫూర్తితో జిల్లాలోని వలంటీర్లు అందరూ మరింత అంకిత భావం, సేవా దృక్పథంతో పని చేయాలని కలెక్టర్ కోరారు.

కాకినాడ రూరల్ ఎమ్మెల్యే కురసాల కన్నబాబు ప్రసంగిస్తూ ప్రజల ఆకాంక్షలను సాకారం చేస్తూ పనిచేస్తున్న వలంటీర్లకు ప్రతి రోజూ వందనం చేయాల్సి ఉందన్నారు. వలంటీర్ వ్యవస్థ రాకతో ప్రజాప్రతినిధులు, అధికారులకు పని తగ్గిపోయిందని, ఎక్కడి వెళ్లినా ముందు ఆ ప్రాంత వలంటీర్ పేరే ప్రజలు చెబుతున్నారన్నారు. సమాజానికి సేవ చేయాలనే తపన, ఆకాంక్షలే వలంటీర్లను ప్రజల తలలో నాల్కల నిలబెడుతున్నాయని, ప్రజలు మెచ్చే పనితీరుతో ప్రభుత్వానికి మంచి పేరు తేవాలని ఆయన వలంటీర్లను కోరారు.

కాకినాడ సిటీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖరెడ్డి మాట్లాడుతూ సమాజానికి సేవ చేసే అపూర్వ అవకాశం వలంటీర్లకు ఉందని, వారి సేవల వల్లే ప్రజాప్రతినిధులు, ప్రభుత్వానికి మంచి పేరు వస్తోందన్నారు. తోటి వారికి చేసిన మేలే మనకు జీవితంలో ఏదో ఒక రూపంలో తిరిగి మనకు మంచి చేస్తుందని, ప్రజల ఆశీర్వాదాలే వలంటీర్లందరికీ రక్షగా నిలుస్తాయన్నారు.

కాకినాడ రూరల్ వాకల పూడి-3 వలంటీరు రాయుడు కనకదుర్గ మాట్లాడుతూ సమాజం తమకు అందిస్తున్న గౌరవానికి వలంటీర్లు అందరి తరపున ధన్యవాదాలు తెలియజేశారు. వృత్తి పరంగా ఎన్ని ఇబ్బందులు ఎదురైనా ప్రజలు తమ పట్ల చూపుతున్న ఆత్మీయత అన్నిటినీ మరిపించి, మరింత అంకితభావంతో పనిచేసేలా ప్రోత్సాహిస్తాందన్నారు. ఇటువంటి అవకాశం తమకు అందించిన ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డికే వలంటీర్లందరి తరుపున కృతజ్ఞతలు తెలియజేశారు.

అనంతరం విశిష్ట సేవలు అందించి వలంటీర్లకు వందనం-2023 అవార్డులకు ఎంపికైన వలంటీర్లకు ఎంపి, జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యేలు ఘనంగా సత్కరించారు.

ఈ కార్యక్రమంలో కాకినాడ మున్సిపల్ కమీషనర్ డా.ఆర్.మహేష్ కుమార్, అడిషనల్ కమీషనర్ ఆర్.నాగ నరసింహారావు, కాకినాడ మాజీ మేయర్ సుంకర శివ ప్రసన్న, జడ్.పి.సి.ఈఓ ఎన్.వి.వి.నత్యన్నారాయణ, డిఆర్డిఎ పిడి కె.శ్రీరమణి, మాజీ కార్పొరేటర్లు పాల్గొన్నారు.

మండల కేంద్రం లో కాల్వల పై ఉన్న అక్రమణలు తొలగించాలి ఎమ్మెల్యే ధర్మ శ్రీ

రావికమతం, (విశాఖ సమాచారమ్): రావికమతం మండలం కేంద్రం లో పారిభుధ్యం అధ్వాసంగా ఉన్న సంగతి తెలిసిందే. గత 15 రోజులుగా మురుగునీరు బీఎన్ రోడ్డుపై పారుతున్న సంగతి కూడా తెలిసిందే దీనిపై చోడవరం శాసన సభ్యులు ప్రభుత్వ విప్ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు కరణం ధర్మ శ్రీ ఈరోజు ఆర్&బి,రెవెన్యూ మండల పరిషత్తు, పోలీస్ ఇతర శాఖల అధికారులతో కలిసి ఆ సమస్యకు సంబంధించినటువంటి కార్యక్రమాన్ని పర్యవేక్షించారు ఈ సందర్భంగా ఆయన ముందు రోడ్డుపై ఆక్రమణలు తొలగించాలన్నారు కాలువపై పాపులు నిర్మించడం వల్ల కాలువలలో ఉండేటటువంటి వ్యర్థాలు ఏ విధంగా తీస్తారని అధికారులు ని నూటిగా ప్రశ్నించారు.దీనిపై అన్ని శాఖల అధికారులకు కాలువలపై ఉండేటటువంటి ఆక్రమణలు తొలగించి సంబందించిన అధికారులు కాలువలు శుభ్ర%శి% చేయించాలని సూచించారు. అదేవిధంగా గజాల కట్టు వరకు ప్రధాన మార్గం గా ఒకే ఒక కాలవ ని నేరుగా పంపించే విధంగా నిధులు ఏర్పాటు చేస్తామన్నారు. దీంతో అధికారులు కు ఆక్రమణలు గుర్తింపు తొలగింపు , కాలువ తీయడం అన్ని కూడా వేను వెంటనే జరగాలని సూచించారు. వర్షాలు రాక ముందే ఈ పనులు ప్రారంభం చేయాలనీ వెంటనే ఆక్రమణలు గుర్తింపు చేయాలన్నారు. కాల్వ మీద ఉన్న ఆక్రమణలు స్వచ్ఛందంగా తొలగించాలని స్వచ్ఛందంగా తొలగకపోతే అధికారులు తొలగించే ఏర్పాట్లు చేయాలని స్థానిక ఎమ్మెల్యే తెలిపారు.ఈ విషయం పై ఎమ్మెల్యే మాట్లాడుతూ 15 రోజులు గా పారిభుధ్యం ఇంత అధ్వానం గా ఉంటే అధికారులు ఏమి చేస్తున్నారని స్థానిక అధికారులపై ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. రోడ్డు మీద మురుగు నీరు నిలవటం వల్ల ప్రజలు ఆరోగ్యం కి ప్రమాదం వాటిల్లుతుందని ఎందుకు చూస్తూ ఊరుకున్నారు అంటూ ఎమ్మెల్యే అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటివరకు ఈ కాలువ మురుగు నీరంతా కూడా అంబేద్కర్ కాలనీ కమ్యూనిటీ హాల్ మీదుగా అంబేద్కర్ కాలనీలోని వీధులు, గృహాలు మీదుగా వ్యవసాయ పొలాలు లోకి వెళుతుంది. ఆ వ్యవసాయ పల్లెలో రైతు కూడా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని స్థానికులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు.అదే విధంగా వినాయకుని ఆలయం వద్ద కూడా ఒక కాలువ వ్యవసాయ పొలాల్లోకి వెళుతుందని కూడా ఆయన దృష్టికి తీసుకువచ్చారు. వీటన్నిటికీ ఒకటే మార్గం అని రెండు వైపులా కాలవ ఉంటేనే ఈ సమస్య పరిష్కారం అవుతుందని వర్ణాదిలో ఏ విధంగా అయితే కాలువలు నిర్మాణం రోడ్డు వెడల్పు ఆక్రమణ తొలగింపులు చేసి ఇప్పుడు ఎటువంటి ఇబ్బందులు లేని విధంగా వర్ణాది గ్రామం లో ఏ విధంగా అయితే తీర్చిదిద్దారో అదే విధంగా రావికమతం మండల కేంద్రంలో కూడా చేయాలని స్థానికులు భావిస్తు ఈ విషయం ని ఎమ్మెల్యే దృష్టి కి తీసుకెళ్లారు. అదే విధం గా ఆర్టీసీ కాంప్లెక్స్, పరిసర ప్రాంతాలు, గణ్ణకు పంచాయతీ సంబంధించి కొంత సరిహద్దు లో కూడా వాటర్ సర్వీసింగ్ సెంటర్లు షాపులు కూడా రోడ్డపై నిర్మించడం వల్ల అక్కడ కూడా ట్రాఫిక్ ఇబ్బంది అయి మురుగు నీరు రోడ్డు పై ప్రవహిస్తూ ఉంది అక్కడ కూడా కాలువ లు పనులు ప్రారంభం చేయాలనీ స్థానికులు కోరుతున్నారు

బీచ్‌లో ప్రియురాలని హత్య చేసి పోలీస్ స్టేషన్‌లో లొంగిపోయిన ప్రియుడు గోపాల్

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): శ్రావణి గోపాల్ ఇద్దరు గత కొంతకాలంగా ప్రేమిం చుకుంటున్నారు. తన లవర్ శ్రావణి వేరొకరితో చనువుగా ఉంటుందని తట్టుకోలేక పోయిన ప్రియుడు. నిన్న అర్ధరాత్రి గోకుల్ పార్క్ బీచ్ వద్ద ప్రియురాలు శ్రావణిని గొంతు నిలిపి చంపేసిన ప్రియుడు గోపాల్. గాజువాక పోలీస్ స్టేషన్లో లొంగిపోయిన ప్రియుడు గోపాల్.. దర్యాప్తు చేస్తున్న ఎం.ఆర్.పేట సిఐ రమణమూర్తి.

తిరుగుబాటు కవితాఝరి విద్రోహి

మూడున్నరేళ్ల కింది దాకా ఢిల్లీలో జవహర్ లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయం (జె.ఎన్.యు.) ప్రాంగణంలోని తుప్పల్లో, చెట్ల కింద చిరిగిన, మురికి బట్టలు వేసుకుని బక్క పలచని ఓ మనిషి తిరుగుతూ ఉండేవాడు. ఆయనను చూస్తే బిచ్చగాడేమో అనుకునేవారు. కాదు. ఆయన ప్రసిద్ధ హిందీ కవి విద్రోహి. అది ఆయన కలం పేరు. కొంతమంది తమ అసలు పేరుకన్నా కలం పేరుతోనూ, మారుపేరుతోనో ప్రసిద్ధులవుతారు. అసలు పేరేమిటో చాలా మందికి తెలియకపోవచ్చు.

విద్రోహి అసలు పేరు రమాశంకర్ యాదవ్. ఆయన ఉత్తరప్రదేశ్ లోని సుల్తాన్ పుర్ పట్టణంలో 1957 డిసెంబర్ 3న జన్మించారు. ఉత్తరప్రదేశ్ లో ఆయన ఎల్.ఎల్.బి. చదువుతూ ఉండేవారు. విద్యార్థి రాజకీయాల్లో పాల్గొన్నందుకు ఆయనను కళాశాల నుంచి తొలగించారు. ఆ తరవాత ఢిల్లీలోని జె.ఎన్.యు.లో ఎం.ఎ. హిందీ చదివారు. పీహెచ్ డి విద్యార్థిగా ఉండే వారు. విద్యార్థుల ఉద్యమంలో పాల్గొన్నందుకు 1983లో అక్కడి నుంచీ బహిష్కరించారు. చదువుకు ఆటంకం కలిగినా కడ దాకా ఆయన ఆ ప్రాంగణాన్నే అంటిపెట్టుకుని ఉన్నారు.

రమా శంకర్ యాదవ్ కు చిన్నతనంలోనే శాంతిదేవితో పెళ్లి అయింది. ఇల్లూ వాకిలీ వదిలేసి ఆయన జె.ఎన్.యు. చేరారు. విద్రోహి తనకు నచ్చినట్టు బతికారు. "ఏమీ వద్దనుకునే వాడే అసలైన రాజు" అన్న కబీర్ మాటలు విద్రోహికి అతికినట్టు సరిపోతాయి. ఆయన అన్నీ త్యజించారు. తన ఆలోచనాధోరణిని, పేదల విషయంలో ఆవేదన పడడాన్ని, ఆ ఆవేదనను కవిత్వ రూపంలో వెల్లడించడం తప్ప అన్నీ వదులుకున్నారు. మార్యదస్తులిలా ఏ మాత్రం కనిపించని విద్రోహి నిత్య విద్యార్థి.

ఇమాన్యుయల్ కాంట్ గురించి గంటల తరవడి మాట్లాడే గలిగినవారంటే ఆయన ఎంత అధ్యయనశీలో అర్థం చేసుకోవచ్చు. ఆయన మాటలు, వేషధారణ, గొంతు, చూపులు, ఆయన లేవనెత్తే అంశాలు, ఆయన ప్రస్తావించే అంశాలు ఏవీ మర్యాదస్థులు అనుకోవడానికి ఉపకరించేవి కాదు. ఆయన జీవన శైలిలాగే ఆయన ఆలోచనా ధోరణి, దృక్పథం కూడా విశిష్టమైనవి, విభిన్నమైనవి.

ఆయన కవితా పఠనానికి కవి సమ్మేళనాలు, సభలు వేదికలు కావు. రిక్షా కార్మికులు, శ్రమజీవులు, పాకీ పనివాళ్లు, చాయ్ అమ్మే వాళ్లు ఆయన కవిత్వానికి శ్రోతలు. జె.ఎన్.యు.లోని గ్రంథాలయ పరిసారాలు, గంగా ధాభా లాంటి ధాబాల దగ్గర గుమిగూడే విద్యార్థులే ఆయన కవిత్వాన్ని ఆస్వాదించే వారు.

తన కవిత్వానికి ఆయన ఎన్నడూ లిఖిత రూపం ఇవ్వలేదు. కాగితం మీద పెట్టలేదు. ఆయన కవిత్వం రాయలేదు. చెప్పారు. పనిగట్టుకుని కవితలల్లా లేదు. ఆయనలోని ఆవేశాగ్ని, భవిష్యత్తు మీద ఆశ, గాఢమైన ప్రజాస్వామ్య కాంక్ష, జన జీవిత నిశిత పరిశీలన పర్యవసానంగా పేరుకుపోయిన ఆర్తి కవితా రూపంలో పెల్లుకికింది.

అలాంటప్పుడు తన కవిత్వాన్ని భద్రపరచుకునే అవకాశం ఎక్కడ ఉంటుంది? కవి సమ్మేళనాల్లో విద్రోహి పాల్గొనకపోలేదు. కాని ఆ కరపత్రాలలో, ఆహ్వాన పత్రికలలో, పోస్టర్లలో ఆయన పేరు ఎన్నడూ ఉండేది కాదు. అయినా అక్కడికెళ్లి ఏదో మూల నిలబడే వారు. ఆయనను ఆహ్వానిస్తే కవిత్వం వినిపించే వారు. అంతిమంగా ఆయన కవితే జనాన్ని ఆకర్షించేది. అందరిలోకీ విశిష్టమైన కవి అనిపించుకునే వారు. అలాగన విద్రోహి సగటు ఆశు కవి కారు. ఆశువుగా కవిత చెప్పినా దాని వెనక నిశిత సమాజ పరిశీలన, ఆర్తి, పేదల విషయంలో బాధ, సమాజంలోని ఎగుడుదిగుళ్లపై ఆవేదన కలగలసి బలమైన కవితా పాదాలు ఆయన నోటంట ప్రవహించేవి.

ఆయన నిరీశ్వర వాది. ఈ విషయంలో ఆయన కబీర్ కన్నా ఓ అడుగు ముందే ఉండే వారు.

"నా తల పగలగొట్టండి
నా నడ్డి విరిచేయండి
కానీ నా హక్కుల్ని
వదులుకోవాలని మాత్రం చెప్పొద్దు" అనే వారు.

కుల వివక్షను, బ్రాహ్మణీకాన్ని, సామాజిక, సాంస్కృతిక వ్యవస్థలను ప్రశ్నించే వారు. తన కవితల ద్వారా మహిళల పక్షాన పోరాడే వారు.

"నూతుల్లో దూకి, చితిమంటల్లో దూకి
అహరైన మహిళలందరినీ
మళ్లీ బతికిస్తాను నేను.
ఎక్కడైనా తేడా కనిపిస్తే
వాళ్ల మరణ వాంగ్మూలాలు తిరగ రాయిస్తా
ఎక్కడో ఏదో తప్పిపోయిందేమో చూస్తాను.
ఎక్కడో తప్పు జరిగిందో కనిపెడ్తాను"

అనడంలో మహిళలపట్ల విద్రోహి ఆవేదన లోతులు గ్రహించవచ్చు. మహిళలను అణచివేయడానికి మతం కారణమని నమ్మే వారు.

"నాగరికతా సౌధం ప్రతి మెట్టు మీద దహించుకు పోయిన ఒక మహిళ కళేబరం ఉంది ప్రతి సంస్కృతి ముసుగులో విరిగిన మనుషుల ఎముకలున్నాయి. ఆ కళేబరం కాలిపోలేదు, కాల్చారు. అగ్ని అంటుకోలేదు, అగ్ని పెట్టారు. యుద్ధం మొదలు కాలేదు, ఎవరో అది రాజేశారు." "ఓ మానవులారా!

ఈ కవితా జ్వాలల నుంచి ఏ రక్షణ మడుగులంటి పిరమిడ్లు, మీనార్లు, దీనార్లు తయారయ్యాయో నన్ను రక్షిస్తే మొహంజోదారో తటాకపు ఆకరి మెట్టుపై శవమై పడి ఉన్న స్త్రీని రక్షించనట్టే."

మహిళల గురించి విద్రోహికి ఉన్న గాఢమైన అవగాహన ఈ కవితా పాదాల్లో ప్రస్ఫుటమవుతోంది.

విద్రోహి అసమానతలను, యుద్ధాన్ని నిరసించారు. ఆయన కవితల్లో కనిపించే మనుషులు అణగారిన వర్గాల వారు. అణచివేతకు గురైన వారు. ఆయన మతోన్మాదాన్ని తీవ్రంగా వ్యతిరేకించే వారు. ఆయన కవిత వస్తువు విస్తృతమైంది, సమగ్రమైంది, సరిహద్దులు పాటించనిది. ఆయన ఏం రాశారో అలాగే బతికారు.

తన కవిత్వం అచ్చు కావాలని, బహుమానాలు, సత్కారాలు కావాలని ఎన్నడూ ఆశించలేదు. అందుకే ఆయన కవిత్వం ముచ్చటగా ముద్రించిన అట్టల మధ్యలో నిక్షిప్తమై, గ్రంథాలయాల్లో మిగిలిపోలేదు. జనం నాలుకల మీద నర్తించింది. ఆయన హిందీలోనే కాక అవధీలోను కవితలల్లారు.

కొంతమంది ఆయనను పిచ్చివాడనుకునే వారు. మతి చలించిన వాడిగా జమకట్టే వారు. కానీ ఆయన కవిత్వాన్ని అర్థం చేసుకున్నవారు ఆయన వేషధారణను, లోకాన్ని పట్టించుకోని తత్వాన్నిబట్టి కాక ఆయన కవిత్వంలోని సొంద్రతను, గాఢత్వాన్ని చూసి అభిమానించారు. ఆయన భావజాలానికి ముగ్ధులయ్యారు. ఆయన కవిత్వం లిఖిత సంప్రదాయానికి చెందింది కాదు కనక ఎంత గాలిలో కలిసిపోయిందో తెలియదు. ఆయన అభిమానులు, జె.ఎన్.యు. విద్యార్థులు అప్పుడప్పుడు రికార్డు చేసిన, వీడియోల రూపంలో చిత్రించిన కొన్ని కవితలు కలిసి నయా ఋతే సంకలనంగా వెలువరించారు. ఆయన కవిత్వమంతా ఈ సంకలనంలో ఉందని చెప్పలేం.

గ్వాలియర్ కు చెందిన సినీ దర్శకుడు నితిన్ పమ్మానీ విద్రోహి జీవితాన్ని "మై తుమ్హారా కవి హూ" (నేను మీ కవిని) పేర 2011లో వెండి తెరకు ఎక్కించారు. ఇది 42 నిముషాల డాక్యుమెంటరీ. ముంబై అంతర్జాతీయ చలన చిత్రోత్సవంలో ఈ సినిమాకు లఘు చిత్రాలలో బహుమతి వచ్చింది. ఈ సినిమా చిత్రీకరిస్తున్నప్పుడు దర్శకుడు నితిన్ కు విద్రోహి ఓ విన్నపం చేశారు.

నేను మా ఆవిడ మెట్లెక్కుతున్నట్టు అప్పుడు నేను ముందు నడుస్తున్నట్టు, మెట్లు దిగుతున్నప్పుడు ఆమె ముందు నడుస్తున్నట్టు చిత్రీకరించండి అని కోరారు. ఈ చిత్రానికి బహుమతిలో భాగంగా కొంత డబ్బు పన్నీ పమ్మానీ అది విద్రోహికే ఇచ్చారు. వెంటనే ఆయన తన భార్య చేతిలో పెట్టారు.

ఈ చిత్రంలో ఆయన "విద్రోహి జీవితం అరాచకం కనిపిస్తూ ఉండవచ్చు. కానీ ఎవరి జీవితమూ నాకన్నా క్రమశిక్షణాయుతమైంది కాదు. నేను కచ్చితమైన క్రమశిక్షణ పాటిస్తాను. నా క్రమ శిక్షణ అంతర్జాతీయమైంది. అది అంతర్జాతీయ భావజాలానికి సంబంధించింది" అంటారు. ఆయన అగ్రహం వ్యక్తుల మీద కాదు. కుళ్లిన వ్యవస్థ మీదే. ఆయనకు ఏ మాత్రం నచ్చనివి ఆర్.ఎస్.ఎస్., కుల వ్యవస్థ.

ఆయన కవితా వస్తువులో స్పృశించిన అంశమే లేదు. ప్రాచీన నాగరికత, యుద్ధంలో మరణించే పంజీన్లా బాలలు, మహిళల మీద జరుగుతున్న అఘాయిత్యాలు, లాటిన్ అమెరికాలోని కార్మికులు సామ్రాజ్యవాద, పెట్టుబడిదారీ శక్తులను ఎదిరించడం మొదలైనవన్నీ ఆయన నోట ఉత్తమ కవితలయ్యాయి.

ఎక్కడ నిరసన వ్యక్తమైనా విద్రోహి అక్కడ ప్రత్యక్షమయ్యే వారు. అందులో భాగస్వామి అయి కవిత్వం వినిపించే వారు. ఆయన నిజార్థాన్ని కమ్యూనిస్టుగా బతికారు. అలాగని ఆయన కమ్యూనిస్టు పార్టీ సభ్యుడని కాదు. బెల్రోల్ బ్రెష్ చెప్పినట్టు "కమ్యూనిజం వెర్రి కాదు. అది వెర్రికి అంతం" అనే వారు. అన్ని ప్రగతిశీల ఉద్యమాలలో ఆయన పాత్ర ఉంది.

వామపక్ష ఉద్యమాలు ఎలా ఉండాలో తన జీవిత విధానం ద్వారా నిరూపించారు. ఆ రోజు ఇంకా రావలసే ఉందన్నది వేరే విషయం. ఆయన బతకడానికి దుర్భరమైన మార్గాన్ని ఎంచుకున్నారు. అదే బాటలో నడిచారు. ఆయన కవిత్వం, అప్పుడప్పుడు చేసిన ప్రసంగాలు ప్రగతిశీల, వామపక్ష భావజాలంతో తొణికిసలాడేవి. ఆయన జీవితం నిజమైన విప్లవకారుడికి ప్రతీక. నిరాడంబరత, వినమ్రత జీర్ణించుకున్న వ్యక్తిత్వం ఆయనది. దోపిడీ వ్యవస్థలను, విధానాలను జీవితమంతా వ్యతిరేకించారు. ఆయన మనస్సు ఎప్పుడూ చరిత్ర చుట్టూ పరిభ్రమించేది. నిజానికి అదే భవిష్యత్తుకు మార్గదర్శి. విద్వేషం పడగ విప్పుకున్న సమయంలో ఆయన జీవించారు. కవిత్వాన్ని ఆయుధం చేసుకుని దానికి వ్యతిరేకంగా పోరాడారు.

లోకం ఎంత అస్వస్థమైందో, క్రూరమైందో ఆయనకు తెలుసు. ఆయన నిరుపేదగా పుట్టలేదు. జీవితాన్ని సుఖంగా గడపగలిగిన కుటుంబంలోనే పుట్టారు. కానీ పీడితుల పక్షాన నిలవాలన్న ఆకాంక్ష కారణంగా అన్నిటినీ త్యజించి బతికారు. జె.ఎన్.యు. చెట్ల కింద ఆయన గడిపిన మూడు దశాబ్దాలూ ఆయనకు అదాయం లేదు. అయితే ఆయనను అభిమానించే వారు ఆయన బాగోగులు చూశారు. చాయ్ ఇప్పించారు. భోజనం పెట్టించారు. వస్త్రాలు కొని పెట్టారు. ఆయన వామపక్ష విద్యార్థుల నుంచే సహాయం అంగీకరించే వారు కాని సంఘ పరివార్ కు చెందిన ఏ.బి.వి.పి. విద్యార్థుల సహాయాన్ని నిరాకరించారు.

2015లో కన్నయా కుమార్ జె.ఎన్.యు. అధ్యక్షుడైనప్పుడు ఏ.బి.వీ.పీ.కి చెందిన ఒక అభ్యర్థి కూడా ఎన్నికయ్యారు. ఆ అభ్యర్థి మిఠాయి ఇస్తే తీసుకున్నారు. తరవాత కన్నయా కుమార్ కు ఈ విషయం చెప్పి వాళ్లిచ్చిన మిఠాయి తీసుకున్నాను. లేకపోతే చంపేస్తారనుకున్నాను అన్నారు. జె.ఎన్.యు.లో ఏ.బి.వీ.పీ.కి స్థానం లేకుండా చేయవలసిన బాధ్యత వామపక్షాలదే అని హితవు పలికారు.

విశ్వ విద్యాలయం నుంచి బహిష్కరించినా విద్రోహి ఆ చెట్ల కిందే గడిపారు. 2010లో ఆయనను విశ్వ విద్యాలయధికారులు గెంటేశారు. కానీ విద్యార్థుల ఒత్తిడివల్ల ఆయనను మళ్లీ అనుమతించవలసి వచ్చింది. కొంత కాలానికి ఆయన జె.ఎన్.యు. విద్యార్థి సంఘం కార్యాలయంలో పడుకునే ఏర్పాటు చేసారు.

ఏదో ఉద్యమం జరుగుతున్నప్పుడు ఆ నిరసనలో పాల్గొంటూనే మరణిస్తాను అని 2013లో విద్రోహి చెప్పారు. సరిగ్గా అలాగే జరిగింది. విశ్వవిద్యాలయాల నిధుల సంఘం (యు.జి.సి.) విద్యార్థుల ఉపకార వేతనాల్లో కోత పెట్టినప్పుడు 2015 డిసెంబర్ 8న విద్యార్థులు యు.జి.సి. భవనం దగ్గర నిరసన ప్రదర్శన చేశారు. అక్కడే ఆయన కుప్ప కూలిపోయారు. ఆకలేస్తాంది అంటే విద్యార్థులు అన్నం పెట్టారు. ఛాతీలో నొప్పి అంటే అసుపత్రికి తీసుకెళ్లారు. అప్పటికే ఆయన మరణించాడని డాక్టర్లు తేల్చారు.

విద్రోహి కవిత్వం వింటే ఏదో రాజకీయ ఉద్యమంలో పాల్గొంటున్నట్టు ఉండేది. ఆయన కవిత్వం చదివితే చరిత్రలోకి తొంగి చూస్తున్నట్టుంటుంది. ప్రస్తుత సంస్కృతిని, రాజకీయాలను, భావ జాలాలను పరిశీలిస్తున్నట్టు ఉంటుంది. ఆయన ప్రతి కవితా ప్రజా పోరాటాల చిత్రణే.

ఆయన పార్థివ శరీరం చితిమంటలకు ఆహుతి అయింది. ఎగిసిపడిన ఆ చితి మంటలు ఆయన కవితా ఝరులా కనిపించింది. ఆయన అంత్యక్రియలు జరుగుతున్నప్పుడు ప్రకృతి స్పందించి వర్షపు చినుకులు రాల్చింది. సజీవంగా ఉన్నప్పుడు ఆయన బాబా నాగార్జున్, గిరీశ్ తివారి గిర్దా బాటలో నడిచారు. మరణానంతరం విద్రోహి బాట స్పష్టంగా ద్యోతకం అవుతోంది.

ఆర్వీ రామారావ్

బ్యాంకుల్లో వరదలా డిపాజిట్లు

రాష్ట్ర ప్రజలు బ్యాంకుల్లో డబ్బుల వరద పారిస్తుండే.. బ్యాంకులు అంతకుమించి రుణాలు అందిస్తున్నాయి. గత ఆర్థిక సంవత్సరం(2022-23) ముగింపు నాటికి అన్ని బ్యాంకుల్లో కలిపి ఉన్న డిపాజిట్లు రూ.6.83 లక్షల కోట్లకు చేరాయి. ఇది అంతకుముందు ఏడాది(2021-22) కంటే రూ.50,481 కోట్లు అదనం. ఇదే కాలవ్యవధిలో బ్యాంకుల రుణాల పంపిణీ రూ.81,564 కోట్లు అదనంగా పెరిగి రూ.8.13 లక్షల కోట్లకు చేరినట్లు రాష్ట్రస్థాయి బ్యాంకర్ల సమితి(ఎస్ఎల్‌బీసీ) తాజా నివేదికలో వెల్లడించింది. డిపాజిట్ల మొత్తంతో పోలిస్తే ఇచ్చిన రుణాల నిష్పత్తి 119.16 శాతానికి చేరింది. గతేడాది ప్రాధాన్య రంగాలకు అత్యధికంగా రూ.2.01 లక్షల కోట్లకు పైగా అప్పులిచ్చినట్లు వివరించింది.

రైతులకు పూర్తిస్థాయిలో పంట సాగు రుణాలు ఇవ్వలేకపోయాయి. లక్ష్యంలో 87శాతమే చేరుకొని రూ.59,060 కోట్లు పంపిణీ చేశాయి.

వ్యవసాయ అనుబంధ రంగాల్లో పనుల పెట్టుబడుల కోసం రూ.44,644 కోట్లు ఇచ్చారు. ఇది లక్ష్యంకన్నా 26శాతం అదనం.

విద్యా రుణాలు రూ.679 కోట్లు పంపిణీ చేశారు. ఇది 25శాతం అదనం.

గృహ రుణాల పద్దు కింద లక్ష్యం కంటే 44శాతం అదనంగా రూ.4,559 కోట్లు అందజేశారు.

సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల కోసం రూ.86,598 కోట్లు ఇచ్చారు. లక్ష్యం కంటే 74శాతం ఎక్కువ.

ప్రధానమంత్రి ముద్ర యోజన కింద రూ.8,135 కోట్లు పంపిణీ చేశారు. లక్ష్యంకన్నా 9శాతం తక్కువ. గతేడాది తగ్గిన సొమ్మును ఈ ఏడాది అదనంగా ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం బ్యాంకులకు సూచించింది.

రాష్ట్రంలో ఇంకా 241 గ్రామాలకు బ్యాంకు సదుపాయం లేదని, వాటిని ఈ ఏడాది బ్యాంకింగ్ సేవల పరిధిలోకి తేవాలని నిర్ణయించారు.

ప్రధానమంత్రి జన్‌ధన్ యోజన కింద మొత్తం 1.11 కోట్ల బ్యాంకు ఖాతాలుండే వీటిలో 90.63 లక్షల ఖాతాలకు ఆధార్ అనుసంధానం పూర్తయింది. వీటిలో 83.06 లక్షల ఖాతాలకు రూపేకార్డు ఇచ్చారు.

ఆత్మనిర్భర్ భారత్ పథకం కింద రూ.9,266 కోట్ల రుణాలిచ్చారు.

పీఎం స్వనిధి పథకం మొదటి దశ కింద 3.52 లక్షల మంది వీధి వ్యాపారులకు, రెండో దశలో 1.24 లక్షల మందికి రుణాలిచ్చారు.

వ్యవసాయ మౌలిక సదుపాయాల నిధి పథకం కింద రూ.995 కోట్ల అప్పులిచ్చారు.

రూ.2వేల నోట్లు డిపాజిట్ చేయకపోయినా, వెంటనే మార్చుకోకపోయినా ఏమవుతుంది?

దిల్లీ: చలామణి నుంచి రూ.2వేల నోటును ఉపసంహరించిన నేపథ్యంలో ప్రజల్లో నెలకొనే సందేహాల నివృత్తికి ప్రశ్నలు, జవాబుల రూపంలో కొంత సమాచారాన్ని రిజర్వ్ బ్యాంక్ విడుదల చేసింది. అవి.

1. క్లీన్ నోట్ పాలసీ అంటే ఏంటి?

ప్రజలకు మంచి నాణ్యమైన నోట్లు అందుబాటులో ఉంచడం.

2. రూ.2వేల నోట్లు ఇప్పటికీ చెల్లుబాటు అవుతాయా?

అవును. వాటి చెల్లుబాటు కొనసాగుతుంది.

3. ఈ నోట్లను సాధారణ అవసరాలకు ఉపయోగించుకోవచ్చా?

చేసుకోవచ్చు. ప్రజలు తమ రోజువారీ అవసరాల కోసం రూ.2వేల నోట్లు ఉపయోగించొచ్చు. ఎవరైనా చెల్లిస్తే తీసుకోవచ్చు. కానీ సెప్టెంబరు 30లోపు వాటిని బ్యాంకులో డిపాజిట్ చేయడమో, మార్చుకోవడమో చేయాలని ప్రోత్సహిస్తున్నాం.

4. రూ.2వేల నోట్లు ఉన్న వారు ఏం చేయాలి?

సెప్టెంబరు 30లోపు ఏ బ్యాంకులోనైనా తమ ఖాతాల్లో డిపాజిట్ చేసుకోవచ్చు. లేదంటే మార్చుకోవచ్చు.

5. రూ.2వేల నోట్ల డిపాజిట్‌పై పరిమితి ఉంటుందా?

నో యువర్ కస్టమర్ నిబంధనలు (కెవైసీ), ఇతరత్రా చట్టబద్ధమైన, నియంత్రణ పరమైన నిబంధనలకు లోబడి ఎలాంటి నియంత్రణ లేకుండా బ్యాంకు ఖాతాల్లో డిపాజిట్ చేసుకోవచ్చు.

6. రూ.2వేల నోట్ల మార్పిడిపై ఏదైనా పరిమితి ఉందా?

ప్రజలు ఒక్కోసారి రూ.20వేల వరకు విలువైన రూ.2వేల నోట్లను మార్చుకోవచ్చు.

7. బిజినెస్ కరస్పాండెంట్ల ద్వారా ఈ నోట్లు మార్చుకోవచ్చా?

ఖాతాదారు రోజుకు రూ.4వేల వరకు బిజినెస్ కర్పస్పాండెంట్ల ద్వారా మార్చుకోవచ్చు.

8. మార్పిడి సౌకర్యం ఎప్పటి నుంచి అందుబాటులో ఉంటుంది?

బ్యాంకర్లు తగిన సౌకర్యాలు ఏర్పాటుచేసుకోవడానికి వీలుగా ప్రజలకు మే 23 నుంచి సెప్టెంబరు 30 వరకు అన్ని బ్యాంకు బ్రాంచీలు, 19 ఆర్‌బీఐ ప్రాంతీయ కార్యాలయాల వద్ద నోట్లు మార్చుకోవడానికి వీలుకల్పిస్తున్నాం.

9. రూ.2వేల నోటు మార్చుకోవాలంటే బ్యాంకు ఖాతాదారుడై ఉండటం తప్పనిసరా?

లేదు. ఖాతాలేని వారు కూడా ఒక్కోసారి బ్రాంచ్‌ల్లో రూ.20వేల విలువైన నోట్లను మార్చుకోవచ్చు.

10. వ్యాపార అవసరాలు, ఇతరత్రా కార్యకలాపాల కోసం ఎవరికైనా రూ.20 వేలకు మించి నగదు అవసరమైతే?

ఎలాంటి పరిమితులు లేకుండా బ్యాంకు ఖాతాల్లో జమ చేసుకోవచ్చు. ఒకసారి బ్యాంకు ఖాతాలో జమచేసిన తర్వాత అందులోని నిల్వల ఆధారంగా నగదు తీసుకోవచ్చు.

11. నోట్లు మార్చుకోవడానికి ఫీజు చెల్లించాలా?

అవసరంలేదు. ఉచితంగానే మారుస్తారు.

12. నోట్లు మార్చిడి, డిపాజిట్లకోసం వయోపృద్ధులు, దివ్యాంగులకు ప్రత్యేక ఏర్పాట్లు ఉన్నాయా?

ఇలాంటి వారికి అసౌకర్యం తగ్గించడానికి తగిన ఏర్పాట్లు చేయాల్సిందిగా బ్యాంకులను ఆదేశించాం.

13. ఒకవేళ ఎవరైనా తక్కణం రూ.2వేల నోట్లు డిపాజిట్ చేయకపోయినా, వెంటనే మార్చుకోకపోయినా ఏమవుతుంది?

మొత్తం ప్రక్రియను సున్నితంగా కొనసాగించడానికి ప్రజలకు వాలుగు నెలల సమయం ఇచ్చాం. ఈ గడువు లోపు ప్రజలు ఈ సౌకర్యాన్ని ఉపయోగించుకోవాలి.

14. రూ.2వేల నోట్లు డిపాజిట్‌కు / మార్చడానికి బ్యాంకులు తిరస్కరిస్తే ఏం చేయాలి?

బ్యాంకు సేవల్లో లోపం ఉంటే వినియోగదారుడు తొలుత సంబంధిత బ్యాంకును సంప్రదించాలి. ఫిర్యాదు చేసిన 30రోజుల్లోపు బ్యాంకు స్పందించకుంటే, ఒకవేళ బ్యాంకు స్పందన సంతృప్తికరంగా కుంటే రిజర్వ్ బ్యాంక్ ఇంటిగ్రేటెడ్ అంబుడ్స్‌మెన్ స్కీం కింద ఆర్‌బీఐ పోర్టల్‌లోని కంప్లయింట్ మేనేజ్‌మెంట్ సిస్టంలో ఫిర్యాదు చేయొచ్చు.

డిజైర్ సొసైటీ సమ్మర్ క్యాంప్ ఆటల పోటీలను ప్రారంభించిన కేఎన్ఆర్

గాజువాక, (విశాఖ సమాచారమ్): త్రినగర్ డిజైర్ సొసైటీ సంస్థ వ్యవస్థాపకులు జి.రవిబాబు ఆధ్వర్యంలో సమ్మర్ క్యాంప్ ఆటల పోటీలు మూడు రోజులపాటు జరగనున్నాయి. ముఖ్యఅతిథిగా పాల్గొన్న బిజెపి గాజువాక అసెంబ్లీ కన్వీనర్ కరణంరెడ్డి నర్సింగరావు జ్యోతి ప్రజ్వలనచేసి ప్రారంభించారు . ఈ సందర్భంగా నరసింగరావు మాట్లాడుతూ డిజైర్ సొసైటీ భారతదేశంలో ఐదు ముఖ్య నగరాలైన హైదరాబాద్ బెంగుళూరు ఢిల్లీ ముంబై విశాఖపట్నంలో పెట్టి హెచ్ఐవి పాజిటివ్ పిల్లలను అక్కున చేర్చుకొని వారికి విద్య వైద్యం వసతి కల్పిస్తున్న గొప్ప సంస్థని అన్నారు .

14 ఏళ్ల క్రితం హైదరాబాదులో ఇద్దరితో ప్రారంభమైన డిజైర్ సొసైటీ నేడు 1200 మంది హెచ్ఐవి సోకిన విద్యార్థిని విద్యార్థులకు ఆసరా కల్పిస్తుందని అన్నారు . సమ్మర్ క్యాంపులు పెట్టి పిల్లలకు ఆటలపోటీలు నిర్వహించిన బహుమతులు అందజేసి పిల్లలు సంతోషంగా ఉండే విదంగా సంస్థ తరపున రవిబాబు చేయడం అభినందనీయమని అన్నారు. అనంతరం పిల్లలకు పౌష్టికాహార కిట్లను అందజేసారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు బీమిలి నియోజకవర్గ ఇంచార్జ్ పంచకర్ల సందీప్ ,స్కూల్ కరస్పాండెంట్ రోహిణి ,రవీంద్ర ,లక్ష్మణ్ ,మహాలక్ష్మి నాయుడు ,రమేష్ ,రజిని తదితరులు పాల్గొన్నారు.

సప్తఋషి వేద పాఠశాలలో వేద దినోత్సవం

సప్తఋషి చారిటబుల్ ట్రస్ట్(26/2009) దువ్వాడ విశాఖపట్నం వారి నిర్వహణలో ప్రతి ఆషాఢ శుద్ధ పంచమి రోజున వేద పరిరక్షణ కొరకు ఘనంగా వేద దినోత్సవ వేడుకలు ఈ సంవత్సరం 23-06-2023 శుక్రవారం సప్త ఋషి వేద పాఠశాలలో కనీ వినీ ఎరుగని రీతిలో "1,20,501" పురుష సూక్త పారాయణలు "1,116" వేద/ స్మార్త పండితులచే ఒక్క రోజులో రికార్డు స్థాయిలో నిర్వహిస్తున్నాము. కావున యావన్మంది భక్త వరేణ్యులు, దాతలు మరియు ఈ కార్యక్రమంలో పాల్గొనదలచిన వారు సంస్థవారిని సంప్రదించగలరు. గమనిక: ఈ వేద దినోత్సవ కార్యక్రమాన్ని వీఆధివేలుకు,పెద్దలు నూచన మేరకు న్యూఢిల్లీలో అనుకున్న వేడుకలను మన ప్రాంతం ఆంధ్రప్రదేశ్ విశాఖపట్నం దువ్వాడ సప్తఋషి వేద పాఠశాలలో నిర్వహిస్తున్నారు. కావున పురుష సూక్త పారాయణలో పాల్గొనదలచిన వారు బ్రాహ్మణోత్తములు సంస్థ వారిని సంప్రదించగలరు ముందుగా పేరు వివరాలు నమోదు చేసుకోగలరు : contact details: +91 81791 63833.

పరవాడలో వాలంటీర్లకు అవార్డులు

పరవాడ, (విశాఖ సమాచారమ్): అనకాపల్లి జిల్లా పరవాడ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శనివారం ఉత్తమ గ్రామ,వార్డ్ సచివాలయ వాలంటీర్లకు సేవ మిత్ర, సేవ రత్న, సేవ వజ్ర అవార్డుల కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పెందుర్తి శాసనసభ్యులు అన్నంరెడ్డి అదీప్ రాజ్ పాల్గొని పరవాడ సచివాలయం పరిధి 1 & 2 గ్రామ వాలంటీర్లకు శాలువా తో సత్కరించి, సర్టిఫికెట్ లు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం లో సచివాలయం వ్యవస్థ కి ప్రత్యేక స్థానం ఉందని, వాలంటీర్లు సంక్షేమ పథకాలకు వారదులని అన్నారు. ప్రతి ఫలం ఆశించకుండా చేసే సేవ గుణం వాలంటీర్లకు ఉందని కొనియాడారు. ప్రతి క్లస్టర్ లో 50 ఇళ్లలో ఒక కుటుంబ సభ్యుల లాగా ఈరోజు వాలంటీర్లు కలిసిపోయి ప్రభుత్వ పథకాలు ఇంటి ఇంటికి తీసుకువెళ్ళి వెలిగి నింపుతున్నారని అన్నారు.వైఎస్సార్సీపీ ప్రభుత్వం మ్యానిఫెస్టోలో హామీలను అందించడం లో వాలంటీర్లు కీలక పాత్ర పోషించారని అన్నారు. ఈరోజు సేవ వజ్ర, సేవ రత్న, సేవ మిత్ర పురస్కారం అందించడం సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమం ఎంపీపీ పైల వెంకట పద్మ లక్ష్మి శ్రీనివాసరావు, జడ్పిటీసీ పైల సన్యాసిరాజు , జిల్లా ప్రధాన కార్యదర్శి చుక్క రాము నాయుడు , వైస్ ఎంపీపీలు బంధం నాగేశ్వరరావు, బూస అప్పలరాజు, పరవాడ సర్పంచ్ సిరిపురపు అప్పల నాయుడు , ఉప సర్పంచ్ బందారు రామరావు, మండల పార్టీ అధ్యక్షులు కోన రామరావు, మండల జే సి ఎస్ కన్వీనర్ వెన్నెల సన్యాసిరావు, ఎంపీడీఓ హేమ సుందరరావు, సర్పంచ్లు, ఎంపీటీసీ లు, తదితరులు పాల్గొన్నారు.

పేర్ పురుషుడి సంగిమాన్ని తిరస్కరించిన భార్య దారుణ హత్య

కొట్టాయం: కేరళలో సంచలనం సృష్టించిన జీవిత భాగస్వాముల మార్పిడి వ్యవహారంలో ఫిర్యాదుదారు అయిన మహిళ(26) శుక్రవారం దారుణ హత్యకు గురైంది. పరాయి పురుషులతో గడపాలని ఒత్తిడి చేస్తూ తన భర్త వేధింపులకు గురిచేస్తున్నాడని ఆమె జనవరిలో పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ వ్యవహారంపై దర్యాప్తు చేపట్టిన పోలీసులు ఆమె భర్త సహా ఏడుగురిని అరెస్టు చేశారు. అప్పట్నుంచి తన భర్తకు దూరంగా ఉంటున్న ఆమె కొట్టాయంలోని పుల్లింట్లో ఉంటోంది. శుక్రవారం ఆమె తండ్రి, సోదరుడు పనికి వెళ్లగా, పిల్లలు ఆడుకోవడానికి వెళ్లారు. కాసేపటి తర్వాత పిల్లలు ఇంటికి వచ్చి చూడగా, ఆమె రక్తపు మడుగులో పడి కనిపించింది. తన కుమార్తెను ఆమె భర్తే చంపి ఉంటాడని మృతురాలి తండ్రి పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనిపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

డిప్యూటీ సియంచే కస్తూరిబా గాంధీ బాలికల కళాశాల ప్రారంభం

చీడికాడ, (విశాఖ సమాచారమ్): మండలంలోని జి.కొత్తపల్లి గ్రామంలో కస్తూరి బా గాంధీ విద్యాలయంలో 1.60 కోట్ల రూపాయలతో నూతనంగా నిర్మించిన బాలికల కళాశాలను రాష్ట్ర ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు ప్రారంభించారు. విద్యాలయం లో మరిన్ని అదనపు సౌకర్యాల కోసం సదరు అధికారులను ఆదేశించగా వారు నిర్మాణ పనులు త్వరగతిన చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ ఆర్ సుధారాణి, పలువురు అధ్యాపకులు, ఎస్.ఎల్.పి వైస్చైర్మన్ పి.అర్జున్, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఏయూ గురించి మంచిని పంచండి

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):ఆంధ్రవిశ్వవిద్యాలయం గురించి మంచిని పంచే బాధ్యతను విద్యార్థులు, తల్లిదండ్రులు స్వీకరించాలని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అన్నారు. శనివారం ఉదయం ఫార్మకి కళాశాల సమావేశ మందిరంలో నిర్వహించిన ఉద్యోగ విజయోత్సవం-ఎచివర్స్‌డే వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా వీసీ ప్రసాద రెడ్డి మాట్లాడుతూ విశ్వవిద్యాలయం విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు చెందుతుందన్నారు. పూర్వ విద్యార్థుల సంఘంలో సభ్యులుగా చేరాలని సూచించారు. విశ్వవిద్యాలయానికి విద్యార్థులే ప్రధానమన్నారు. ఫార్మకి విద్యార్థులను దృష్టిలో ఉంచుకుని ప్రత్యేకంగా స్టార్టప్ సెలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఉన్నతంగా ఎదిగిన ప్రతీ విద్యార్థి తమ అనుభవాలను, జ్ఞానాన్ని వర్సిటీకి తిరిగివ్వాలన్నారు. సమాజానికి తిరిగి సేవచేయాలనే ఆలోచన కలిగి ఉండాలన్నారు.

కార్యక్రమంలో ఫార్మకి కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య వై.రాజేంద్ర ప్రసాద్, రెక్టార్ ఆచార్య కె.సమత, విభాగ ఆచార్యులు ఆచార్య గిరిజా శంకర్, ఆచార్య మురళీ కృష్ణ, ఆచార్య శైలజ,ప్లేస్‌మెంట్ అధికారి వి.ఆర్ రెడ్డి తదితరులు ప్రసంగించారు. విభిన్న ప్రాంతాలలో ఉన్నతంగా స్థిరపడిన పూర్వ విద్యార్థులు పలువురు తమ ఉన్నతికి కళాశాల ఉపకరించిన విధానాన్ని వర్చువల్ విధానంలో పంచుకున్నారు. అనంతరం ఉద్యోగాలు సాధించిన 82 మందకి నియామక పత్రాలను అందజేశారు. విద్యార్థుల తల్లిదండ్రులను వేదికపైకి ఆహ్వానించి, వారిని సత్కరించి, విద్యార్థి తమ తల్లిదండ్రుల పాదాలకు నమస్కరించి, ఆశీస్సులు తీసుకున్న తరువాత వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి చేతుల మీదుగా నిమాయక ఉత్తర్వులను విద్యార్థులు స్వీకరించారు.

చంద్రబాబు పర్యటన విజయవంతం చేసిన ప్రజలకు ధన్యవాదాలు తెలిపిన బుద్ధ

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు ఇదేమి కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా అనకాపల్లిలో జరిగిన చంద్రబాబు రోడ్ షోను బహిరంగ సభను విజయవంతం చేసిన జిల్లా లోని తెలుగుదేశం పార్టీ శ్రేణులకు ప్రజలకు తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు బుద్ధ నాగ జగదీశ్వరరావు ధన్యవాదాలు తెలిపారు. పార్టీ అధినేత చంద్రబాబు పట్టణానికి విచ్చేసి కార్యకర్తలు నాయకులు కు మంచి జోష్ నింపారని దీనికి సహకరించి నూతన ఉత్సాహంతో సొంత ఖర్చులతో సొంత వాహనాలతో ఎండను కూడా లెక్కచేయకుండా రోడ్ షో,బహిరంగ సభను, విజయవంతం చేసిన అక్క, చెల్లెళ్లకు, యువతి యువకులకు, కార్మికులకు, రైతులకు, తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి లకు నాయకులకు కార్యకర్తలకు అనుబంధ సంస్థల నాయకులకు జయప్రదం చేసిన వారి అందరికీ ముఖ్యంగా అనకాపల్లి పట్టణ ప్రజలకు నాగ జగదీశ్వరరావు కృతజ్ఞత అభినందనలు తెలియజేశారు. పార్టీలో అంకితభావంతో పనిచేసిన యువకులు కార్యకర్తలు గత రెండు రోజులుగా క్రమించి చంద్రబాబు నాయుడు రోడ్ షో బహిరంగ సభను విజయవంతం చేశారని నాగ జగదీష్ అన్నారు. అనకాపల్లిలో కని విని ఎరుగ ని రీతిలో సుంకరమెట్ట జంక్షన్ నుండి నెహ్రూ చౌక్ జంక్షన్ వరకు రోడ్డుకు ఇరువైపులా చంద్రబాబు కు హారతులు ఇచ్చి మహిళలు నీరాజనం పలికారని అన్నారు. చంద్రబాబు స్థానిక సమస్యలపై మాట్లాడి అందరూ మన్ననలు పొందారని పార్టీ శ్రేణులు ప్రజలకు మంచి భరోసా ఇచ్చినందుకు తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ పక్షాన నాగ జగదీష్ కృతజ్ఞతలు తెలియజేశారు.

పాత విద్యుత్ బిల్లులను కొత్త యజమానుల నుంచి వసూలు చేయచ్చు; సుప్రీంకోర్టు

విద్యుత్ బకాయిలకు సంబంధించి సుప్రీంకోర్టు తాజాగా కీలక వ్యాఖ్యలు చేసింది. ఏదైనా ప్రాంగణంలో విద్యుత్ బకాయిలను దాన్ని కొత్తగా కొనుగోలు చేసిన వారి నుంచి వసూలు చేయచ్చని స్పష్టం చేసింది. ఈ మేరకు శుక్రవారం ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్, జస్టిస్ హిమా కోహ్లి, జస్టిస్ పీఎస్ నరసింహాలతో కూడిన ధర్మాసనం కీలక తీర్పు వెలువరించింది. పాత యజమానులు విద్యుత్ బిల్లు చెల్లించలేదన్న కారణంగా తమ నివాస ప్రాంగణాలకు విద్యుత్ నిలిపివేశారంటూ కేరళకు కెందిన 19 మంది సర్వోన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించగా ఈ మేరకు తీర్పు వెలువడింది.

2003 విద్యుత్ చట్టం సెక్షన్ 43 ప్రకారం విద్యుత్ సరఫరా అనేది పంపిణీ సంస్థలు నిర్దేశించిన ఛార్జీలు, నియమనిబంధనలకు లోబడి ఉంటుందని, విద్యుత్ సరఫరా చేయడం తప్పనిసరి కాదని సర్వోన్నత న్యాయస్థానం ఈ సందర్భంగా స్పష్టం చేసింది. ఇక 1948 నాటి చట్టంలోని సెక్షన్ 49 ప్రకారం విద్యుత్ సరఫరాను పునరుద్ధరించేందుకు పాత బకాయిలను కొత్త యజమాని చెల్లించడం తప్పనిసరి అని కూడా పేర్కొంది. ఇవి వసూలు చేసుకునేందుకు విద్యుత్ సంస్థలకు ఎలెక్ట్రిసిటీ సప్లైకోడ్ పీలు కల్పిస్తాందని తెలిపింది.

సహాయానికి సహాయం చెయ్యడం ఎంతో సంతృప్తినిస్తుంది

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): శనివారం అక్కయ్యపాలెం అబిడ్ నగర్ కు చెందిన నిరుపేద వృద్ధ మహిళ తేల సత్యవతి కి ఏ హెచ్ ఓ ఫౌండేషన్ సహకారంతో విశాఖ వెబ్ జర్నలిస్ట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నెలకు సరిపడా నిత్యావసర వస్తువులు,కొంత నగదు అందచేశారు. ఫౌండేషన్ సభ్యులకు విశాఖ వెబ్ జర్నలిస్ట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు రామకృష్ణ మాట్లాడుతూ గత కొన్నేళ్లుగా అసోసియేషన్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించామని, భవిష్యత్తులో తమ సేవా కార్యక్రమాలు మరింత విస్తృతం చేస్తామన్నారు.కేవలం వెబ్ జర్నలిస్టుల సమస్యలు మాత్రమే కాకుండా సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాలు కూడా చేపడతామని తెలిపారు.తమ సేవా కార్యక్రమాలకు సహకరిస్తున్న దాతలకు సదా కృతజ్ఞులమై ఉంటామని రామకృష్ణ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏహెచ్ఓ ఫౌండేషన్ సభ్యులు కిషోర్,చందు,వెంకటేష్, మోహన్ పలువురు అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

ఈ నెల 22 న జరిగే మినీ మహానాడు ని విజయవంతం చేయండి

జ్యోతుల నవీన్

కాకినాడ, (విశాఖ సమాచారమ్): తెలుగు వారి ఆరాధ్య దైవం తెలుగు వారి ఆత్మ గౌరవాన్ని యావత్ ప్రపంచానికి చాటి చెప్పిన మహనీయుడు అన్న నందమూరి తారక రామారావు శతజయంతి ఉత్సవాలలో భాగంగా కాకినాడ జిల్లాలో కాకినాడ సుర్య కళామందిరంలో ది.22-05-2023 తేదీ సోమవారం మధ్యాహ్నం 3:00 గంటల నుండి తెలుగువారి ఆత్మగౌరవానికి వందేళ్ళ మినీ మహానాడులి నిర్వహిస్తున్నట్లు కాకినాడ జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్ ఒక ప్రకటనలో తెలిపారు,ఈ కార్యక్రమానికి కాకినాడ పార్లమెంట్ పరిధిలో ఉన్న టీడీపి పాలిట్ బ్యూరో, సెంట్రల్, రాష్ట్ర కమిటీ సభ్యులు,ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, మాజి ఎమ్మెల్యేలు, మాజి ఎమ్మెల్సీలు, మాజి కార్పొరేషన్ చైర్మన్లు, మాజి జడ్పీ చైర్మన్లు పార్లమెంట్ మెయిన్ కమిటీ,పార్లమెంట్ అనుబంధ సంఘాల అధ్యక్షులు,రాష్ట్ర అనుబంధ సంఘాల సభ్యులు,మండల పార్టీ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, టౌన్ పార్టీ అధ్యక్షులు, కార్యదర్శులు,నియోజకవర్గ సమన్వయ కమిటీ సభ్యులు,క్లస్టర్ ఇంఛార్జులు, యూనిట్ ఇంచార్జ్ లు, ఎంపీపీలు, జడ్పీటీసీలు,మున్సిపల్ చైర్మన్ లు, మాజి మున్సిపల్ చైర్మన్లు, ఎంపీటీసీలు, సర్పంచ్ లు,గ్రామ / వార్డ్ పార్టీ అధ్యక్షులు, ఎన్ టి ఆర్ అభిమానులు పాల్గొంటారు.

అల్లూరి విజ్ఞాన కేంద్రంలో నేడు ఆదివాసీ సదస్సు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): అఖిల భారత ఆదివాసీ సదస్సు నగరంలోని అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రంలో జరగనుంది.

ఈ సదస్సులో జార్ఖండ్ రాష్ట్ర పూర్వ మహిళా కమిషన్ సభ్యురాలు డాక్టర్ వాసవి కిరో ప్రారంభ ఉపన్యాసం చేయనున్నారు. ముఖ్య అతిథిగా ప్రముఖ న్యాయవాది పల్లా త్రినాథ రావు, ముఖ్య వక్తగా ఎబికేఎంఎస్ జాతీయ అధ్యక్షుడు వేములపల్లి వెంకట రామయ్య ప్రసంగిస్తారు.

దాదాపు పది రాష్ట్రాల నుండి ఆదివాసీ ప్రతినిధులు హాజరవుతున్నారు.

ఏయూలో మెడిటేషన్ సెంటర్‌కు భూమి పూజ

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఆంధ్రవిశ్వవిద్యాలయంలో మేకపాటి గౌతం రెడ్డి ఇంటర్నేషనల్ సెంటర్ ఫర్ మెడిటేషన్ అండ్ ధమ్మ నిర్మాణానికి మాజి ఎంపీ మేకపాటి రాజమోహన రెడ్డి భూమిపూజ చేశారు. శనివారం ఉదయం ఏయూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అసెంబ్లీ మందిరం వెనుక భాగంలో నూతనంగా మహబోధి సొసైటీ నిర్వహించే ఈ కేంద్రం నిర్మాణానికి భూమిపూజతో ప్రారంభించారు. భవనం నిర్మాణానికి అవసరమైన రూ 1.4 కోట్ల నిధులను మాజి ఎంపీ మేకపాటి రాజమోహన రెడ్డి అందించనున్నారు. ఏయూలో ఏర్పాటవుతున్న ఇటువంటి మంచి కార్యక్రమంలో తాను భాగం కావడంపట్ల సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం మాట్లాడుతూ నగరం మధ్యలో విశాఖ ప్రజలకు ఉపయుక్తంగా ఇంతటి సువిశాల ప్రాంగణంలో మెటిటేషన్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలనే ఆలోచన ఎంతో గొప్పదన్నారు. దీనికి తన కుమారుడు మేకపాటి గౌతరం రెడ్డి పేరు పెట్టడం స్వాగతిస్తున్నామన్నారు. దీనికి ఆరు నెలల కాలంలో పూర్తిచేయాలని వీసీ సూచించడం మంచి పరిణామమన్నారు. ఆధ్యాత్మిక చింతనను పంచే విధంగా ఈ ప్రాంగణం నిలుస్తుందన్నారు. సెంటర్ నిర్మాణానికి అవసరమైన నిధులను తాము సమకూర్చడం జరుగుతుందని ప్రకటించారు. ఆంధ్రవిశ్వవిద్యాలయంలో నూతన భవనాల నిర్మాణం, మైదానాల అభివృద్ధి, సీఎస్ఆర్ నిధులతో చేస్తున్న మౌళిక వసతుల కల్పన వంటి కార్యక్రమాలు తనకు ఎంతో ఆనందాన్ని ఇస్తున్నాయన్నారు. వీసీ అచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి ఎంతో మంచి ఆలో చనతో ఏయూను అభివృద్ధి చేస్తున్న విధానం తనకు ఎంతో ఆనందాన్ని ఇస్తోందన్నారు. కార్యక్రమంలో వీసీ అచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి, రిజిస్ట్రార్ అచార్య వి.కృష్ణమోహన్, ధమ్మచార్య విజయ్ కుమార్, ఏయూ ఇంజనీర్ అర్.శంకర రావు, ఆర్కిటెక్ భీమేష్, అచార్య పి.డి సత్యపాల్, అచార్య టి.పాపారావ్ రాజు, అచార్య ఎన్.ఏ.డి పాల్, బౌద్ధ భిక్షువులు పెద్దసంఖ్యలో ఏయూ అచార్యులు, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నర్సీపట్నంలో నేడు మెహర్ బాబా సంకీర్తన

నర్సీపట్నం, (విశాఖ సమాచారమ్): అవతార్ మెహన్ బాబా నర్సీపట్నం కేంద్రంలో ఆదివారం ఉదయం 10 గంటల నుండి 12 గంటల వరకు మెహర్ బాబా సంకీర్తన జీవీఎస్ శ్రీలక్ష్మిచే నిర్వహించబడుతుందని నిర్వాహకులు తెలిపారు. స్టేట్ బ్యాంక్ వీధిలో నిర్వహించబడే ఈ కార్యక్రమంలో జె.వెంకట వరలక్ష్మి ప్రసంగిస్తారు. సి.హెచ్.నారాయణరావు కార్యక్రమాన్ని నిర్వహిస్తారని సంకీర్తన అనంతరం నామం, హారతి, ప్రార్థన అనంతరం ప్రేమ విందు జరుగుతాయని నిర్వాహకులు తెలిపారు. వివరములకు 9885551983 సంప్రదించగలరు.

విలేకరులు కావలెను

విశాఖ సమాచారమ్

తెలుగు దినపత్రికకు దిగువ తెలిపిన ప్రాంతములలో విలేకరులు కావలెను.
పాయకరావుపేట, కోటపురల్ల, అడ్డురోడ్డు, తాళ్లపాలెం, ఎస్.కోట, కొత్తవలస, పెందుర్తి, ఆనందపురం, తగరపువలస, విజయనగరం, శ్రీకాకుళం రూరల్.
సంప్రదించండి : 9393949345, 7013785256

Lawsons bay colony New/old flats for sale

NEW
One flat for one floor Premium construction
Each flat 1700 SFT, 3 BHK
All flats facing East.
Car parking lift generator available.
Loan facility available.
Ready to occupy, Very reasonable price.

Lawsons bay colony
Second sales 10:45 SFT, 2 BHK, North facing,
Lift car parking generator available,
5th floor, Contact me for further details.
Kadambari consultancy services
PSR Prabhu,
90 63 80 1556/ 8977901556

FLAT for SALE

MVP colony, 1250/ 1160 SFT
2Flats for sale, 2BHK, 2years old,
Floring granite, cupboards, modular kitchen,car parking,lift, generator available. South/North. facing, UDS 40, For details contact
KADAMBARI consultancy services.
PSR Prabhu,
9063801556, 8977901556 (wats up number)

Karmakriya

With profound grief and sorrow we inform the sad demise of Sri. HANUMAD DASS SWAMIJI who left for the heavenly abode on 12.05.2023.

ELEVENTH DAY CEREMONY
Date: MONDAY 22nd MAY 2023.
Time: 10.00 am - 1.00 pm
Venue: Plot no. 3, 7th Street, West Gopalapuram
Pattabiram, Chennai - 600 072
Mothiram Singh & family
Sairam Singh & family
Suresh Singh & family
Sathish Singh & family
Sunil Singh & family
MOBILE NO: 9791716953
9840470154
7338790315

We undertake construction works of Individual houses, Group houses, Apartments and all types of civil works.If any one required please contact me
Osr sastry
Sri sitarama constructions
Ph:9293169255

STAR Health and Allied Insurance Co. Ltd.
స్టార్ హెల్త్ అండ్ అలైడ్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్.
మీకు ఆరోగ్య బీమా ఉందా..?
DO YOU HAVE A HEALTH CARD..?
If not, its Available Here
M.Chandra Mouli
Health Insurance Specialist
8977899939

INDIVIDUAL HOUSE FOR SALE AT MADURAWADA
SOUTH FACING House 6 years old.
255 sqyrds LRS PAID G+1 House with bike and car parking.
150 mtrs from HIGHWAY.
GROUND floor::
2bhk with attached bathrooms
1st floor::
3bhk with attached bathrooms.
NOTE* :: SOUTH WEST ROAD sole HIT kept Ganesh statue.
Cost:: LAKHS Negotiable...
Call:: 8688623665 for more details.

క్లాసిఫైడ్స్ ప్రకటనల కొరకు సంప్రదించండి
8186030813

Looking for Builder/Developer.
10 Acres land available for sale Near Ghatkesar, Only for out rate or Half Development half Out rate. 3.5 Cr Per Acre, Inside ORR, Conservative Zone, Clear Title, Suitable for Villas, Suitable for Layout,
Further details contact me 8147212488

WANTED DISTRIBUTERS
Fitearly
A food supplement powder to drink with milk to regain Energy. Purely without sugar and Very Very Tasty.

IQ Up-HG
A food supplement for school and college going GIRLS to Improve Memory power, Growth, balance Harmones and keep ENERGYTIC.

IQ Up-HB
An interesting and tasty food supplement for school and college going boys to improve concentration on study, sports, memory, IQ, fitness and keeps always ENERGYTIC.

These Three products are manufactured by shri Akella Subrahmanya Sharma, M.D., Herbindo pvt.ltd. Hyderabad.
* Marketing and Business promotion Support is offered for Distributors. Minimum Investment :
Rs. 25,000/- Only
Atractive profits and lagre Sales assured.
Contact : 9393949345
S.V.Rao, Visakhapatnam

Wanted Independent House
Madhurawada, kommadi, pm palem line lo individual house or villa purchase cheyutaku kavalenu. 200 -250 sq yards lo kavalenu. Budget 2 to 2.5 cr. Compound wall undali Car parking kuda undali. Please confirm me if anybody knows.
7989422831, 9652694110
my contact numbers

Serve Your Kids
High Protein Rich Deit With
A2 COW PANEER
Offers At
10% DISCOUNT

BUY NOW
SWACHH MILLETS
NATURAL & ORGANIC GROCERY MART
MAIN ROAD
VISALAKSHINAGAR , VISAKHAPATNAM
PH : 9966683545 , 9966643545
www.swachhmillets.com

|| FIRST DEATH ANNIVERSARY ||

In loving memory of our beloved father

Sri Maradapu Rama Krishna

20-02-1956 — 04-06-2022

Your principles and values inspired us through the years.
We will always cherish your living moments for the rest of our lives.

Date: **Wednesday, May 24, 2023**
Time: **12:00 P.M.**

At our residence **Flat #101, Life is Beautiful (Tower), Street #22, Sri Satya Sai Enclave, Military Dairy Farm Road, Old Bowenpally, Secunderabad - 09**

Maradapu Ravi Krishna & Maradapu Radha Krishna
Phone: 9849 365 626

VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : S.Veerabhadra Rao , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16,Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345, Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 7013118088, Simhachalam : Cell: 96526 99699, Paravaada : Cell: 77804 33919, Aarilova : Cell: 97050 51389, Cheedikaada : Cell: 97686 33999.